యెల్ల నృపులు గొలువయెఱుగవే బాసాడి

దేశ భాషలందు తెలుగు లెస్స

# తెలుగు విభాగం

కవుల కంటె తుహిన కర్పూర నిభకీర్తి

తెచ్చిరెవరు నీకు తెలుగుతల్లి!

సాహితీ తరంగ! సంగీత రసధుని!

దేశభాషలందు తెలుగులెస్స

# స్మృత్యంకము

1. సీ॥ గ్రామీణ జనుల నాల్కల పైని నర్తించు, సిసలైన తెనుగును చేరదీసి
పరులెంగిలించిన భావంబు లెడవెట్టి, నూతనార్థంబులు పోతబోసి
ప్రతి పదంబున దైవ భారతి సాగించు, పెత్తనంబును సాము కత్తిరించి
అవధానములతోడ సివమాడు జాతికి, నిజమైన కవితను నజరు సేసి
గీ॥ ప్రతి నిమేషము శారదా పాదపూజ, కంకితమొనర్చి యేబది హాయనములు
ధన్యుడై "జాషువా" కవి తరలె దివికి, సరసవరులార! కారణ జన్ముడతడు.

2. సీ॥ తల్లిబాసను మోసి తరియింపగానుద్ధ, విలి "వేయిపడగలు" విప్పినాడు
సెలయేటి కన్నెలు చెలగి నర్తనమాడ, నీటుగా "కిన్నెర" మీటినాడు
"కల్పవృక్షము"ను నాకమునుండి కొనితెచ్చి, తెలుగు పూదోటలో నిలిపినాడు
ఆర్ష ధర్మము ముంచు నబ్ధి జృంభణమును, గని "చెలియలికట్ట" గట్టినాడు,
గీ॥ వివిధ ముఖ నవ్య కవి "త్రైకవీరు" డాత, డతడదృష్ట పూర్వాధ్వ మహాధ్వనీను,
డతడు పుంభావవాణీ సహస్రరాశి, విశ్వకవిరాజు, ద్విజరాజు "విశ్వనాథ".

3. సీ॥ చిమ్మ జీకటులలో చెఱవడ్డ కాంతల, కిన దర్శనంబు చేయించె నెవడు
లలనకు స్వేచ్ఛాభిలాషంబు కలిగింప, కలమును కెంగేల నిలిపె నెవడు
ప్రేమమ్ము, కామమ్ము భిన్నంబులని, ప్రేమ, దివ్య తేజంబును తెలిపె నెవడు
గీతాంజలిని బుధాగ్రేసరు లౌనన, సరస గద్యంబున చాటెనెవడు
గీ॥ తత్త్వము నెఱుంగ 'రమణు'ని దరివసించె, నెవడు 'శుభవార్త' పేరిట నీశ్వరేచ్ఛ
బైబులు తెనుంగు జేసె నెవ్వండు, మేరు; శైలధీరుడు 'వేంకటా 'చల' మతండు.

4. చం॥ 'చలము'ను 'విశ్వనాథ' యును 'జాషువ' యున్ నిజ జాతి కోసమై
అలయక సేవ చేసిన మహాత్ములు, వారి ఋణంబు దీర్పగా
నలవియె యేరికేన్? శతజయంతి శరత్ శుభవేళ భక్తిమై
తెలుగు విభ-౹౯ మిచ్చితిమి తీయని తత్స్మృతి కంకితంబుగాన్



# స్వ'గతం'

"ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః : దైవేన దేయమితి కాపురుషా వదన్తి
దైవం నిహత్య కురు పౌరుష మాత్మ శక్త్యా :యత్నే కృతే యది న సిద్ధ్యతి కో 2 త్రదోషః:

విద్యార్థుల్లోని సృజనాత్మక, విమర్శనాత్మక శక్తిని అందరికీ అందించే ప్రయత్నమే కళాశాల వార్షిక సంచికలు. విద్యార్థి దశలో కళాశాల వార్షిక సంచికల్లో రచనలు చేసి ఆ తర్వాత గొప్ప రచయితలుగా పేరు పొందిన వారెంతో మంది ఉన్నారంటే విద్యార్థి జీవితంలో వార్షిక సంచికల ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించవలసిన అవసరం లేదు కదా!

కృషితో నాస్తి దుర్భిక్షమ్ - సత్ సంకల్పానికి ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది. ఆ ప్రోత్సాహానికి తగిన ఫలితాలూ ఉంటాయి. గత వార్షిక సంచిక ద్వారా నేర్చుకొన్న పాఠమిది. ఈ సంవత్సరం సంచికకు విద్యార్థుల్నుంచి ఇబ్బడి ముబ్బడిగా వచ్చిన రచనలే గత వార్షిక సంచికకు లభించిన ఆదరణకి తార్కాణం. ఆ ప్రోత్సాహంతో ఈ సంచికను సాధ్యమైనన్ని తెలుగు సాహిత్య ప్రక్రియల్ని పరిచయం చేస్తూ మరింత సమగ్రంగా రూపొందించడానికి ప్రయత్నించాం. విద్యార్థుల్నుంచి అసంఖ్యాకంగా వచ్చిన రచనల్లో కేవలం 1/4 వంతును మాత్రమే ప్రచురణకు స్వీకరించగలిగాం. అలాగని మిగిలిన రచనలన్నీ పనికిరానవి కాదు. గ్రంథ స్వరూపాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి కదా! సాధ్యమైనంతవరకు ఇంటర్, డిగ్రీ, పి.జి విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతరులకు తగిన రీతిలో స్థానం కల్పించాం. ఈ సంవత్సరం వచ్చిన రచనల్లో చాలాకూడా సంతృప్తికరంగా ఉన్నవి. దీనికి ఒక కారణం 'పసితిగ్రుహ సాహిత్య పుర్ధులలో బహుమతి పొందిన రచనల్ని స్వీకరించడం' అని భావిస్తున్నాం. కొన్ని కొన్ని రచనల్ని చదివినప్పుడు హృదయం పులకరిస్తుంది. ఒళ్లు జలదరిస్తుంది. కొన్ని రచనల్లో భావం బాగా ఉండి రూపం సరిగా లేనప్పుడు సంపాదకుల స్వాతంత్ర్యాన్ని బట్టి వాటికి రూప సంస్కరణం చేసి, ప్రచురించాం. ఆంగ్ల విభాగం స్పృశించని అంశాలకే తెలుగు విభాగంలో స్థానం కల్పించాం. ఈ రచనలన్నీ సాహిత్య పుష్ఠను కలిగి ఉండడం సంతోషించదగిన విషయం.

సాధారణంగా రచన అంటే కవిత్వమే అనే అపోహ ఇంకా ఎక్కువ మంది విద్యార్థుల్లో గాఢంగా ఉన్నట్లు కన్పిస్తోంది. అయితే ఈ సంవత్సరం విద్యార్థుల్నుంచి కథానికలు కూడా తగిన సంఖ్యలో రావడం మెచ్చదగిన విషయం. ముందుముందు ఇతర ప్రక్రియల్లో కూడా రచనలు రావాలి.

కృషితో విజయం తథ్యం. అదే సమష్టి కృషి అయినప్పుడు ఫలితం మరింత ఘనంగా ఉంటుంది. ఈ వార్షిక సంచికను రూపొందించడానికవసరమైన సమష్టి కృషిలో భాగస్వాములైన శ్రీ శనగన నరసింహ స్వామి (విశ్రాంత ఆంధ్ర శాఖాధ్యక్షులు) డాక్టర్ గుమ్మా సాంబశివరావు (ఆంధ్రోపన్యాసకులు) గార్లు అందించిన సర్వవిధ సహకారాలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి - ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు.

స్వల్పవిషయాల్లోనే సమష్టి కృషి సత్ఫలితాలను సాధిస్తున్నప్పుడు బృహద్విషయ సాధనలో అంతకంటే గొప్ప ఫలితాలను సాధిస్తుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా! అందుకే సర్వులూ సుఖపడే సమాజ స్థాపన కవసరమైన సమష్టి కృషిలో పాల్గొని తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించమని ప్రతి ఒక్కరినీ ప్రార్థిస్తూ .........



- కిశోర్, యస్.జె.

# అనుక్రమణిక

## కవితానందనం

పికముల పాటలు భృంగనాదములు ; శుకముల పలుకులు శ్రుతిమనోజ్ఞములు
వినగ పాంథులు! మీకు వేడ్కయౌనేని ; చను దెండు! విరితోట చాయకు వేగ.


దూరం
సోదరీ!
చెప్పవూ నీ ఆవాసం?
"మా లొయోలా"
నేస్తమా!
నేస్తం.. నేను నీ కోసం
చిరుదివ్వె
బాల్యం
భావలహరి
తుదితీర్పు
మేలుకొలుపు
ఫలితం
ఏమని పిలిచేది
ఓ మనసా
సమసమాజం
ఉనికి
కాలం విలువ తెలుసుకో
ఏదో చెయ్యాలి
నేనూ ఓ కవినౌతున్నాను
స్వాతంత్ర్యం! స్వాతంత్ర్యం!!
భావ భానూదయం
విద్యార్థి
ఓ విద్యార్థీ
ఏమని వర్ణించను
వెలుగురేఖ
సఖీ
యువత కారణాంకాలు
రణంకాదు పునర్జాగరణం
నాన్న
పచ్చనిచేలో
కాశ్మీరం
జీవనగీతం
విద్యాలోచన
విశ్వశాంతి
ఇదామార్గం
పిల్లో పిల్ల


## వ్యాసప్రభాస

చిగురుటాకుల సెజ్జలో చెఱకు గడలో; కమ్మ కమ్మని మధువౌ ద్రాక్షాఫలాలో
ఆరగింపుదు మీరెల్ల అతిథులార! ; రండు! వ్యాసాంక దళ కుటీరమ్ము నైపు


విశ్వనాథ సామాజిక చైతన్యం
జాషువా కవిత్వం-హేతువాదం.
చలం సాహిత్యం
తెలుగువారి ఇంటిపేర్లు
ఎయిడ్స్ పై అవగాహన పెంచుకో
ఆరనిమంటలు


## కథావంశి

ఎవ్వడెఱుగని రాగమ్ము లెన్ని యెన్ని : క్రొత్త క్రొత్తగ కల్పించి చిత్తమలర
ఆలపింతువౌ వంశిపై గాలిలోన ; తేలియాడుచునేగు గోపాల బాల!


సుబ్బారావు పెండ్లి
నింగినుండి నేలకు
ఆవేదన

## రూపక గవాక్షం

కాంచుమో సఖి! జగతి రంగస్థలమ్ము; జీవులెల్లరు నటులు తజ్జీవితములు
రూపకమ్ములు సర్వేశ్వరుండొకండె ; చిత్రరసముల నడిపించు సూత్రధారి.

హి ట్ల ర్

## రమ్యాలోకం

రమ్యకృతులన్న రత్నాకరములె-అందు; సారెసారెకు మునుగాడు సారమతుల
కందివచ్చును మణిగణం బబ్బురముగ; తక్కువారికి పైపయి తళుకులంతె

జాషువా కవిత్వ తత్త్వ విచారం - గబ్బిలం     గురజాడ కథానికల్లో స్త్రీ అభివృద్ధి

## ముఖదర్పణం

పలుకు దొరసాని సత్కళా ప్రాంగణమున ; నెన్ని సాంస్కృతి కాంశము లీసమ, నహొ!
కారయిత కార్య శూరత కాంచగలరు ; దర్పణము ముందు నిలువు డుదాత్తమతులు!

త్రివేణీ సంగమం

## విజ్ఞాన వీథి

ఎవరొ వచియించిరంచు నింకెదియొగ్రంథ ; మిటుల వాకొను నంచు నిర్హేతుకముగ
నమ్మి చెడరాదు, పరిశోధనములు తేల్చు ; తత్త్వమెఱు గుడు ! విజ్ఞాన ధనులు కండు!

రోడ్ల భద్రతలో దృశ్య పరావర్తకాలు
తాగేందుకు అనువుగాలేని నగర భూగర్భ జలం

This part is specially designed by the dedicated staff of
**PRINTIKA**, Governorpet, Vijayawada 520 002 Ph: 430876

# దూరం

ప్రేమంటే ఒట్టి ట్రాష్ అనుకున్న రోజులు. ఏ బావమూ లేని ఫిజిక్స్ లెక్చరర్ అడుగులో అడుగు వేస్తూ వెళ్ళిన రోజులు. 'ఇచటనే ఇచటనే ఈ జవ్వి చెట్టు క్రింద సుమ్మీ అతండు' అన్న కృష్ణశాస్త్రిని ర్యాక్ మూలలకి విసిరేసిన రోజులు. 'మైనే ప్యార్ కియా' చూడలేక వచ్చేసిన రోజులు.

ఆ జ్ఞాపకాలు ఇంకా శిథిలమవనేలేదు.

కానీ

ప్రతి చర్యకీ ప్రతిచర్య ఉంటుందంటారు. న్యూటన్ మూడవ సిద్ధాంతం కదూ!

నా కళ్ళలోకి చూస్తూ ఉండగా నీ పెదవుల చివర్ల విరిసిన దరహాస కుసుమం

మరుసటి రోజున నీ కళ్ళను ఎందుకోసమో వెతుక్కునేలా చేసింది.

'నువ్వంటే నాకిష్టం' అని నువ్వు చెప్పిన ఆ నాలుగు పదాల వాక్యం మన మధ్య దూరాన్ని తగ్గించింది.

ఆ రోజు రాత్రి నాకో చిత్రమైన కల వచ్చింది. ఎక్కడో కొండ మీద, ఎవ్వరూ నన్ను అందుకోలేనంత దూరంలో ఆదమరచి నిద్రపోతున్నాను. నా చుట్టూ దట్టంగా మంచుతెరలు. నేనెవ్వరికీ కనపడటం లేదు.

కానీ

విరిసీ విరియని మల్లెల్లాంటి నీ కళ్ళు

ఆ చూపుల చల్లదనానికి నా చుట్టూ ఉన్న మంచు తెరలు కరిగి,

ముత్యాలుగా మారి,

నన్ను నిద్రలేపి,

నా తనువులోని అణువణువునూ స్పృశించి

నన్ను పునీతురాల్ని చేస్తే

మొదటిసారి ఒంటరితనం భయంకరం అనిపించింది. కలత నిద్రలో మెలకువ.

ఆ రోజు నాకింకా గుర్తు.

సాయం సమయంలో, అగ్గిపూల వెలుగులో మనల్ని ఆ రోజుకి విడిపొమ్మని చెప్పి తాను మాత్రం ఎవరి కోసమో కొండల ఆవలకి పరిగెత్తే సూర్యుడి సాక్షిగా నీవు నన్ను ముద్దాడావు.

ఆ క్షణంలో నాకు అనిపించింది -

'మోమున మోము చేర్చి ముద్దిడు కోరిక లేదు' అని చెప్పిన వారు ఒక విధంగా అదృష్టవంతులు, ఒక విధంగా దురదృష్టవంతులు, అని.

ఆ తరువాత మనం కలుసుకోలేదు.

ఇప్పుడు నాకు బాధే ! . 'బాధే సౌఖ్యమనే భావన రానీవోయ్' అన్న కవీ! నీకు నా జోహార్లు.

నా కళ్ళలోని భావాలు తెలుసుకోవడానికి కాబోలు చంద్రుడు వెన్నెలను కుండపోతగా కురిపిస్తున్నాడు. చుక్కలు తొంగి తొంగి చూస్తున్నాయి నేనేమైనా చెప్తానని. విశేషాలు ఏమైనా ఉంటే తీసుకువెళ్దామని వచ్చిన

మేఘాలు నా మౌనానికి విస్తుబోయి లేత కొబ్బరాకుల మీదుగా జారిపోయాయి. నా గాంభీర్యానికి గాలి కూడా నిశ్చలమైపోయింది.

కనుకొలకులలో నిలచిన నీటి చుక్కలు నీ బాధేమిటని అడిగాయి.

నేను వాటికి ఏమని సమాధానం చెప్పను?

కానీ

ఎవ్వరికీ తెలియని విషయం ఒకటుంది. చెప్పనా? ఈ దూరంలోనే మనం మరింత దగ్గరయ్యాము. అవును. మళ్ళీ దూరం కాలేనంతగా.

దూరంగా వినిపిస్తోంది - "మేరా సాథీ నహీ బల్కి సాయా హై తూ

ఎన్. శ్రీదేవి

ఎన్.జడ్. - 46

## సోదరీ !

సోదరీ !

నిను కన్యాశుల్కపు కోరలకు బలిచేసారు ఆనాడు
వరకట్న యాగాలకు బలిపశువును చేస్తున్నారీనాడు
అప్పుడూ ఇప్పుడూ ఉంచారు నిన్ను 'వంటింటి కుందేలు'గా
మరి "నీ జీవిత గమనం" బాగు పడేది ఎప్పుడో?

మాతృత్వపు మధురిమను" తెలిపేది నీవు
"మమతల మమకారాన్ని" పంచేది నీవు
"కష్టాల సుడిగుండాన్ని" ఈదేది నీవు
కడదాకా బ్రతుకు బరువు మోసేది నీవు

కట్టుకున్న నేరానికి అడుగులకు మడుగులొత్తేది నీవు
ఆలనాపాలనా అందించే అమృతమూర్తివి నీవు
అత్తమామల అదుపాజ్ఞలకు తలవంచేది నీవు
ఆడబిడ్డల ఆరళ్ళను సహియించేది నీవు

స్వేచ్ఛా ప్రపంచానికి అందనంత దూరానివి నీవు
సరస్వతీ చరణసన్నిధికి నోచుకోని అభాగ్యవు నీవు
సమస్యల సుడిగుండాల్లో చిక్కుకున్న సోదరీ !

ఆర్. బుల్లిబాబు

డి.సి - 2.

## చెప్పవూ నీ ఆవాసం?

నా ఎదలో మౌనగీతికవో
కన్నులకు అందని కలల రాణివో
భావాంబరాన నిలచిన దేవకన్యవో
ఎంకి ఏటవాలు చూపువో
ఎవరివో? - నీవెవరివో??
మెఱుపల్లే వచ్చావు నా మదిలోకి
అందరాని తారకలా మారిపోయావు
నీ రాక తెచ్చిన ఆనందాన్ని
శరత్తుతో పోల్చి మురిసిపోయాను కానీ,
శిశిరాన్ని మిగిల్చి వెళ్ళిపోయావు
ఎదురు చూడని నీ ఆగమనం
నా మదిలో ఒకింత సంచలనం
అనుకోని నీ అంతర్ధానం
నా ఎదలో నిస్తేజానికి ఆరంభం
నాలో అన్ని భావాలకు నీవే ఆధారం
అందుకే చెప్పవూ నీ ఆవాసం?

జె. ఝాన్సీరాణి

## "మా లొయోలా"

మా లొయోలా కళాశాల!
నిజంగా దేవునిలీల!!
మారుత శిశువుల మధుర విహారం!
చారు సుమోత్కర సౌరభ సారం!!
వివిధ మహీరుహ విభవం!
బహు విధ విహంగ విహారం!!
శ్యామల శాద్వల భాసం!
స్వాముల నిర్మల హాసం!!
నైమిశాటనికి సాటి!
లేదు దీని కొక పోటీ!!
ఉత్తమ గురువులు ఉన్నత బోధలు
కనరా అదిగో గ్రంథాలయం!!
ఆస మీరగా అడుగు మోపితే!
ఆకలి దాహం మటు మాయం!!
చదువుల తల్లికి గాన మందిరం!
విద్యార్థుల కది జ్ఞాన మందిరం!!
భక్తి యుక్తిమై ప్రదక్షిణిస్తే!
చేసిన పాపం చెదరి పోవురా!!
క్రమశిక్షణ మరి!
కావాలంటే రారండి!!
ఆడంబరాలకు అతీతం!
ఆదర్శాలకు ప్రతిరూపం!!
మా లొయోలా కళాశాల!
నిజంగా దేవుని లీల!!!

నారాయణం సురేష్‌బాబు
డి.ఇ.టి. - 6.

## నేస్తమా

నేస్తమా!
స్నేహమనే చిరునవ్వుతో ఆహ్వానించావు
అభిమానమనే పలకరింపుతో ఆదరించావు
అనురాగమనే మాధుర్యంతో అలరించావు
ప్రేమ అనే అనుబంధంతో ఆకర్షించావు

నీ స్నేహం నాకు వేసవిలో చల్లదనం
ఎడారిలో ఒయాసిస్సు చందం
మమతానురాగాల మైత్రికే అందం
ఉప్పు సంద్రంలో మంచి నీటి చందం

నేస్తమా!
నీ కొరకు వికసిత పుష్పమై నేనుండిపోనా?
నీ పెదవిన లాస్యమై నే మిగిలిపోనా?
పున్నమి జాబిల్లితో నే కలసిరానా?
విరిసే సిరిమల్లెలో నే నిలిచిపోనా?

నీ స్నేహం నాకు తొలకరి జల్లు
సుమధుర భావాల ఇల్లు
నీ మైత్రి నాకు హరి చందనం
అందుకే నీకు నా అభివందనం

సిహెచ్. సుధాకర్
టి.యం.వై : 6

# నేస్తం ...!! .... నేను నీ కోసం....



నేస్తం..... !!
నిండుపున్నమి రేయిలో ...
ఉవ్వెత్తున ఎగసిపడే ...
ఆ ఉత్తుంగ తరంగం ...
అంబర చుంబనానికై .... ఆశపడేవేళ...
నేను నీకోసం ... మౌనంగా ఎదురు చూస్తాను

కొబ్బరాకు చివరి అంచునుండి
నేలకు జారుతోన్న ...... ఆ హిమబిందువు..
వేకువ వెలుగులో విచ్ఛిన్నమై ...
సప్తవర్ణాలు సప్తస్వరాలుగా మారి ...
ప్రేమ రాగం పాడేవేళ....
నేను నీకోసం ... వేచి ఉంటాను

ఎప్పటిలాగే ...... అప్పటిదాకా
'నిశిరాతిరి' కౌగిట్లో....
సేదతీరిన ఆకాశకన్య
బద్ధకంగా ఒళ్ళువిరుచుకొని
అంతలోనే.. ఏడుగుర్రాల ప్రియునికి
నునుసిగ్గుతో ... స్వాగతిస్తూన్న వేళ....
నేను నీ కోసం .... ఆత్రంగా... నిరీక్షిస్తాను...

రాత్రంతా మంచులో తడిసి....
మూలకు ఒదిగిన మల్లెపూవు....
ముగ్ధంగా విచ్చుకుంటూ .....
ప్రభాత గీతం పాడేవేళ
నేను నీకోసం..... వేయి కనులతో ఎదరు చూస్తాను...

ఆకాశ తల్పంపై....
ఆదమరచి పడుకున్న అంధకారాన్ని
తూరుపు ప్రత్యూషం తట్టిలేపేవేళ.....
నేను నీకోసం... అనురాగంతో...వేచి ఉంటాను ...
తూరుపు తొలి కిరణం...
నేల జారక మునుపే ....
పేడ కళ్ళాపి జల్లి....
రంగ వల్లులు దిద్దే.... అమ్మాయి...
నేలను తాకిన పరికిణీ... సర్దుకుంటూ.....
ముగ్ధమనోహరంగా నవ్విన వేళ
నేను నీకోసం... నీ రాకకోసం...
వీక్షిస్తాను.. నిరీక్షిస్తాను.

జి. ధర్మారావు
ఎన్.బి. 32



# 'చిరుదివ్వె'

ప్రియ మిత్రమా -
నీరాకకై ఆశతో
ఎదురు చూస్తున్న -
చిరుదివ్వెను, -
ఆ చిరుదివ్వెలో - నీ స్నేహ
మాధుర్య తైలాన్ని నింపు -
నీ చల్లని మధుర వాక్కుల -

వత్తిని నిలుపు
అనుమానపు సుడి గాలులు -
సోకకుండా చూడు
అపుడా చిరుదివ్వె -
తనలోని నిరాశా
నిస్పృహల చీకటిని -
పారద్రోలి

వెలుగుల పువ్వులు రువ్వుతూ
ఉదయకాల ఉషస్సుతో
సుధలొలికే చిరునవ్వుతో
నీకై ఎపుడూ వెలుగుతుంది.
అమర దీపమై !

రాధా పద్మజ
ఎం.ఏ (ప్రీవియస్, సోషల్ వర్క్)

# బాల్యం

జ్ఞప్తికి వస్తున్నది నా బాల్యం
మరువలేని మధుర స్వప్నం
ఆటపాటలతో అల్లరి చేష్టలతో
అమాయికపు మాటలతో
పిచ్చుకగూళ్ళ ఆటలతో
ఆనందంగా గడిపిన ఆ తీయటిరోజులు
మళ్ళీ గుర్తుకు వస్తున్నాయి !

కాన్వెంట్ చదువులతో,
బండెడు పుస్తకాల బరువుతో,
'మమ్మీడాడీ'ల ఆశల హోరులో
ఉక్కిరి బిక్కిరి అయిపోతూ,
బాల్యం అంటేనే తెలియకుండానే
బాల్య దశను గడిపివేస్తున్న
నేటి చిన్నారి బాలలను చూచి
జ్ఞప్తికి వస్తున్నది ఆ బాల్యం
అటువంటి సుందర స్వప్నం
నేటి బాలలకు కేవలం
పురాతన చరిత్రేనేమో ?

ఎ. వేణుగోపాల్ రెడ్డి
డిజెడ్. 20.

# భావలహరి

వేయికోయిలలు కూసేవేళ
వెండి జలతారు వెన్నెలలోన
గాలిపరిమళాలు వీచేవేళ
పదహారు కళల వెన్నెలరాజు
తారకలతో దోబూచులాడేవేళ
నీముగ్ధ మనోహరమైన మోముగని
తనువు పులకింతలైనదీవేళ
జారేపైటలో రాగాలెన్నో
ప్రవహించే జలపాతంలా
త్రుళ్ళీత్రుళ్ళీ పడిలేస్తూ ముందుకు
సాగిపోయాయి మధురగీతాలు
నీవున్నావని తెలిసి నేపయనమైతిని
నీవు లేనిదేక్షణమొక యుగమైపోయెను
నీ అడుగుల చప్పుడు వినబడినప్పుడు
బ్రతుకు బాటలో తోడున్నావని
మురిసి మురిసిమైమరచాను
వెన్నెలరాజు అలసి అలసి
మబ్బుల చాటున కనుమరుగయ్యాడు
చిత్రముగా కల చెదిరి పోయింది.
మిగిలిపోయాను నే ఒంటరిగ !

డా॥ యన్. అప్పన్న
రీడర్

## తుది తీర్పు

పల్లవి : నిరుపేద సోదరులకు
చేసిన ఏ సాయమైనా
నాకు చేసినట్లు కాన
స్వర్గశాంతి పొందండి

1. కాలుతున్న కడుపుతో
కలత చెందు వారికి
కడుపు నింద కూడుపెట్టి
కనికరించినప్పుడు ॥నిరుపేద॥

2. ఎండుతున్న నోటితో
దాపు చేరు వారికి
నీరు నిచ్చి దప్పి తీర్చి
సేద దీర్చినప్పుడు ॥నిరుపేద॥

3. కట్టుకోను బట్టలేని
కడుదీన జనులకు
దుస్తులిచ్చి దయనుచూపి
ఆదరించినప్పుడు ॥నిరుపేద॥

4. గూడులేక నీడలేక
కష్టపడెడు వారికి
నెనరుతోడ నీడ నిచ్చి
చేరదీసినప్పుడు ॥నిరుపేద॥

5. దిక్కు మొక్కులేనివారు
చెరలోపల నుండగా
చెంతచేరి ఊతమిచ్చి
ప్రేమ చూపినప్పుడు ॥నిరుపేద॥

6. అనాథులు, అభాగ్యులు
జబ్బు చేసియుండగా
చెలిమితోడ సేవచేసి
చెంత నిలచి నప్పుడు ॥నిరుపేద॥

కిశోర్, యస్.జె
ఆంధ్ర శాఖ

## మేలు కొలుపు

కులం లేదు మతం లేదు
మనమంతా ఒక్కటే
మనమంతా మానవులం
ఒకరికొరకు సోదరులం

కులమతాల ఊబినుండి
బయట పడరా సోదరా!
కొరకురాని కొయ్య కులం
పనికిరాని బండ మతం

కులమంటావ్ మతమంటావ్
కక్షలను పెంచుకుంటావ్
ప్రశాంతతను కోల్పోతావ్
భయం నీడన బ్రతుకుతావ్

మనుగడకుండాలి అర్థం
అదిలేనిదే సర్వం వ్యర్థం
తెలుసుకోరా పరమార్థం
చేసుకో బ్రతుకు సార్థకం.

డి. రవికుమార్
ఆర్.యం. 46

# ఫలితం

అర్థరాత్రి దాటింది
నిద్దురేమో రానంది
మనసు ఉరకలేసింది
కలం పరుగు తీసింది
ఆ సమయాన ......
ఓ ఇంతి ఇంటి బయటకు వచ్చింది.
దారి వెంట నడచింది
మంచం పట్టిన మగడికి
మందులు తేవడానికి
అదే సమయాన ........
మనిషిగా పిలవబడే
ఓ మృగం మందుకొట్టి
ఆ స్త్రీని చెరబట్టి
తన దిక్కున సాగింది
మగడి ప్రాణం నిలపడానికి
బయటకు వెళ్ళిన స్త్రీ
తన మానం నిలుపుకోలేక
బిక్కమొగం వేసింది
మగడు ఇంట్లో చోటులేదంటే
లోకం కాకై పొడుస్తుంటే
వంటింటి పిల్లి వీధి పులైంది
లోకం నోరు మూసింది.
సూర్యోదయ మయ్యింది
వెలుగు ప్రజ్వరిల్లింది
మనసు పొంగిపోయింది
కలం పరుగు ఆపింది.

యం. గిరిధర్
యన్ .సి. 36

# ఏమని పిలిచేది ?

వేకువ సమయంలో ఆప్యాయంగా నా
హృదయాన్ని స్పృశించే చల్లటి నీరెండకు
చెప్పానొక స్నేహ సందేశాన్ని !

సాయం సంధ్యా సమయంలో ఆప్యాయంగా నా
తనువును పెదవులను స్పృశించే చల్లగాలికి
చెప్పానొక ప్రేమగీతాన్ని !

చల్లటి చలికాలంలో ఆప్యాయంగా నా
నుదురును స్పృశించే మంచు బిందువులకు
చెప్పానొక కవితను !

బయట కురుస్తున్న వానను చూస్తూ కూర్చున్న
నామోమును ఆప్యాయంగా స్పృశించే వాన తుంపరులకు
చెప్పాను నా జీవితంలోని మధుర స్మృతులను !

స్నేహం చేయిదాటినా, ప్రేమ హృదయం వీడినా
స్మృతులు మనస్సు వదిలిన వేళ మళ్ళీ
వేకు సమయాలు స్నేహ సుగంధాన్ని అందిస్తాయి
సంధ్యా సమయాలు నా ఊహకు ఊపిరినిస్తాయి
కవితలు మంచి పుష్పాలలా విచ్చుకుంటూనే ఉంటాయి
స్మృతులు వర్షంలా మనసులో మెదులుతూనే ఉంటాయి.

వై నరేంద్ర బాబు
డిజెడ్ 7

# ఓ మనసా



ఓ మనసా !

"తప్పొప్పుల పట్టిక"లో జతగూడని లెక్కవునీవు
"పాత జ్ఞాపకాల" పునాదుల అడుగున పడిన ఇటుకవు నీవు
చెల్లీ చెల్లని చిరిగిపోయిన "రూపాయి" నోటు వి నీవు
పగిలితే అతుకు పడని "పింగాణీ గాజు పాత్రవు" నీవు
కష్టాల ఊబిలో నిలువునా కూరుకుపోయిన "సామాన్య మానవుని" గాథవు నీవు
గతకాలపు పొరపాటుకు యుగములు పొగిలే "పశ్చాత్తాప" సారాంశం నీవు.
మైనంలో లెక్కలేని భాష్యాలు పలికే "భావరాగానివి" నీవు
మాతృత్వ పరవశత్వపు జల్లుల మాటున ఒదిగే పసి బిడ్డవు నీవు
విరహాల వాకిట వేచివేసారి గాయపడిన హృదయ బాధవు నీవు
ఆకటి మంటలకు బలైన అన్నార్తుల జీవితగాథలకు "సాక్ష్యానివి" నీవు
పదునుపెట్టి చేతపట్టిన కసాయి "కత్తి వేటువు" నీవు
ఇన్ని రూపాలున్న నీవు నా అంతరంగ లోకంలో ఏరూపాన వున్నా,
నా యీ కలం సాక్షిగా కట్టుబడి పొంగిపొరలే
నా యీ భావసారాల సారాంశానికి ఆశీర్వచనాన్ని అందజేయి !

బి. కిరణ్ కుమార్
బి.ఎస్.సి (ఫైనల్)

# సమసమాజం



భారమైన భావాలతో
బ్రతుకంతా చీకటవగా
తాళలేని తలపులతో
ఆశలు అడియాసలవగా

కడుపునిండా తిండి లేక
కంటి నిండా కునుకు లేక
అహర్నిశలూ నిట్టూర్చక
ఎదురు తిరిగి అడగమని

కులమతాల కుళ్లు మాని
సమభావం చాటమని
సమ సమాజ స్థాపనకై
సమరం సాగించమని

కష్టాలకు ఎదురీది
కడవరకు పోరాడి
మభ్యపెట్టు సంస్కృతిని
మట్టుపెట్ట సాగుమని

పిలుస్తుంది పిలుస్తుంది
సమభావన సమాజం
కాదుగాక కాదది
కవిభావుక ఉద్యానం

పి. సుధీర్ బాబు
ఎం.ఏ (సోషల్ వర్క్)
స్పెషల్ బ్యాచ్ - 19.

# ఉనికి

నా ఉనికి ఎక్కడో అర్థం కావటంలేదు

మగవాడు తాను నపుంసకుడిని కానని నిరూపించుకోవడానికి మాత్రమే పిల్లల్ని కోరుకుంటాడు.

స్త్రీకి మాత్రం మాతృత్వం వరమంటాడు రోజంతా మహిళామండలిలో తల్లీ పిల్లల ఆరోగ్యం గురించి చెప్పిన వనిత,

సాయంత్రం ఇంటికి వెళ్ళేటప్పుడు చంటి పిల్లవాడి కోసం పాలటిన్ను కొనుక్కుని వెళుతుంది.

బేబీ కేర్ సెంటర్ తోటలో పూవుల కన్నా అక్కడి పిల్లల నవ్వులే ఎక్కువగా పూస్తాయి.

పోలీస్ స్టేషన్లో జరిగే సన్మానాలు చూడలేక గోడమీది బాపూజీ పక్కకు తిరిగి సాలీడు ప్రెజెంట్ చేసిన శాలువా కప్పేసుకున్నాడు.

సమానత్వం కోసం పోరాడే దేశనాయకులు, బ్యూరో క్రాట్లు ఆ లిఫ్టుల్లోకి కుక్కపిల్లల్ని తీసుకువెళతారు కానీ నౌకర్లను మాత్రం రానీయరు.

అవసరానికి డబ్బు అడిగిన పక్కింటి పిన్నిగారికి లేవంటూనే, రోడ్డు మీద వెళ్ళే చీరెల వాడిని పిలుస్తుంది ఓ ఆడమనిషి

ఉదయాన 'అసత్యం పలుకరాదు' అని పిల్లలకు పాఠాలు చెప్పి సాయంత్రం ఆలస్యంగా వచ్చి ఓవర్టైమంటాడు ఓభర్త అప్పుడే చూసి వచ్చిన సినిమాలో నాయికని గుర్తుతెచ్చుకుంటూ.

'నేనేమీ అవసరానికి మించి చూపించటంలేదు' స్విమ్మింగ్ పూల్ లోంచి బయటకు వస్తూ చెప్తుంది వర్థమాన సినీనటి

తనకి డూప్‌గా వేస్తూ ఏక్షన్ సీన్లో చనిపోయిన వాడికి, టచప్ చేసుకుంటూనే, శ్రద్ధాంజలి ఘటిస్తాడు ఓటాప్ హీరో.

ఇంతకీ నేను బ్రతికేది ఎక్కడ ?

నా ఉనికి ఎక్కడో నాకు అర్థం కావటంలేదు !

యన్ . శ్రీదేవి

ఎన్.జడ్ - 46

# కాలం విలువ తెలుసుకో

మొన్నటిని తలచుకొని

నిన్నటికి క్రుంగిపోయి

నేటినంత వృధాచేసి

రేపటిని పాడుచేసుకోకు

జి. శివశంకర్

ఎ.జడ్.ఎఫ్-35

# ఏదో చెయ్యాలి



ఏదో చెయ్యాలి, ఏదో చెయ్యాలి .....
వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ
జీవచ్ఛవాలలా బ్రతుకుతున్న అభాగ్యుల కోసం;
ఆకలి దప్పులతో అలమటిస్తూ
చెట్లక్రింద బ్రతుకుతున్న దీనుల కోసం;
కూటికోసం కప్పులు కడుగుతున్న
భావిభారత పౌరుల కోసం;
మత రక్కసి విషపుకోరలకు చిక్కుతున్న
అమాయిక ప్రజలకోసం;
నిరుద్యోగంతో ఉగ్రవాదానికి బలౌతున్న
నా సహోదరుల కోసం;
తన రక్తాన్ని చిందించి దేశాభివృద్ధికి కృషిచేస్తున్న
నిరుపేద శ్రామిక, కర్షక సోదరుల కోసం;
ఏదో చెయ్యాలి ఎంతో చెయ్యాలి .....!

కానీ నేనేమి చెయ్యగలను ?
కుళ్ళు కుతంత్రాలతో నిండిన ఈ
సమాజాన్ని ఎలా బాగుపరచగలను?

అయినా .......
ఈ స్వార్థ రాజకీయ వ్యవస్థను నిర్మూలించటానికి,
దేశంలో అగ్నిజ్వాలలు సృష్టిస్తున్న
అరాచక శక్తుల ఆట కట్టించడానికి,
స్వార్థ పరుల చేతిలో చిక్కిన అమాయికులను
ఆదుకోడానికి,......
సర్వులూ సుఖపడే సమసమజా నిర్మాణానికి
నా వంతు కృషిని చేస్తాను ! నిరంతరం
ప్రయత్నిస్తాను!

యం. నవీన్‌కుమార్
టి.యం.వై - 10

# నేనూ ఓ కవినవుతున్నాను



అ అంటే అమ్మని,
ఆప్యాయతే ఆమెయని
ఇలలో ఆమె దైవమని
ఈశ్వరుడామె రూపమని
ఉన్నమాటే అంటున్నా !
ఊహ తెలియని ప్రాయంలో
ఎవరూ నిజం చెప్పలేదని
ఏముందా నిజమని చూస్తే
ఐశ్వర్యం వెంటరాదని
ఒంటరి తనం మనిషికి ఉండరాదని
ఓర్పు మనిషికి అవసరమని
ఔషధం అది ప్రతి సమస్యకని
అందం మనకనవసరమని
అహం మనిషికి కూడదని స్వయంగా తెలుసుకుని
అచ్చులతో చెప్పి నేనూ అవుతున్నాను ఓకవిని !

యస్. వి. రమణ
ఎ.బి. 61

# స్వాతంత్ర్యం! స్వాతంత్ర్యం!! స్వాతంత్ర్యం !!!

స్వాతంత్ర్యం ! స్వాతంత్ర్యం !! స్వాతంత్ర్యం !!!
ఎక్కడుంది స్వాతంత్ర్యం ?
ఎవరికుంది స్వాతంత్ర్యం ?
ఆదినుండి అన్యాయానిదే స్వాతంత్ర్యం
కఠిన నృపతిదే స్వాతంత్ర్యం, కపట మంత్రిదే స్వాతంత్ర్యం
అధర్మ యోగిదే స్వాతంత్ర్యం, అబద్ధ సాక్షిదే స్వాతంత్ర్యం
అక్షరం ముక్క లేకున్నా అధికారం చెలాయిస్తూ
దోచుకు తింటున్న ప్రజా నాయకులదే స్వాతంత్ర్యం
కళ్ళుగానక వళ్ళుగానక కన్నె పిల్లల తనువులు దోచే
కామాంధులదే స్వాతంత్ర్యం
న్యాయానికింత, అన్యాయానికి కొంత రేటును పెట్టి
నందిని పందిగ, పందిని నందిగ చేస్తున్న నల్లకోటులదే స్వాతంత్ర్యం
న్యాయానికి సంకెళ్ళు వేసి, చీకటి కొట్లో బంధించి
చిత్ర హింసలు పెట్టే ఎర్రటోపీలదే స్వాతంత్ర్యం
కడుపులో కత్తులు కుట్టి అయిన దానికి కానిది చేసి
రోగిని పీడించుకు తినే వైద్యులదే స్వాతంత్ర్యం
డిగ్రీకింత, పి.జి. కింత, ఇంజనీర్ కింత, డాక్టరుకింతని
సీటు సీటుకి రేటును పెట్టి సరస్వతిని అమ్ముకునే విద్యాధికారులదే స్వాతంత్ర్యం
టి.సి. ఇస్తే డబ్బు, సంతకం చేస్తే డబ్బు, లోను లిస్తే డబ్బు,
ఉద్యోగం రావాలంటే డబ్బు, ప్రతిదానికీ యాచించే
సిగ్గులేని లంచగొండులదే స్వాతంత్ర్యం
సామాన్యుడికి ఎక్కడుంది స్వాతంత్ర్యం ?


వై. రాజారావు
యన్. జెడ్ . 22

# భావ భానూదయం

కావాలి పవిత్రం ప్రతి హృదయం
రావాలి ధరిత్రికి నవోదయం
మారాలి మనిషి తత్వం
విరియాలి మానవత్వం
ఇది యుగయుగాలు మరువని సత్యం
ఆచరించాలి దాన్ని ప్రతి నిత్యం
వెలుగు బాటలో నడవాలి ప్రతితరం
కాంతిరేఖలే ప్రసరించాలి నిరంతరం
మనస్సాక్షి దేవుడిచ్చిన వరం
సరైన మార్గంలో నడవాలి అందరం
సత్యం ఎప్పుడూ సుందరమే
కీర్తి ఎప్పుడూ శాశ్వతమే
మమత ఎప్పుడూ మరపురానిదే
సమత ఎప్పుడూ విడువరానిదే.

యం. సత్యనారాయణ
డి సి. 7

# విద్యార్థీ

విద్యార్థీ ! ఓ విద్యార్థీ !!
హక్కులున్నాయని ఆనందమేగాని
బాధ్యతలున్నాయని ఆలోచనలేదా ?
విజ్ఞానానికి సంకెళ్ళువేసి సమ్మెలు చేయడమే
సదరు పనిగా పెట్టుకున్న సగటు విద్యార్థీ !
కాలేజీ లేదని సంబరమేగాని
క్లాసులేదనే చింతలేదా ?
పీరియడ్ లేకపోతే కారిడార్లో షికారు చేస్తావుగాని
లైబ్రరీ ఉందని విలువయిన పుస్తకాలక్కడ
ఉన్నాయని ఊహే రాదా!?
కాసుదొరికితేచాలు సినిమాకి సిద్ధం అవుతున్నావు
కాసునీకిచ్చి కన్నీళ్ళతో కడుపునింపుకొనే
తల్లిదండ్రుల ధ్యాసేలేదా ?
అందమయిన భవిష్యత్తును అంధకారంలో
నింపుకొనే ఓ విద్యార్థీ !
మేలుకో! ఇకనైనా మేలుకొని,
నీభవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకో!

బి. త్రినాథరావు
ఎం.ఏ (ఫైనల్, సోషల్ వర్క్)

# ఓ విద్యార్థీ

ఓ విద్యార్థీ ..........!
మలచుకో
నీ ఆశల హరివిల్లును
ఆశయాల పొదరిల్లును
తీర్చుకో
నీ జన్మకారకుల రుణము
వారి కోరికలు ఆశాకిరణమా !
బిగించుకో
వినీలాకాశంలో స్థానానికి దీక్షాకంకణం
చేరుకో నిచ్చెన వేసి ఆ ప్రగతి ప్రాంగణం
అందుకో
అందలేని అత్యున్నత శిఖరాలను
అలవరచుకో
అందమైన అభ్యున్నతి భావాలను
సాగించు
నీ విజ్ఞాన పోరాటం ఇంకా ఇంకా
మ్రోగించు దేశపతాక విజయ ఢంకా !

శశికాంత్
టిబి - 89

# ఏమని వర్ణించను ?

శాంతి భద్రతలు లోపించి
దినమొక గండంగా
మారణ హోమంగా
మారిన నేటి లోకాన్ని
ఏమని వర్ణించను ?
అందినదంతా హరించే వారికి ఆలయమై
డొక్కలెండిన బక్కవారిని నెట్టివేసి
మోసం, దగా కుట్రల నిలయమై
నీతి నిజాయితీలకు నీళ్లొదలిన
నేటి ప్రపంచాన్ని ఏమని వర్ణించను ?
మృగాల మధ్య నే బ్రతకలేనన్న
బ్రతుకుదామన్న బ్రతకనివ్వరన్న
స్వార్థపరుల కోరలలో చిక్కుకున్న
న్యాయ దేవతను ఏమని వర్ణించను ?

వి. చంద్రశేఖర్
టి.బి.వై - 75.

# వెలుగు రేఖ

తూరుపున ఉదయించి
లోకాన వెలుగును ప్రసరించి
పశ్చిమాన అస్తమించే సూర్య
భగవానుడే కావాలి మనకు ఆదర్శం
తను నిలువునా దహించుకుపోయి
అణువణువునూ ధారవోసి
వెలుగును ప్రసాదించే దీపపు బుడ్డి
బాటన ప్రతి ఒక్కరం నడవాలి.
మన స్వార్థపు తెరల చాటున
నిద్రిస్తున్న మానవత్వం లేచి
లోక కళ్యాణ సౌభాగ్యాలకు
పునరంకితం కావాలి !
అప్పుడే ఆ ఉదయభానుని
ప్రతిరూపాలం మనమౌతాం
కాలిపోయిన దీపపు బుడ్డి
త్యాగాల సారాంశం మనమౌతాం !

బి. ప్రవీణ్ కుమార్
డి.పి. 11



# సఖీ

నీ కనుచూపుల భావాన్ని నేనైతే
లలిత రసకోమల కావ్యాలను నేరచియించనా !

నీ రాయంచ నడకల హొయలకు కదలికను నేనైతే
జగతిన ఎదురులేని నాట్యాచార్య పదవిని
అలంకరించనా !

అరుణోదయ బింబ సమతులితమైన
నీ నుదుటి తిలక సౌందర్యానికి రాజును నేనైతే

ఈ సువిశాల రసరాజ్య చక్రవర్తిని నేకానా ?
నీ తలపుల ప్రపంచాన్ని కలకాలం ఏలుకోనా ?

బి. ప్రవీణ్ కుమార్
డి.పి. 11

# యువత - కారణాంకాలు

ఓ యువతా !

ఉన్నట్లుండి నీ చూపులో మార్పు వచ్చిందట !
ఆహారం తినడం మానివేశావట !
రాత్రులు నిద్రలో కలవరిస్తున్నావట !
ఒంటరిగా ఆలోచనలో మునిగి పోయావట !
సెంటు రాస్తున్నావట, రద్దీ బస్సులు ఎక్కుతున్నావట !
A సర్టిఫికెట్ సినిమాలు చూస్తున్నావట !
వీటన్నింటికి కారణాలున్నాయట !

అలా ఉండడం నీ బ్రతుకుకు పెద్ద తంటా అంట !
ఆ తంటాతో వస్తున్నది పెద్ద మంటంట !
నేడు చేసిన వాటికి రేపు వడ్డీతో తీర్చాలంట !
ఈ ప్రపంచం కలుషితం కావటానికి కారణం నీవంట !
దానికి ప్రతి మార్గం మొదట నీవు మారాలంట

నీటిలో బాతు ఈదుతుందట
కాని దానికి మాత్రం నీరు అంటదంట
అలాగే నీవు కూడ ఉండాలంట

సముద్రం ఒడ్డున దీపస్తంభం
వెలుగు చూపించి ఓడను దరిచేర్చునట్లు
నీలో మంచిని ఎత్తి చూపిస్తూ
ఎదుటి వానిని మంచిదారిలో నడిపిస్తూ
ఓ గొప్ప వ్యక్తిగా నీవు మారాలంట !

కె. జాన్‌బాబు
పి.జి. లైబ్రరీ అసిస్టెంట్

# రణం కాదు పునర్జాగరణం

రణం! రణం!! రణం!!
ఎటు చూసినా రణం!
ఒకటా? రెండా? వేలూ! లక్షలూ!
ఘజనీ, ఘోరి
అక్బర్, బాబర్
ఎవరైతేనేం, చేసింది యుద్ధాలే!
మిగిల్చింది రక్తాశ్రువులే!

కాశ్మీరం, ఈశాన్యం
పంజాబు, బీహారు
ప్రదేశం ఏదైతేనేం,
జరిగేది మా(రణ) హోమం!
మందిర్ - మసీదు
అధికారం - టెర్రరిజం
రాజకీయం - రౌడీయిజం
సమస్య ఏదైతేనేం?

అన్యాయం సామాన్యులకే
ఈ పోరాటాల్లో అలసి సొలసి
నిదురించింది జాతి
అందుకే అంటాను
ఈ నాడు జాతికి కావలసింది 'రణం' కాదు
'పునర్జాగరణం' అని

ఐ.జి.యస్. మల్లాది

డిసి - 68

## నాన్న

ప్రియమైన నాన్నా !

నన్ను పిలిచే నీ పిలుపు లో తీయదనం ఎలా చెప్పగలను ?
అమ్మ ప్రేమలో మునిగి నేను కొన్నిసార్లు నిన్ను మరచినా,
అనునిత్యం నా భవిష్యత్తు కై పరితపిస్తావు నీవు
తెలియని వయసులో నీకళ్ళలో ఎపుడూ కోపాన్నే చూసాను
ఆకోపం నా జీవితంపై నీ ప్రేమకి మరోరూపమని తెలుస్తోంది ఇపుడిపుడే
చదువు విషయంలో నీవు అలవాటు చేసిన క్రమశిక్షణ టానిక్ చేదువిలువ
ఎంత తీయనో నాకైనేను హాస్టల్లో చదివేప్పుడు తెలుస్తోంది
నీ జీవితంలో అనుభవించవలసిన ఎన్నో విలువైన క్షణాలను
ఎందుకు తృణ ప్రాయంగా నాకోసం త్యాగం చేస్తున్నావు ?
నాన్నా ! నీ అనిర్వచనీయమైన ప్రేమను నేను మొన్నటివరకు
చిన్నతనం ముసుగులో అపార్థం చేసుకుంటూ వచ్చాను.
నాకెంతో ప్రియమైన నాన్నా ! ఎంతని చెప్పను నిన్నుగూర్చి ?

మాధవీలత కె.
ఎం.ఏ. (సోషల్‌వర్క్)

## పచ్చని చేలో

పచ్చని చేలో
మలయ మారుతం
వెచ్చని మదిలో
చల్లని కోరిక
జ్ఞాపకాల గుండెలో
తీయని బాధ
విశాల గగనంలో
మధుర గీతం
కలల నింగిలో
నీవూ ! నేనూ !!
మై మరచాను
కాలగతిని !

లక్ష్మీ చౌదరి కె.
ఎం.ఏ (ప్రీవియస్)

## కాశ్మీరం

ఒకప్పుడు కాశ్మీరం ..
భరతమాత నుదుట సింధూరం
భరతావనికే సుందర ధమ్మిల్లం
కాని ఇప్పుడు -
శాంతి అక్కడ ఒయాసిస్సే
క్షేమం కానరాని తారకే
ఎక్కడ చూచినా అమానుషత్వానికి
అద్దం పట్టే మొండి గోడలు
శిథిలమై మిగిలిన శకలాలు
అనుక్షణం తుపాకీ గుళ్ళచప్పుళ్ళు
ప్రతి క్షణం శతఘ్నుల మ్రోతలు
అరుపులు, ఆర్తనాదాలు, హాహాకారాలు
వీటిమధ్య - దాల్ సరస్సులో
ముడుచుకున్న తామరలకు
మరి భానూదయ మెప్పుడో!

డి. బాలకరుణ కుమార్
యన్.పి - 38

# జీవన గీతం

ఒకప్పుడు నేను జీవితం గురించి మధురమయిన కలలు కన్నాను. త్యాగం జీవన పరమార్థం అనుకున్నాను.
స్నేహం నా ప్రాణమన్నాను
ఒక్క క్షణం పాటు ఆనందం నా సొంతమయింది.
ఆ తరువాత నేను కావాలనుకున్నవారు దూరమయ్యారు
నన్ను కావాలనుకున్నవారికి నేను దూరమయ్యాను.
ఆనందం అంబరమైతే; విషాదం భూమాత !
అందుకే సోదరా !

ప్రేమకు అర్థం తెలియని ఈ కుళ్ళులోకానికి ఓ ప్రేమనందివ్వకు స్నేహంలోని పరమార్థం తెలుసుకున్నప్పుడే నీ అమృత హస్తాన్ని అందజేయి.
అందరాని వాటికోసం అర్రులు చాచే ఈ మనుష్యులకు మనం మంచిని బోధిస్తే మనకు మిగిలేది "పిచ్చివాళ్ళనే" బిరుదే !
న్యాయం మండుతున్న నిప్పువంటిది
అది అన్యాయాన్ని దహించివేస్తుంది.
ఆరోజు వచ్చినప్పుడు
నీవు చెప్పిన మాటల్లోని అంతర్యం గ్రహిస్తారు
నీకు జేజేలు పలుకుతారు !
లోకం నీవు మనసున్న మనిషివంటుంది
నీ పిలుపును ఆలకించి నీ వెంటవస్తుంది
బ్రతుకు పుస్తకంలో నీవు వ్రాసుకున్న ఆదర్శాలన్నీ నెరవేరుతాయి
ఆ రోజు ప్రకృతి నీకు ప్రణమిల్లి నీపై పూలవాన కురిపిస్తుంది.
అందాకా తొందర పడకు, తొందర పడి నిరాశా వాదిగా మారకు
ఎందుకంటే,
ఈ సమాజం నువ్వూహించినంత గొప్పదేం కాదు. ఆకాశమంత విశాలమయిన నీ హృదయాన్ని వీళ్ళు చదవలేరు. ఎండమావులకై పరుగెడుతున్న వీళ్ళు
నీ ఊహా శిఖరాన్ని ఎక్కలేరు !

డి. ఉషా ప్రవీణ
యం. ఏ (ఇంగ్లీషు)

# విద్యాలోచన

విద్య లేనిచో జీవితం ముళ్ళబాట
విద్య నేర్చినచో జీవితం పూలబాట
విద్య ఉంటే ఇస్తారు విలువ
విద్య లేనిచో వేస్తారు సిలువ
విద్యరానివాడు వింత పశువు
విద్య నేర్చిన వాడికన్ని సులువు
విద్య రాదనేది వెర్రిమాట
సాధనతో ఉంటుందది ప్రతి నోట
విద్యతో చెయ్యాలి చెలిమి
విద్యతోనే కలుగు కలిమి

కె. నవీన్ బాబు
టి. హెచ్. 21

# విశ్వ శాంతి

ఆమె కనిపించిందా?
ఆమె సంగతి వినిపించిందా?
అసలామె వుందా?
ఆశలకు బలైందా?
అక్కడక్కడా కాస్త వెదకండి
అడ్రస్సు తెలిస్తే చెప్పండి
అప్పుడెప్పుడో ఆమెను చూశాను
బుద్ధుని బోధలో
అశోకుని ఒడిలో
అరిస్టాటిల్ మందిరంలో
ఆ తరువాత విన్నాను
అలెగ్జాండరు భయపెట్టాడని
ఔరంగజేబు అదరగొట్టాడని
వియత్నాం, ఈజిప్టులో
వికటసరసం చేశారని
నెపోలియన్, హిట్లర్లు
నెమ్మదిగా కన్ను గీటారని
నాగాసాకిలో తల పొగలగొట్టారట
నానాజాతిలో చికిత్సలు చేశారట
అమెరికా ఆమె నావరించిందట
రష్యా తన ప్రక్కకి రమ్మందట
చైనా చెవిలో రహస్యం చెబుతుందట
బంగ్లా బట్ట లూడదీసిందట
పాకిస్తాన్ పైట లాగిందట
సద్దాం సాడిస్ట్ స్కడ్లు ప్రయోగించాడట
అప్పటి నుండి ఆమె కనిపించుట లేదు
ఇల్లిల్లూ ఆమె కోసం వెతికాను
అన్ని పత్రికల్ని గాలించాను
యు.ఎన్.ఓ. లో వుందన్నారు
అక్కడే ఆమె ప్రాణం పోయిందన్నారు
ఆమో యెవరంటారు?
ఆమె పేరు వింటారా
ఆశకు గజం దూరంలో వుండే కాంతి!
ఐక్యరాజ్య సమితిలో భూస్థాపితమైన ఇంతి!
అందరి ఆత్మలో వెలుగుతున్న క్రాంతి!
ఆమె పేరే విశ్వశాంతి!

యమ్. సాలమన్ రంజీవ్
ఎమ్.ఎ. సోషల్ వర్క్ (ఫైనల్)

# ఇదా మార్గం ?

పంజాబులో "టెర్రరిస్టు"
మదరాసులో "మిలిటెంటు"
ఆంధ్రాలో "నక్సలైటు"
కాశ్మీరులో "ఉగ్రవాది"
వీరి ఆశయాలు ఏమైనా
ఆచరణపు విలువ సున్నా!
చరిత్రలో శాంతి చిహ్నాలున్నా
వాటిని పాటించేది ఎవరన్నా?
మితిమించిన "ఉగ్రవాదం"
అతిశయించిన "హింసావాదం"
తీర్చగలవా "సమస్యల్ని?
మార్చగలవా "మనుష్యుల్ని"
తెలపగలిగే మనిషుంటే
తెలుసుకోగల మనసుంటే
నిత్యశోభాయ మానం మన అవని !
శాశ్వత తేజో విలసితం ఈ ధరణి !!

ఆర్. బుల్లి బాబు
డి.సి. -2.

# పిల్లో... పిల్లా

మొక్కజొన్న సేని కాడా .... గున్నమామి తోటనీడ ....
చూపు చూపు కలిసినేళా ...... చుక్కలన్ని చూసినేళా ...

అరెరె..... పిల్లోపిల్లో నామది సేత్తివి గుల్లా
చూపు చూపు కలిసినేళ .... చుక్కలన్ని చూసినేళ ॥2॥ ॥ పిల్లో॥

సందేల కాడనీవు సింగారం ఒలకబోసి
రాతిరేళ కాడనీవు మనసంతా దోసేసి
గుండెల్లో గునపాలు గుచ్చి గుచ్చి సూత్తవేల ॥2॥ ॥పిల్లో॥

మల్లెలేమొ తలలోన మురిపాలు మదిలోన
సిగ్గులేమొ బుగ్గపైన సింగారం ఎదలోన
సూడబోయిన నాకేమొ సూపుసూది గుచ్చనేల ॥2॥ ॥పిల్లో॥

నడకేమొ హంసలూరు హొయలేమొ నెమళ్ళూరు
మొగమేమొ సందమామ మడిసేమొ మల్లెకొమ్మ
ఆశతోన నేనొత్తి అంత మౌన మెందుకమ్మ ॥2॥ ॥పిల్లో॥

కల్లు కల్లు కలిపేసి కత్తి ఏటు యేసేసి
సిగ్గులన్ని చిలికించి అగ్గి నాలొ రగిలించి
ఎడబాటు కనలేని ఎర్రోణ్ణి సేత్తివేల ॥2॥ ॥పిల్లో॥

ఎన్నాల్లీ యెడబాటు ఏగలేనె నేనింకా
మామకేమొ ఎరిగించి అత్తకేమొ యిన్నయించి
నా సొంతమె జేసుకుంట సొరగమంతా సూపిత్తా ॥2॥ ॥పిల్లో॥

బి. కిరణ్‌కుమార్
బి.ఎస్.సి. (ఫైనల్)

# విశ్వనాథ సామాజిక చైతన్యం

"అలనన్నయ్యకులేదు తిక్కనకు లేదా భోగమస్మాదృశం
డలఘు స్వాదు రసావతారధిషణాహంకార సంభారదో
హలబ్రాహ్మీమయమూర్తి శిష్యు,డైనాడన్నట్టిదా వ్యోమపే
శలచాంద్రీ మృదుకీర్తి చెళ్లపిళ వంశస్వామి కున్నట్లుగన్'- అని పాండితీ వీరాన్ని ప్రకటించిన విశ్వనాథ సత్యనారాయణ తెలుగు బిడ్డగా పుట్టడం తెలుగు జాతి అదృష్టం. ప్రతిభావ్యుత్పత్త్యభ్యాసాల త్రివేణీ సంగమమే విశ్వనాథ. ఆధుని కాంధ్ర కవితా సామ్రాజ్యాన్ని తన కవిత్వ పటుత్వ మహత్త్వంతో పరిపాలించిన కవిసమ్రాట్టు, కళాప్రపూర్ణ విశ్వనాథ సత్యనారాయణ శతాధిక గ్రంథకర్త. సహస్రమాసాధిక జీవియై, అరవై సంవత్సరాలు నిరంతర సాహిత్య వ్యవసాయం సాగించారు.

ప్రతిభా పాండిత్యాల దృష్ట్యా విశ్వనాథవారు ప్రాచీనాంధ్ర మహాకవుల కోవకు చెందిన వారు. వీరు సర్వసాహిత్య ప్రక్రియల్ని చేపట్టి సమర్థంగా నిర్వహించారు. ప్రబంధాలు నిర్మించారు. ఖండ కావ్యాల్ని రచించారు. ఖండకావ్యసంపుటాలు వెలువరించారు. గేయకావ్యాలు విరచించారు. కథలు చెప్పారు. నవలలు అల్లారు. విమర్శగ్రంథాల్ని వెలయించారు. నాటకాలు రచించారు. ఏ సాహిత్య ప్రక్రియను చేపట్టినా తమదైన బాణీలో సమర్థంగా రచించారు. శైలీ విషయంలోకాని, పాత్రచిత్రణలోకాని, వర్ణనానిపుణతలోకాని, ఆలంకారిక విన్యాసంలో కాని విశ్వనాథ వారికి విశ్వనాథవారే సాటి అనడం అతిశయోక్తికాదు. విశ్వనాథ వారి రచనల్లో వ్యక్తమయ్యే సామాజిక చైతన్యాన్ని స్థూలంగా వివరించడమే ప్రస్తుత వ్యాసం ప్రధానోద్దేశం.

సమాజమనే సరస్సులో వికసించిన పద్మంలాంటి వాడు కవి. పద్మం నీటిని తాకకుండా ఉండలేదు. అదే విధంగా కవి కూడా తనకాలంనాటి, సామాజిక పరిస్థితుల్ని గమనించకమానడు. సమాజంలో జరుగుతున్న అస్తవ్యస్త పరిస్థితుల్ని గమనించి వాటిని చక్కదిద్దడానికి ప్రయత్నిస్తాడు. అలాగే విశ్వనాథ వారు కూడా సామాజిక స్పృహతో అనేక రచనలు చేసి, సామాజిక చైతన్యం కలగించడానికి ప్రయత్నించారు. వీరి రచనలన్నీ సామాజిక చైతన్యాన్ని కలగించేవి కాకపోయినా అధిక శాతం ప్రజలను ఆలోచింప చేసేవిగాను, వారిలో కదలిక కలగించేవిగాను, మార్పును ఆశించే రీతిలోను ఉంటాయనడంలో అభిప్రాయభేదానికి అవకాశంలేదు.

జాతీయోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో విశ్వనాథ తమదైన ధోరణిలో రచనలు చేశారు. ప్రజలను జాతీయ భావ ప్రేరితుల్ని గావించడానికి ఆంధ్ర జాతి ఔన్నత్యాన్ని "ఆంధ్ర పౌరుషము", "ఆంధ్ర ప్రశస్తి" అనే ఖండకావ్యాల్లో చాటి చెప్పారు. విశ్వనాథవారు రచించిన ఖండకావ్యాల్లో ఆంధ్ర ప్రశస్తికి అఖండ గౌరవం లభించింది. ఆంధ్రపౌరుషాన్ని రేకెత్తింపచేసే ఈ ఖండకావ్యాన్ని చదువు తున్నప్పుడు శిలకూడా చైతన్యవంతమౌతుంది. భీరువు కూడా ధీరుడుగా మారిపోతాడు. ఆంధ్రదేశాన్ని పాలించిన రాజులు, వారివిజయాలు, వారు నిర్మించిన కట్టడాలు పాఠకులకన్నులు ముందు దర్శిత మౌతాయి. ఆయా క్షేత్రాల మహిమను చదువు తున్నప్పుడు నూతనమైన ఉత్తేజం కలుగుతుంది. వేగిక్షేత్రము అనే ఖండికలో

సీ॥ "ఈనాపదార్పిత క్షోణినేరాజుధ; ర్మాసనం బుండి నృత్యర్థమనెనొ
ఈనాదృగావృతంబైన భూములలోన; నే శౌర్యధనులు శిక్షింపబడిరొ
ఈనాశరీరమందివతళించిన గాలి; యెంత పౌరాతన్యమేమకొనెనొ
ఈనా తనూపూర్ణమైన యాకాశమ్ము; నేక్రతుధ్వనులు శబ్దించినదియొ

గీ॥ "అస్మదజ్ఞాత పూర్వ దివ్యత్వమొప్పు; నీపునీతావనీ ఖండమిచటనిలచి
యస్వతంత్రత దొరలు నాయాంధ్ర శక్తి; నన్నుఁ గంపింపఁ జేయుచున్నది భృశమ్ము" -అని రచించారు. ఈ పద్యంలో పూర్వాంధ్ర వైభవం స్మరణకు వచ్చి, ప్రస్తుత స్థితిని తలచు కొన్నప్పుడు శరీరం కంపిస్తున్నదని చెప్పడం మిక్కిలి సమంజసంగా ఉన్నది. ఇలాంటి భావాలను వెల్లడించి ప్రజలను జాతీయోద్యమం పట్ల సుముఖుల్ని గావించడానికి వీరు ప్రయత్నించారు.

విశ్వనాథవారు ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో (1917) ఆంధ్ర పౌరుషాన్ని రచించారు. పూర్వాంధ్రుల పౌరుషపరాక్రమాలను ఆవేశపూరితంగా వర్ణించారు. దేశభక్తి, ఆంధ్రాభిమానము ప్రజలలో కలిగించడానికి ప్రయత్నించారు. తెలుగు ప్రజల జీవనాధారమైన ముఖ్యనదులను, అవి ప్రవహించిన చోట్ల వర్ధిల్లిన కళలను పేర్కొన్నారు.

సీ॥ "గోదావరీ పావనోదార వాఃపూర; మఖిల భారతము మాదన్ననాడు
తుంగభద్రా సముత్తుంగరావముతోడ; కవులగానము శ్రుతి కలుపునాడు
పెన్నానదీసముత్పన్న కైరవదళ; శ్రేణిలో తెన్గు వాసించునాడు
కృష్ణా తరంగ నిర్ణిద్రగానముతోడ; శిల్పమ్ము తొలిపూజ చేయునాడు

గీ॥ అక్షరజ్ఞాన మెఱుగదో ఆంధ్రజాతి; విమలకృష్ణానదీ సైకతములయందు
కోకిలపుపాట పిచ్చుక గూండ్లు కట్టి; నేర్చు కొన్నది పూర్ణిమా నిశలయందు" -గమన సౌందర్యానికి, భావోద్రేకానికి, ధారాళమైన శైలికి ఆంధ్రపౌరుషములోని పద్యాలన్నీ ఉదాహరణ యోగ్యములే. తొలిదశలో వ్రాయబడిన ఖండ కావ్యాలే అయినా శక్తిమంతములై, చైతన్యవంతములై, అలరారుతున్నాయి.

విశ్వనాథ వారి రచనావిధానం ఆశ్చర్యకరంగాను, ఆనంద పూరితంగాను ఉంటుంది. ఏగ్రంథాన్ని రచించడానికైనా వారికి పది, పదిహేను రోజులకంటే ఎక్కువ వ్యవధి పట్టేది కాదట.

విశ్వనాథ వారి ఖండకావ్యాల్లో భ్రష్టయోగి, ఏలో, పసివాడు, నీ రథము, నక్షత్రాలు రెండు, మూలప్రకృతి, బానిసల సముద్రము, ద్విధా, మహర్షి, క్రొత్తనాగరికత, దూతవాక్యము, శృంగార వీధి, శ్రీకృష్ణుని నిర్వేదము, ప్రాతస్సవము, స్వామివేణువు, బ్రహ్మగీతము, రాధిక, గిరికుమారుని ప్రేమగీతాలు ఉన్నాయి. వీటిలో 'పసివాడు' అనేది వ్యంగ గర్భితమైనది. శిల్పసంభరితమైన ఉన్నత గ్రంథాలను చదివి ఆనందించ లేని అల్పులు, కావ్యాలపై ఉన్న అట్టలను, పైపై రంగులను చూసి మురిసిపోతారని, వారు సాహిత్య రసాస్వాదనా విషయంలో పసివారని, వారివి 'లేత బుఱ్ఱలని' తెలిపారు. క్రొత్త నాగరికతలో పాశ్చాత్య పరిపాలనా ప్రభావం చేత, ఆంగ్ల విద్యా ప్రచారంచేత, విజ్ఞాన శాస్త్రాభివృద్ధి చేత భారత దేశపూర్వ సంప్రదాయాలు సన్నగిల్లుతున్నాయని తెలిపారు. కొత్తనాగరికత పేరుతో సాగుతున్న దూరాచారాలను సూచించి వ్యంగ్యంగా హేళనచేశారు.

విశ్వనాథవారి 'కిన్నెరసాని పాటలు' అనే గేయ కావ్యంతో ఆంధ్ర గేయకావ్య సాహిత్యం ఒక కొత్తరూపు సంతరించుకొన్నది. ఒక కొత్త ఊపు అందుకొన్నది. ఆంధ్ర వాఙ్మయంలో వెలసిన గేయకావ్యాలలో కిన్నెరసాని పాటలు అగ్రగణ్యమైన రచన. తరువాత వెలసిన ఎంతోమంది గేయకావ్యరచయితలకు 'కిన్నెరసాని పాటలు' ప్రేరణనిచ్చాయనడం

సత్యదూరంకాదు. ఈ గేయకావ్యంలో విశ్వనాథ వారి ఊహాశాలిత అద్భుతం. వర్ణనానైపుణ్యం ప్రశంసనీయం. కిన్నెర నడకల్ని వర్ణిస్తూ

"కదలగా కదలగా కాంత కిన్నెరసాని; పదువు కట్టిన వేళ్ల కదుపులాతోచింది

కదలు తెల్లని పూలనదివోలె కదిలింది; వదలు తెల్లని త్రాచు పడగలా విరిసింది" అని వ్రాశారు. ఇలాంటి రచనలు పాఠకులకు ఉత్తేజం, ఉల్లాసం కలిగిస్తాయనడం సహజోక్తి.

పాముపాట, కోకిలమ్మ పెళ్లి అనే గేయ కావ్యాలు కూడా విశ్వనాథ వారి ప్రతిభకు నిదర్శనాలు.

విశ్వనాథ పంచశతి వారి పరిశీలనా శక్తికి విషయవివరణాపాటవానికి పరాకాష్ఠ. స్వయం సమగ్రమైన ఐదువందల పద్యాల సంపుటమే విశ్వనాథ పంచశతి. ప్రతి పద్యంలోను చమత్కారమో, వ్యంగ్యమో, హేళనమో ఉండి అత్యంత హృద్యంగాసాగాయి.

"తొలనాళుల పద్యార్థము; తెలియనిచో పాఠకునిది తెలియమి యీ

నాళుల వ్రాసిన కవి దోషము. కలిముదిరిన కొలది చిత్రగతులను నడచున్" - విశ్వనాథ వారి పద్యాలు దుర్బోధములుగా ఉంటాయని, వారి కవిత్వాన్ని నిరసించేవారు కొంతమంది ఉన్నారు. అలాంటి వారిని గూర్చి ఈ పద్యం చెప్పబడింది.

విమర్శకులుగా విశ్వనాథ వారు తమదైన మార్గాన్ని అనుసరించారు. ఎంతోమంది విమర్శకులకు మార్గ దర్శకులయ్యారు. కవుల పద్యాలకు ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాసి విమర్శకులుగా చెలామణి అయ్యేవారికి విశ్వనాథ వారి విమర్శలు జ్ఞానబోధ గావిస్తాయి. విశ్వనాథవారి నన్నయ ప్రసన్నకథాకలితార్థ యుక్తి, అల్లసానివాని అల్లిక జిగిబిగి, ఒకడు నాచన సోమన్న మొదలైన విమర్శ గ్రంథాలు ఆంధ్ర సాహిత్య విమర్శ గ్రంథాలలో అగ్రశ్రేణికి చెందినవని చెప్పడం సమంజసం.

ఆంధ్రనవలా రచయితల్లో విశ్వనాథవారికి ఒక ప్రత్యేకస్థానమున్నది. విశ్వనాథ వారు దాదాపు 60 నవలలు రచించారు. వేయిపడగలు, చెలియలికట్ట, మ్రోయుతుమ్మెద, విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు, స్వర్గానికి నిచ్చెనలు, బద్ధన్న సేనాని, ఏకవీర మొదలైనవి మిక్కిలి ప్రసిద్ధి చెందిన నవలలు. కేవలం నెలరోజుల వ్యవధిలో రచించబడిన 'వేయిపడగలు' నవల ఆంధ్రవిశ్వకళా పరిషత్తువారి బహుమానం పొందింది. విశ్వనాథ వారిని మహోన్నతమైన నవలాకారునిగా నిలబెట్టడానికి 'వేయిపడగలు' ఒక్కటి చాలు. వేయిపడగలు సమకాలీన చైతన్యం భూమికగా ఉన్న ఆధునిక మహేతిహాసం. పునరుజ్జీవనోద్యమంలో భాగంగా మూడువందల ఏండ్ల భారతదేశ చరిత్ర భూమికగా ఆంగ్లేయ సంస్కృతీ ప్రాబల్యాన్ని బలంగా ఎదిరిస్తున్న నవల వేయిపడగలు. పురాతన వ్యవస్థ యొక్క ప్రాధాన్యాన్ని వివరిస్తూ, నాగరికత పేరున వెఱ్ఱితలలు వేస్తున్న ఆధునిక పాశ్చాత్య సంప్రదాయాల్ని తిప్పికొట్టండని ప్రబోధించిన చైతన్య వంతమైన నవలవేయిపడగలు.

ఆంగ్లేయుల రాకతో వ్యవసాయం దెబ్బతిన్నది. వృత్తి విద్యలు నాశనమయ్యాయి. గ్రామీణ జీవితాలలో మార్పు కలిగింది. వేయిపడగలు గతించిపోతున్న అంశాలను, మార్పు పొందుతున్న వ్యవస్థలోని మంచి చెడులను విశ్లేషించడం వరకే ఆగిపోలేదు, అవ్యవస్థలో పడి కొట్టు కొంటున్న రాజకీయ, సామాజిక, విద్యాసాంస్కృతిక పునర్నిర్మాణ గత మౌలిక సూత్రాలను కూడ సూచిస్తున్నది. అంటే వేయిపడగలు ఒకవైపు వ్యవస్థలో ఏర్పడిన అస్తవ్యస్థ పరిస్థితిని చూపిస్తూనే మరోవైపు పునర్నిర్మాణగత చైతన్యాన్ని కూడా వ్యక్తం చేస్తున్నది. భారతీయుల జీవన సూత్రమైన 'ధర్మం' వేయిపడగల్లో ప్రతి పాదించబడి, వ్యాఖ్యానించబడింది. మానవ స్వభావం ఈ నవలలో సమగ్రంగా చిత్రించ బడింది.

ఆధునిక విద్యా విధానంలో రావలసిన మార్పుల్ని విశ్వనాథవారు ఈ నవలలో సమర్థంగా చిత్రించారు. ఆంగ్ల విద్యా వ్యామోహంలో పడికొట్టుకు పోతున్నవారికి కనువిప్పుగా వీరి సూచనలు దర్శనమిస్తాయి. విజ్ఞాన సంపాదన అప్రధానమై అక్షరాస్యత ఒక్కటే విద్యగా చెలామణిలోనికి వచ్చిన విషయాన్ని గ్రహించి ఇది ఆరోగ్యకరమైన అంశం కాదని గట్టిగా చెప్పారు. ఆధునిక విద్యా వ్యవస్థలోని మంచిచెడుల్ని విశ్లేషించారు. అంతటితో ఆగలేదు. వాటి పునర్నిర్మాణ మౌలిక సూత్రాలను సూచించారు. జాతీయ విద్యావిధానం కొనసాగాలని అభిలషించారు. విద్య జాతీయమైన బలమైన సాంస్కృతిక పునాది మీద నిర్మించబడాలని స్పష్టం చేశారు. వేయిపడగల్లో ఒకచోట కుమారస్వామితో ధర్మారావు "పిల్లలకు బసితనములో నింగ్లీషు చెప్పరాదు. వారికి లోకజ్ఞానము కలుగుట, బుద్ధి వికసించుట మాతృభాషలోనే జరుగవలయును. పిల్లవాండ్ర మనస్సు పరభాషయే చిన్నప్పటి నుంచి చెప్పినచో పరభాషా సంప్రదాయములకే అలవాటు పడును. మనకు వారి భాషమాత్రమే రావలయునుగాని వారి సంప్రదాయము రానక్కరలేదు. ఇట్లైనచో మనభాషరాదు. పిల్లల కింగ్లీషిప్పుడిప్పుడే చెప్పవద్దు" అంటాడు. ఇక్కడ ధర్మారావు పసిపిల్లల మనస్తత్వం ఆధారంగా ఈ విషయాలను చెప్పాడు. పై అంశాలను బట్టి ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదని, నేర్చుకోవడం అవసరమేననీ అయితే ప్రారంభ దశలోనే నేర్చు కోవడం మంచిది కాదని గ్రహించవచ్చు. ఆలోచింపజేసే ఇలాంటి అంశాల నెన్నిటినో వేయిపడగలు నవలలో గమనించవచ్చు. వేయిపడగలు నవల ఒక విజ్ఞాన సర్వస్వమని విజ్ఞుల విశ్వాసం. దీనిని హిందీలోనికి అనువదించి ఉత్తర భారతీయులకు కూడా దీని విశిష్టతనందించారు, ప్రస్తుత ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు.

వేయిపడగలు తర్వాత వ్రాసిన వల్లభమంత్రి, దమయంతీ స్వయంవరం నందిగ్రామరాజ్యం మొదలైన నవలల్లో విశ్వనాథ ఆధునిక ప్రజాస్వామ్య పరిపాలనలోని లోపాలను చూపించి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పాలకులు రాజ్య, సంఘవ్యవస్థల్ని పునర్నిర్మించడంలో ఏవిధంగా విఫలమైనారో స్పష్టంగా విమర్శించారు. "ప్రజలయొక్క సుఖం, ప్రజలయొక్క బ్రతకడం, ఈ రాచరికం వాళ్లకు ఏమీపట్టదు. వాళ్లకు పట్టేది ఒక్కటే. పన్నులు ఎలా వసూలు చేయాలి. 'లా'కి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎలాతన్నాలి?... ఈ రాజ్యంలో మానవుని యొక్క నీతినియమాలు పాలించే లక్షణాలు లేవన్నమాట. బాబూ! ఈ దేశంలో మనమందరమూ మనుషులమేనా?" అని దమయంతీ స్వయంవరంలో చెప్పారు. ఆధునిక నాగరికత వలన పేదవాడికి దమ్మిడీ ప్రయోజనం కూడాలేదని స్పష్టం చేశారు.

స్వర్గానికి నిచ్చెనలు నవలలో మతం పేర ఇతరుల్నివంచించే దుర్జనుల్ని గూర్చి తెలిపారు. వారి మోసాలకు ప్రజలు గురికాకూడదని విశ్వనాథ వారి ప్రబోధం. యూరప్ ఖండంలో రాజకీయంగా చిత్రచిత్రమైన విప్లవాలు సంభవించిన విషయాన్ని సముద్రపు దిబ్బ నవలలో వ్రాశారు.

విశ్వనాథ వారి అమృత లేఖిని నుంచి వెలువడిన రమణీయమైన కావ్యం 'శ్రీమద్రామాయణ కల్పవృక్షము'. 1970వ సంవత్సరంలో జ్ఞానపీఠ బహుమతి పొందిన రచన ఇది. తెలుగులో మొట్ట మొదటగా జ్ఞానపీఠ బహుమతి పొందిన విశ్వనాథవారి 'శ్రీమద్రాయణ కల్పవృక్షము' సామాజిక సంచలనాన్ని కల్గించింది. 1960-62 సంవత్సరాలలో రామాయణ కల్పవృక్షముపై విమర్శ ఝంఝుసాగింది. అనుకూల, ప్రతికూల విమర్శలు బయలుదేరాయి. ప్రత్యేక గోష్ఠులు నిర్వహించబడ్డాయి. ఆంధ్ర సాహిత్య చరిత్రలో 17వ శతాబ్దం తర్వాత మూడు శతాబ్దాల విరామానంతరం 20వ శతాబ్దంలో వెలసిన అత్యున్నత పద్య ప్రబంధంగా శ్రీమద్రాయణ కల్పవృక్షం పరిగణించబడింది.

విశ్వనాథ ప్రత్యక్షంగా రాజకీయ ఉద్యమాల్లో పాల్గొనలేదు. కానీ బ్రిటీషు సాంస్కృతిక సామ్రాజ్య విస్తరణకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా జాతిని జాగృతం చేశారు. పాశ్చాత్య సంప్రదాయ విస్తరణపై ఇంత బలంగా పోరాడిన తెలుగు కవి లేడు. బ్రిటీషువారు ప్రవేశ పెట్టిన దోపిడీ వ్యవస్థ మన సమాజానికి సరిపోదని, ఆ వ్యవస్థను

వ్యతిరేకించండని ఉద్ఘోషించారు. ఎవరు ఏమనుకొన్నా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, తాను ఆచరిస్తున్న సంప్రదాయాన్ని సమర్థిస్తూ రచనలు చేసిన 'విశ్వము పట్టనంత మహాకవి', అయిన విశ్వనాథవారు 1895 సెప్టెంబరు 10వ తేదీన కృష్ణామండలంలోని నందమూరు గ్రామంలో పుణ్యమూర్తులైన పార్వతమ్మ శోభనాద్రి దంపతులకు జన్మించారు. తుది శ్వాస వరకు రచనలు చేస్తూ 1976 అక్టోబరు 18వ తేదీన భౌతికంగా ఈ లోకాన్ని వీడిపోయినా, ప్రజల హృదయాలలో చిరస్మరణీయులుగా నిలిచిన రససిద్ధుడైన కవీశ్వరుడు విశ్వనాథ.

డాక్టర్ గుమ్మాసాంబశివరావు ఎం.ఏ.పిహెచ్.డి

తెలుగు లెక్చరర్

# జాషువా కవిత్వం - హేతువాదం

*"కులమతాలు గీచుకొన్న గీతల జొచ్చి, పంజరాన కట్టువడనునేను*

*నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు, తిరుగులేదు విశ్వనరుడనేను"*

నవయుగ కవి చక్రవర్తి, కవికోకిలగా పేరు గాంచిన మహాకవి గుఱ్ఱం జాషువా అర్థశతాబ్దికి పైగా నిర్విరామంగా సాగించిన సాహిత్య సాగర మథనంలో ఆవిర్భవించిన కావ్యాలలోని హేతువాద తత్వాన్ని పరిశీలించుటే.. ఈ వ్యాస ముఖ్యోద్దేశము. కావ్యాల తత్త్వం తెలుసుకొనేముందు ఆయన జీవితం ఆయన కవితలపై ఏవిధంగా ప్రభావం చూపిందో చూడాలి.

జాషువా జీవిత నైపథ్యం: తరతరాలుగా బూజుపట్టిన సాంఘికదురాచారాలు రాజ్యం చేస్తున్న రోజుల్లో సంఘాన్నెదిరించి వర్ణాంతర వివాహం చేసుకొన్న వీరయ్య, లింగమాంబ దంపతులకు జ్యేష్ఠునిగా..., మనిషికీ, మనిషికీ మధ్య గోడలు నిలిపి, మనిషికి జరిగే మానావమానాలకు గతజన్మ క్రియలు సాకుగా చెప్పే మతసంస్కృతి విలయ తాండవం చేస్తున్న భరతభూమి పై 1895 సెప్టెంబరు 28వ తేదీన జన్మించాడు జాషువా.

గ్రామంలో పాదుకొని పోయిన కులమత వైషమ్యాల కారణంగా సంఘంచేత వెలివేయబడి, అన్ని వసతులూ అనుభవించే అదృష్టానికి నోచుకోలేని తన పరిస్థితుల్ని చూసి, ఆలోచించి కష్టనష్టాలను సమంగా స్వీకరించి , తన బాధలనే తన కవితా వస్తువులుగా స్వీకరించి భావుకతకు పునాదులు వేసుకున్నాడు. దీన జన బాష్పాలకు భాష్యాన్నివ్వడమే కవిధర్మం అన్న అభిప్రాయానికి ఆయన ఆనాడే రాగలిగారంటే ఆయన జీవితం ఆయన కవిత్వాన్ని ఎంతగా ప్రభావితం చేసిందో అర్థంచేసుకోవచ్చు.

జాషువా కృతులు : జాషువా వెలయించిన కావ్యాల్లో హైందవ పురాణేతిహాసాలతో సంబంధంగల 'రుక్మిణీకళ్యాణము', 'ధ్రువవిజయము', 'వీరాబాయి', 'తెరచాటు',మొదలగు వానితోపాటు, ఏడు భాగాలుగా వెలువడిన 'ఖండకావ్యాలు, మూడుభాగాల 'నాకథ', పంచముని దీనగాథ 'గబ్బిలము', స్వప్నకథ, ఒక పవిత్రప్రణయ సందేశాన్ని లోకానికి అందిస్తోన్న తాజమహల్‌కు చిరంజీమత్వం కల్పించిన "ముంతాజ్‌మహలు", విదేశీ కవి విషాద గాథ 'పిరదౌసి' , దేశనాయకుల స్తుతులతో సాగిన 'బాపూజీ', 'నేతాజీ', సందర్భానుసారంగా వెలువడిన 'కాందిశీకుడు' మొదలయినవి

ఆయన కవితా ప్రతిభకు అద్దం పడుతున్నవి. తనదైన పంథాలో సకల ప్రక్రియలను తగిన హద్దుల్లో ప్రయోగించి, కావ్య పరిశ్రమ సాగించిన కవీశ్వరుడు గుఱ్ఱం జాషువా.

హేతువాదం : 'జాషువా కవిత్వం - హేతువాదం' అన్న ఈ వ్యాస విషయాన్ని పురస్కరించుకొని హేతువాదం యొక్క విశేషాలు పరిశీలిద్దాం. హేతువాదం భౌతిక వాదం నుండి జన్మించింది. పదార్థ అస్తిత్వాన్ని సరిపడే హేతువుద్వారామాత్రమే అంగీకరించడం భౌతికవాదం.

పాశ్చాత్య దేశాల్లో జరిగిన వైజ్ఞానికాభివృద్ధిఫలితంగా - వైజ్ఞానిక దృష్టితో ప్రపంచాన్ని విశ్లేషించే హేతువాదం ఆవిర్భవించింది. మతం లేదా దేవుడే పదార్థ అస్తిత్వానికి మూలమనే భావవాదులకు వ్యతిరేకంగా ఈ భౌతిక వాదం, మతం లేదా దేవుడనే వాడు కేవలం మనిషి సృష్టించినవి మాత్రంమేనని సవాలుచేసింది. ప్రతిపదార్థమూ సహేతుకమే అని , ఆ హేతువునన్వేషించేదే హేతువాదం.

తెలుగు సాహిత్యంలో.. పురాణాలను, వర్ణాశ్రమధర్మాలను కల్పిత కథలను, మూఢ విశ్వాసాలను ప్రశ్నిస్తూ వచ్చిన సాహిత్యాన్ని హేతువాద సాహిత్యం అనవచ్చు. ప్రపచంలో మరే ఇతర సమాజానికీ లేనివి, మన సమాజానికే ప్రత్యేకమయినవి ఈ వర్ణాశ్రమధర్మాలు, కులాలు. వీటిని బలపరిచే పౌరాణిక సంస్కృతి మీద తిరుగుబాటుగా వచ్చినదే మనసమాజంలో హేతువాదంగా పిలువబడింది.

ఉదా: త్రిపురనేని రచించిన సూతపురాణం

హేతువాదం-జాషువా : తన కవితా పరిశ్రమ ఒక దశకు చేరిన నాటినుండీ జాషువా హేతువాదిగా దర్శన మిస్తున్నాడు. ప్రతిసంఘటనకూ వెనుక ఉన్నమూల కారణాన్ని అన్వేషించాలనే పట్టుదలతో, హేతువును సాధనంగా వాడుకొని సత్యాన్ని పైకితీసి అస్తిత్వం నిరూపించడానికి ప్రయత్నించాడు. ఈయన హేతువాదం కళంకం లేనిది. తన ఖండ కావ్యాలలో హేతువాదాన్ని ఈ క్రింది విధంగా నిర్వచించాడు.

*॥అకలంకంబగు హేతువాదమును సత్యాన్వేషణాసక్తి, సాం*
*ఘిక కళ్యాణపిపాస, పాక్షిక దవాగ్నిన్నెట్టు దుర్దాంతశా*
*బ్దిక పాండిత్యము నాచరింపని లనద్విజ్ఞాన మింటింటపా*
*దు కొనుంగాత విశాల భారతమునందున్ లోకవిఖ్యాతమై॥*

సత్యాన్ని అన్వేషించేది, లోక కళ్యాణం కాంక్షించేది, సంఘ అసమానతలు తొలగించేది అయిన హేతువాదము విశాల భారతంలో పాదుకోవాలని ఆయన కాంక్షించాడు.

జాషువా సంఘంలోని దురాచారాల అస్తిత్వాన్ని అంగీకరించలేదు. తాను అనుభవించిన అనేక బాధలకు మూలకారణమయిన వర్ణభేదాల వెనుక ఉన్న మూల కారణాన్ని లేదా సత్యాన్ని అన్వేషించడానికి పూనుకున్నాడు. జాషువా కృతులలో ఈ హేతువాదం ఏవిధంగా నిబిడీకృత మయిందో చూద్దాం. ఇందుకు ఆయన కృతులలోని ఉదాహరణలతో ముందుకు సాగడం ముదావహం.

## జాషువా కృతులలోని హేతువాదం :

జాషువా నిర్వచించినట్లుగా హేతువాదంలోని ముఖ్యాంశాలు, సత్యాన్వేషణ, సాంఘిక కళ్యాణ కాంక్ష, పాక్షికవైఖరీ ఖండన. వీటిని జాషువా కృతులకు అన్వయించి పరిశీలిద్దాం.

మొదటగా...సత్యానేన్వణము! "ఏదైనా ఒక విషయము లేదా సంఘటన వెనుక ఉన్న మూలకారణమును అన్వేషించడము". స్వేచ్ఛ ప్రాతిపదికగా..సత్యాన్వేషణ ఆలంబనగా కావ్యలోకంలో 'క్రొత్తలోకము' సృష్టించాడు జాషువా.

చిన్ననాటి నుండి తనకు జరిగిన బాధావమానాలను దృష్టిలోపెట్టుకుని ఎందుకీ అవకతవకల సృష్టిజరిగింది? ఎందుకీ సమాజం విభిన్నంగా ఉంది? అని ప్రశ్నించుకొని, దానికి సమాధానాన్ని సృష్టికర్త నుండే కోరాడు జాషువా. దేవుడనే వాడు ఉన్నాడో లేడో తెలీక, ఏ విషయమూ నిర్ధారింపలేక అందరూ సంశయమొందుతుంటే... ఆ సంశయ సందేహాలనుండి అనేక మతాలు, వర్ణాలు పుట్టుకొచ్చి గోలపెడుతుంటే..అసలు సంగతేదో తెల్చిపొమ్మని సృష్టికర్తను కోరడంలోనే జాషువా సత్యాన్వేషణ బయల్పడుతుంది.

*॥అల్లావో మరియా తనూజుడవో! యబ్జాక్షుండవో శాంబరీ*
*భిల్లస్వామివొ బుద్ధదైవతమవో, వేదాంత శాస్త్రాళిలో*
*వల్లింపంబడు శబ్దరూపుడవొ విస్పష్టంబు గావించిమ*
*మ్మల్లాడింపక తేల్చిపొమ్ము భవదీయాజ్ఞాత రూపస్థితుల్॥*

ఆయా మతాలు గావిస్తున్న వేర్వేరు వాదాంశాలను మనసులో ఉంచుకొని నీవెవరివో, ఏమతానికి చెందినవాడవో తేల్చుమని ప్రశ్నించాడు. ఇదే రీతిలో 'ఖండకావ్యం'

*॥స్వర్గనరకంబులున్నవప్పటికి నరుల బుణ్యపాపంబులే కొంచుపోవునంచు*
*పల్కుదురుగాని కనివచ్చు వాడులేడు ఈ రహస్యంబు రూపింపలేవ నాథ॥*

అని తెలిపాడు. ఇదీ ఆయన సత్యాన్వేషణ.

రెండవ లక్షణమయిన - 'సాంఘిక కళ్యాణపిపాస' ఈయన కృతులలో పెక్కుమార్లు దర్శనమిస్తుంది. సమసమాజం కాంక్షిస్తూ..విశాలమైన విశ్వదృక్పథంతో చేసిన ఆయన రచనల్లో గబ్బిలం ఒకటి. ఇందులో అంటరానితనానికి బలియై వెలివాడలో నివసించే ఓ దీన అరుంధతీ సుతుని నాయకుడిగా ఎన్నుకొని, అతని బాధలను గబ్బిలం సహాయంతో శివునికి సందేశంగా పంపి, తరతరాలుగా నరనరాల్లో జీర్ణించుకుపోయిన కులభేదాలను కూకటివ్రేళ్ళతో పెల్లగించాలనే ప్రయత్నం కానవస్తుంది.

ప్రాచీన కావ్యాల్లో ఉన్నతవంశీయుడైన ఏ చక్రవర్తో మహారాజో, గొప్పవాడో కథానాయకునిగా ఉండేవాడు. ఏక పక్షంగా సాగిపోతున్న ఆ సంప్రదాయానికి అడ్డుకట్ట వేసి కేవలం వాళ్లే నాయకులుగా ఎందుకుండాలి? అని ఆలోచించి, ఓ అంటరానివాడిని తన గబ్బిలంలో నాయకునిగా మలచాడు, ఇందులో ఆయన హేతువాదం స్పష్టమవుతుంది. అలాగే ప్రాచీన కావ్యాల్లో సందేశం పంపడానికి మేఘాలనో, హంసలనో ఉపయోగించేవారు. ఇవన్నీ గొప్పదనానికి, ఉన్న తత్వానికి ప్రతీకలు. కానీ జాషువా తన సందేశాన్ని పంపటానికి అటు పక్షి జాతికీ, ఇటు మృగజాతికీ చెందకుండా హేయమైన జీవితాన్ని గడిపే గబ్బిలాన్ని నియోగించడంలో ఆయన హేతువాదం తేట తెల్లమవుతోంది. హృదయంలేని లోక విధానాన్ని గబ్బిలానికి విన్నవిస్తూ..

*॥కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి స్వార్థలోలురు నాభుక్తి నమభవింత్రు,*
*కర్మమననేమి దాని కీకక్షయేమొ యీశ్వరుని చేత ఋజువు చేయింపవమ్మ॥*

అనే పద్యం వ్రాశాడు. బాధలను పంచముని రూపంలో గబ్బిలంతో చెప్పించి, దేవుని కడకు సందేశంగా పంపాడు జాషువా,

మూడవ లక్షణమయిన 'పక్షపాత వైఖరీఖండన' ను ఆయన కృతులలో చాలాచోట్ల గమనించవచ్చు. సమాజాన్ని దుర్బుద్ధితో కొన్ని వర్ణాలుగా విభజించి అగ్రవర్ణం వారు నిమ్నజాతుల వారిని నిరాదరించి, వెలివేసి, దేనినీ అనుభవించే వీలు లేకుండా చేసి, దేవాలయ ప్రవేశం నిషేధించి అనేక విధాలుగా పక్షపాత వైఖరితో వర్తించారు. దీనిని జాషువా అనుభవించాడు కూడా. ఈ అనుభవాలకు సంబంధించిన ప్రగాఢమయిన స్మృతితోనే 'గబ్బిలం'లో అరుధతీ సుతుని వైన్యాన్ని ఆవిష్కరించాడు. ఇందులో చాతుర్వర్ణ్యవ్యవస్థచూపే విభేదాలు గురించి ప్రస్తావిస్తూ....

"కసరి బుసకొట్టు నాతని గాలిసోక

నాల్గు పడగల హైందవ నాగరాజు" అన్న పాదాలు వ్రాశాడు. ఇక్కడ నాల్గు పడగలంటే నాల్గు వర్ణాలు. హిందూమతం అనే నాల్గుపడగల నాగరాజు ఈ అరుంధతీ సుతుని గాలి సోకితే చాలు కస్సుబుస్సుమంటాడు. పాములాంటి విషం హిందూమత సంస్కృతి నిండా నిండిపోయిందని.. అంటరానివాని పట్ల పగబట్టి అతడు దరి చేరితే చాలు విషం చిమ్ముతుందని జాషువా తెల్పుతున్నాడు. కుల, సంపదలనే వ్యక్తి సాంఘిక ప్రతిపత్తికి కొలత బద్దలుగా స్వీకరించి ఆ రెండింటినీ ఈ అరుంధతీ సుతునికి అందకుండా చేశారు సవర్ణ హిందువులు. ఈ దోపిడీ వ్యవస్థకు హేతువైన వర్ణవ్యవస్థను తీవ్రంగా గర్హించాడు జాషువా. 'గబ్బిలమ'ంతటా జాషువా హిందూమతాన్ని అది పెంచిపోషిస్తున్న దురాచారాల్ని, అస్పృశ్యత్యాది జాడ్యాలనీ సుతి మెత్తగా ఏకిపారేశాడు.

అలాగే సంఘంలో కానవస్తున్న కొన్ని అనాచారాలను, దురాచారాలను సామాజిక జాడ్యాలను ఖండకావ్యాల్లోనూ, ఇంకా పలు సందర్భాలలోనూ దుయ్యబట్టాడు.

*॥మొగమున కక్కు గొట్టి మసిబూసి వికారమొనర్పు నీచపుం*
*దెగులన కమ్మవారనుచు తీయని పేరిడి మేక పోతులన్*
*దగరుల జంపి, రక్తమున దాండవ కేళియొనర్పు వెఱ్ఱికిన్*
*దగిన చికిత్స చేయగలదా నవభారత మెన్నడేనియున్॥*

మశూచి సోకితే 'అమ్మవారని' పేరుపెట్టి, జంతుబలులిచ్చే మూఢ ప్రజల నమ్మకాలను ఖండించి, ఈ విధంగా తాను నిర్వచించిన హేతువాద లక్షణాలను తన కావ్యాలలో ప్రతిబింబింపజేసి, నిజమైన, నిష్కళంకమైన హేతువాదాన్ని పాటించాడు. ఇప్పుడున్న హేతువాదుల్లా దేవుడులేడు అని అనలేదు. ఆయన కావ్యాల్లో దైవలక్షణాలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. దేవుని ఉనికిని ప్రశ్నించలేదీయన. దేవుణ్ణి నమ్మి, సమస్యలను నివేదించి, వాటివెనుక ఉన్న సత్యాలను అన్వేషించి పరిష్కారం కోరాడు. 'గబ్బిలం'లో అరుంధతీ సుతుని సందేశాన్ని శివునికి పంపించాడు. హైందవదేవుళ్లలో శివుడు ముఖ్యుడు. మరలా ఇదే కావ్యంలో హైందవ సంస్కృతి పెంచిపోషిస్తున్న వర్ణవ్యవస్థను దుయ్యబట్టాడు. అంతేగానీ మతాన్ని, దేవుణ్ణీ విమర్శించలేదు. మతతత్వాన్ని పరిశీలించి సమస్యలు లేవనెత్తాడు. మతపరంగా స్వైరవిహారంచేస్తున్న స్వార్థపరశక్తులను ఆయన నిశితంగా విమర్శించడం స్పష్టమవుతోంది. విశ్వమతంలో ఒదిగి, మనవతా దృక్పథాన్ని పెంచుకోడానికి బదులు ఇంకా పూర్వ స్థితిలోనే ఉండజూచే సంకుచిత మనస్తత్వం గల మత వాదులను ఆయన ఎత్తిపొడిచాడు.

ఇంకా... సంతానం కలుగకపోయినా, రోగాలు, మృత్యువు సంభవించినా, వ్యాపారంలో నష్టం వచ్చినా, దాంపత్య జీవితం భగ్నమయినా, ఆఖరుకు పరీక్షల్లో తప్పినా.. వీటికి మనకందని కారణమేదో ఉందని కుమిలి పోవడం, భగవంతుని శరణువేడడం మనకు పరిపాటయి పోయింది. ఈ పరిపాటిని కాదన జాలకపోయినంతవరకూ మనకు ముక్తి లేదన్నది జాషువా అభిప్రాయం. ఈ విషవాతావరణంలో జీవించే భారతనారిని జాషువా ఎంతచక్కగా చిత్రీకరించాడో క్రింది పద్యంలో గమనించవచ్చు.

*॥పాములు సంతాన వరదాయికములంచు ప్రార్థించు పెను వెఱ్ఱిబాగులమ్మ*
*ఔషధ సేవజేయక సత్తులకు మొక్కి ప్రాణాలుబలిపెట్టు పరమమూఢ*
*కృతకంబు లైన పుక్కిటి కథానకములు సత్యంబులని మొక్కు చపలహృదయ*
*వికట సాంఘిక శక్తులకు దేహమర్పించి తల్వ్రాత కేడ్చు విద్యావిహీన*

*పసుపు వ్రాయుచున్న ముసుగు బెట్టుచునున్న మారుబల్కలేని మందభాగ్య*
*ఖండపంచకమున కలికంబునకులేదు తలపవేల భావదాసురాల॥*

సామాజిక స్పృహతో, సంఘంలోని జాఢ్యాలను, అన్యాయాలను, మూఢమైన మత సంస్కృతిని బయల్పరచి వాటికి పరిష్కారం, వాటివెనుకహేతువులు అన్వేషించడమే జాషువా కవిత్వంలో స్పష్టమయిన హేతువాదధోరణి. పైనుదాహరించిన హేతువాద లక్షణముల సహాయంతో మన సమాజంలో ప్రతియింటా సద్విజ్ఞానము పాదుకోవాలని సూచించాడు.

విద్యమొక్క బాధ్యతను తెలియజేస్తూ.. దురాచారాలను ఖండించని విద్యావ్యవస్థను నిరసిస్తూ....విద్యమనిషిలోని అజ్ఞానాంధకారాన్ని పారద్రోలాలని క్రింది పద్యంలో ఎలుగెత్తినాడు.

*॥జనులం బీలిచి పిప్పి జేసెడు దురాచారంబులన్ గాలమ*
*ట్టని విద్యాబలమేల? విద్యయన మౌఢ్య వ్యాఘ్రి కింపైనభో*
*జనమా? మోసపు వ్రాతకోతలకు రక్షాబంధమా? యెందుకీ*
*మనుజత్వంబు నొసంగలేని చదువుల్ మైరేయపుం మైకముల్॥*

స్వచ్ఛమైన హేతువాదాన్ని తన కవితకు ప్రధానలక్షణంగా స్వీకరించిన జాషువా విశ్వమానవ సుభ్రాతృత్వ కాంక్ష, లోక కళ్యాణ పిపాస, ఆయన కృతుల రూపంలో ఎల్లపుడూ మన ముందే ఉంటాయి. సంఘంలో హీనంగా పరిగణింపబడుతున్న కులంలో జన్మించి, గుండెలను తినివేసేదారుణ అవమానాలకు గురియైన జాషువా సంఘం మీద తిరగబడకుండా.. కులమతాలు గీచిన గీతలెంత ఇరుకయినవో గుర్తించి, విశ్వమానవతకై, తనదైన పంథాలో సంఘాన్ని ప్రశ్నించడానికి ఉద్యుక్తుడయి హేతువాదాన్ని తన కవిత్వంలో ప్రదర్శించాడు.

ముగింపు :

*॥ఏనాడు మాకావ్య సృష్టికర్తల జిహ్వ, విశ్వసత్యము నాలపింపగలదొ!*
*ఏనాడు మా జాతి దృష్టిమాంద్యమువాసి చుట్టుప్రక్కలదేరి చూడగలదొ!*
*ఏనాడు మా బుఱ్ఱ లీ జుట్టు తలలేని పుక్కిటి కథలలో జిక్కువడవొ*
*ఏనాడు మావిద్యలినుపసంఘమునందు చిలుము పట్టక ప్రకాశింపగలవొ!*
*తనువుదాచక సోమరితనము మాని*
*యెన్నడీమతంబులు బిచ్చమెత్తుకొనవొ*
*అట్టిశుభవేళకై కొంగుబట్టినిలచి*

నలిగివాపోవుచున్నది నామనస్సు॥... అని జాషువా కోరిన, ఆయన ఎదురు చూసిన శుభవేళ, త్వరితముగా రావాలని, ఆయన మనసారా కాంక్షించిన సమసమాజం భరతభూమిపై నిలవాలని, ప్రజలలో... హేతువును అన్వేషించి తమతమ అస్తిత్వాలకి ఓ పరమార్థం కల్పించుకోవాలనే కాంక్ష రావాలన్న ఆయన కోరిక సఫలమవ్వాలని మనసారా ఆశిద్దాం.

*( జాషువా శతజయంతి సందర్భంగా "విశాలాంధ్ర"లో 20.10.94న ప్రచురితమైన వ్యాసం)*

**జి.ధర్మారావు,**
**ఎన్.బి. 32.**

# చలం సాహిత్యం

చలం అంటే చలనం కొందరికి; మరికొందరికి చంచలత్వం.... చలించే, జ్వలించే సామాజిక చైతన్యంగా చలాన్ని అభివర్ణించిన వారూ ఉన్నారు, "శాస్త్రీయ దృష్టిలేని 'పెటి టూర్జువా' రచయిత"గా అభిశంసించినవారూ ఉన్నారు. తెలుగు సాహిత్యరంగంలో చలం నాటినుండి నేటివరకు వివాదాస్పద రచయితగానే మిగిలిపోయాడు.

గుడిపాటి వెంకటచలం, మద్రాసు నగరంలో మే, 19, 1894 లో సదాచార కుటుంబంలో జన్మించాడు... సనాతన ఆచారాలను, మరింత బలంగా నిరసించటానికి, వ్యతిరేకించటానికి కాబోలు! 1920లో చలం రచయితగా రూపుదిద్దుకొనేటప్పటికి, అతనిపై అనేక మంది రచయితల ప్రభావం ఉంది. కందుకూరి వీరేశలింగం పంతులు, రఘుపతి వెంకటరత్నంనాయుడు, రవీంద్రనాథ్ ఠాగూర్, ఫ్రెంచి కథారచయిత మొపాసా ఆంగ్లనవలాకారుడు సోమర్‌సెట్‌మామ్, ఆంగ్ల నాటక కర్త బెర్నార్డ్‌షా ఈ సందర్భంలో ప్రత్యేకంగా ప్రస్తావించదగినవారు.

1921 నుండి చలం తెలుగు నవలా సాహిత్యరంగంలో కనపడతాడు. ఆ తరువాత షుమారు 3దశాబ్దాల పాటు చలం కలం విరామ మెరుగక సమరం సాగించింది. "శశిరేఖ", "వివాహం", "మైదానం", "బ్రాహ్మణీకం", "అరుణ", "దైవమిచ్చిన భార్య," "అమీనా", "జీవితాదర్శం" చలం రచించిన నవలలు. పైన పేర్కొన్న నవలలే కాకుండా చలం 97 కథలను, 38 నాటికలను, 7 నాటకాలను, ఇంకా "చలం ఉత్తరాలు", "మ్యూజింగ్స్", "ఉమర్‌ఖయ్యాం రుబాయతులు'', "గీతాంజలి" (ఠాగూర్ గీతాంజలి అనువాదం), "బిడ్డల శిక్షణ," "శ్రీభగవద్గీత", "శ్రీరమణస్థాన్" వంటి అనేక ఇతర రచనలను పాఠకులకు అందించాడు. చలం పుస్తకాలు ఉర్దూ, పంజాబీ, గుజరాతీ, మరాఠీ, కన్నడం, తమిళంలో కి ఆయన జీవితకాలంలోనే అనువదింపబడ్డాయి. అందుకే ఆసేతుహిమాచలానికి చలం తెలుసు అని తెలుగు పాఠకులు గర్వపడతారు.

చలం సాహిత్యోద్దేశం ఏమిటి? స్త్రీ, పురుషులు, సహజంగా గౌరవంగా ప్రేమించుకొని, పెళ్ళిచేసుకొని సుఖపడే సామాజిక వ్యవస్థా రచనకు తోడ్పడాలన్నదే చలం సాహిత్యోద్దేశం అని "చలం నవలలు - సామాజిక చైతన్యం" అనే అంశంపై పరిశోధన చేసిన శ్రీ వెన్నవరం ఈదారెడ్డి గారి అభిప్రాయం. "నారచనల సంఘటనలకి అబలల ఆర్తి ఆధారం... ఏవో జరిగిన అన్యాయాలు విని నా హృదయం నుండి నేను రాసినది దొంగ నీతిపరుల్లో చలనం పుట్టించటం వల్ల నాకు ప్రోత్సాహం వచ్చింది". అంటూ చలం తన మనసులోని మాటను వ్యక్తీ కరించాడు.

చలం సాహిత్యానికి కేంద్ర బిందువు 'స్త్రీ'. స్త్రీకి కావల్సిన స్వేచ్ఛ తాను పోరాడి గెలుచుకోవలిసిందేకాని, ఎవరో ఇచ్చేది కాదని చలం నమ్మకం. పురుషుణ్ణి స్వార్థపరుడైన నియంతగా చూసిన చలం, పురుష జాతి ఆధిపత్యం నుంచి స్త్రీ జాతి విముక్తి కొరకు కలం పట్టాడు. అందుకే అతని రచనలలో అంతులేని అలజడి, తిరుగుబాటు తత్వం. ప్రస్తుత వ్యవస్థలో, స్త్రీ వ్యక్తిత్వం కోల్పోయిన వ్యక్తి అని, ఆ వ్యక్తిత్వం పునరుద్ధరింపబడాలంటే తనకు స్వేచ్ఛ - శరీర, హృదయ, జ్ఞాన స్థాయిలలో - కావాలని, బ్రతిమాలాడటంద్వారా, బామాలటంద్వారా స్త్రీలకు స్వేచ్ఛలభించదని, తిరుగుబాటే స్వేచ్ఛకు బాటని చలం విశ్వసించాడు. స్త్రీలలో రాజీతత్వానికి, ఓటమి మనస్తత్వానికి ప్రధాన కారణం లోపభూయిష్టమైన ప్రస్తుత వివాహవ్యవస్థగా చలం భావించాడు. "వివాహం వొద్దన్న వాళ్ళకి బలవంతంగా కట్టకూడదని వివాహం అయినంత మాత్రాన సర్వం నీతిగా తలవడము, కానంత మాత్రాన అవినీతి అనడము మూర్ఖమని నావాదన" అని చలం

*పసుపు వ్రాయుచున్న ముసుగు బెట్టుచునున్న మారుబల్కలేని మందభాగ్య*
*ఖండపంచకమున కలికంబునకులేదు తలపవేల భావదాసురాల॥*

సామాజిక స్పృహతో, సంఘంలోని జాఢ్యాలను, అన్యాయాలను, మూఢమైన మత సంస్కృతిని బయల్పరచి వాటికి పరిష్కారం, వాటివెనుకహేతువులు అన్వేషించడమే జాషువా కవిత్వంలో స్పష్టమయిన హేతువాదధోరణి. పైనుదాహరించిన హేతువాద లక్షణముల సహాయంతో మన సమాజంలో ప్రతియింటా సద్విజ్ఞానము పాదుకోవాలని సూచించాడు.

విద్యమొక్క బాధ్యతను తెలియజేస్తూ.. దురాచారాలను ఖండించని విద్యావ్యవస్థను నిరసిస్తూ....విద్యమనిషిలోని అజ్ఞానాంధకారాన్ని పారద్రోలాలని క్రింది పద్యంలో ఎలుగెత్తినాడు.

*॥జనులం బీలిచి పిప్పి జేసెడు దురాచారంబులన్ గాలమ*
*ట్టని విద్యాబలమేల? విద్యయన మౌఢ్య వ్యాప్తి కింపైనభో*
*జనమా? మోసపు వ్రాతకోతలకు రక్షాబంధమా? యెందుకీ*
*మనుజత్వంబు నొసంగలేని చదువుల్ మైరేయపుం మైకముల్॥*

స్వచ్ఛమైన హేతువాదాన్ని తన కవితకు ప్రధానలక్షణంగా స్వీకరించిన జాషువా విశ్వమానవ సుభ్రాతృత్వ కాంక్ష, లోక కళ్యాణ పిపాస, ఆయన కృతుల రూపంలో ఎల్లపుడూ మన ముందే ఉంటాయి. సంఘంలో హీనంగా పరిగణింపబడుతున్న కులంలో జన్మించి, గుండెలను తినివేసేదారుణ అవమానాలకు గురియైన జాషువా సంఘం మీద తిరగబడకుండా.. కులమతాలు గీచిన గీతలెంత ఇరుకయినవో గుర్తించి, విశ్వమానవతకై, తనదైన పంథాలో సంఘాన్ని ప్రశ్నించడానికి ఉద్యుక్తుడయి హేతువాదాన్ని తన కవిత్వంలో ప్రదర్శించాడు.

**ముగింపు :**

*॥ఏనాడు మాకావ్య సృష్టికర్తల జిహ్వ, విశ్వసత్యము నాలపింపగలదో!*
*ఏనాడు మా జాతి దృష్టిమాంద్యమువాసి చుట్టుప్రక్కలదేరి చూడగలదో!*
*ఏనాడు మా బుఙ్ఞ లీ జుట్టు తలలేని పుక్కిటి కథలలో జిక్కువడవొ*
*ఏనాడు మావిద్యలినుపసంఘమునందు చిలుము పట్టక ప్రకాశింపగలవొ!*
*తనువుదాచక సోమరితనము మాని*
*యెన్నడీమతంబులు బిచ్చమెత్తుకొనవొ*
*అట్టిశుభవేళకై కొంగుబట్టినిలచి*

నలిగివాపోవుచున్నది నామనస్సు॥... అని జాషువా కోరిన, ఆయన ఎదురు చూసిన శుభవేళ, త్వరితముగా రావాలని, ఆయన మనసారా కాంక్షించిన సమసమాజం భరతభూమిపై నిలవాలని, ప్రజలలో... హేతువును అన్వేషించి తమతమ అస్తిత్వాలకి ఓ పరమార్థం కల్పించుకోవాలనే కాంక్ష రావాలన్న ఆయన కోరిక సఫలమవ్వాలని మనసారా ఆశిద్దాం.

*( జాషువా శతజయంతి సందర్భంగా "విశాలంధ్ర"లో 20.10.94న ప్రచురితమైన వ్యాసం)*

**జి.ధర్మారావు,**

ఎన్.బి. 32.

# చలం సాహిత్యం

చలం అంటే చలనం కొందరికి; మరికొందరికి చంచలత్వం.... చలించే, జ్వలించే సామాజిక చైతన్యంగా చలాన్ని అభివర్ణించిన వారూ ఉన్నారు, "శాస్త్రీయ దృష్టిలేని 'పెటి బూర్జువా' రచయిత"గా అభిశంసించినవారూ ఉన్నారు. తెలుగు సాహిత్యరంగంలో చలం నాటినుండి నేటివరకు వివాదాస్పద రచయితగానే మిగిలిపోయాడు.

గుడిపాటి వెంకటచలం, మద్రాసు నగరంలో మే, 19, 1894 లో సదాచార కుటుంబంలో జన్మించాడు... సనాతన ఆచారాలను, మరింత బలంగా నిరసించటానికి, వ్యతిరేకించటానికి కాబోలు! 1920లో చలం రచయితగా రూపుదిద్దుకొనేటప్పటికి, అతనిపై అనేక మంది రచయితల ప్రభావం ఉంది. కందుకూరి వీరేశలింగం పంతులు, రఘుపతి వెంకటరత్నంనాయుడు, రవీంద్రనాథ్ ఠాగూర్, ఫ్రెంచి కథారచయిత మొపాసా ఆంగ్లనవలాకారుడు సోమర్‌సెట్‌మామ్, ఆంగ్ల నాటక కర్త బెర్నార్డ్‌షా ఈ సందర్భంలో ప్రత్యేకంగా ప్రస్తావించదగినవారు.

1921 నుండి చలం తెలుగు నవలా సాహిత్యరంగంలో కనపడతాడు. ఆ తరువాత షుమారు 3దశాబ్దాల పాటు చలం కలం విరామ మెరుగక సమరం సాగించింది. "శశిరేఖ", "వివాహం", "మైదానం", "బ్రాహ్మణీకం", "అరుణ", "దైవమిచ్చిన భార్య," "అమీనా", "జీవితాదర్శం" చలం రచించిన నవలలు. పైన పేర్కొన్న నవలలే కాకుండా చలం 97 కథలను, 38 నాటికలను, 7 నాటకాలను, ఇంకా "చలం ఉత్తరాలు", "మ్యూజింగ్స్", "ఉమర్‌ఖయ్యాం రుబాయతులు' ', "గీతాంజలి" (ఠాగూర్ గీతాంజలి అనువాదం), "బిడ్డల శిక్షణ," "శ్రీభగవద్గీత", "శ్రీరమణస్థాన్" వంటి అనేక ఇతర రచనలను పాఠకులకు అందించాడు. చలం పుస్తకాలు ఉర్దూ, పంజాబీ, గుజరాతీ, మరాఠీ, కన్నడం, తమిళంలో కి ఆయన జీవితకాలంలోనే అనువదింపబడ్డాయి. అందుకే ఆసేతుహిమాచలానికి చలం తెలుసు అని తెలుగు పాఠకులు గర్వపడతారు.

చలం సాహిత్యోద్దేశం ఏమిటి? స్త్రీ, పురుషులు, సహజంగా గౌరవంగా ప్రేమించుకొని, పెళ్ళిచేసుకొని సుఖపడే సామాజిక వ్యవస్థా రచనకు తోడ్పడాలన్నదే చలం సాహిత్యోద్దేశం అని "చలం నవలలు - సామాజిక చైతన్యం" అనే అంశంపై పరిశోధన చేసిన శ్రీ వెన్నవరం ఈదారెడ్డి గారి అభిప్రాయం. "నారచనల సంఘటనలకి అబలల ఆర్తి ఆధారం... ఏవో జరిగిన అన్యాయాలు విని నా హృదయం నుండి నేను రాసినది దొంగ నీతిపరుల్లో చలనం పుట్టించటం వల్ల నాకు ప్రోత్సాహం వచ్చింది". అంటూ చలం తన మనసులోని మాటను వ్యక్తీ కరించాడు.

చలం సాహిత్యానికి కేంద్ర బిందువు 'స్త్రీ'. స్త్రీకి కావల్సిన స్వేచ్ఛ తాను పోరాడి గెలుచుకోవలిసిందేకాని, ఎవరో ఇచ్చేది కాదని చలం నమ్మకం. పురుషుణ్ణి స్వార్థపరుడైన నియంతగా చూసిన చలం, పురుష జాతి ఆధిపత్యం నుంచి స్త్రీ జాతి విముక్తి కొరకు కలం పట్టాడు. అందుకే అతని రచనలలో అంతులేని అలజడి, తిరుగుబాటు తత్వం. ప్రస్తుత వ్యవస్థలో, స్త్రీ వ్యక్తిత్వం కోల్పోయిన వ్యక్తి అని, ఆ వ్యక్తిత్వం పునరుద్ధరింపబడాలంటే తనకు స్వేచ్ఛ - శరీర, హృదయ, జ్ఞాన స్థాయిలలో - కావాలని, బ్రతిమాలాడటంద్వారా, బామాలటంద్వారా స్త్రీలకు స్వేచ్ఛలభించదని, తిరుగుబాటే స్వేచ్ఛకు బాటని చలం విశ్వసించాడు. స్త్రీలలో రాజీతత్వానికి, ఓటమి మనస్తత్వానికి ప్రధాన కారణం లోపభూయిష్టమైన ప్రస్తుత వివాహవ్యవస్థగా చలం భావించాడు. "వివాహం వొద్దన్న వాళ్ళకి బలవంతంగా కట్టకూడదని వివాహం అయినంత మాత్రాన సర్వం నీతిగా తలవడము, కానంత మాత్రాన అవినీతి అనడము మూర్ఖమని నావాదన" అని చలం

మ్యూజింగ్స్‌లో స్పష్టం చేసాడు. చలం వాంఛించే మార్పు ప్రసుత్త వివాహ వ్యవస్థలో ఉన్న అక్రమాలు, అన్యాయాలు పోవాలని మాత్రమే. అయితే పాఠకులు చలాన్ని తప్పుగానే అర్థంచేసుకొన్నారు. దానికి కొంత వరకు బాధ్యత చలానిదే అని నిస్సందేహంగా చెప్పవచ్చు ! స్త్రీ పరిస్థితుల తోడ్పాటుతో, కోర్కెలకు అనుగుణంగా తిరిగితే అనుభవించే పతనావస్థను చూపాడు. కాని స్త్రీ పతనాన్ని ఘాటుగా విమర్శించక ఆమె ప్రవర్తనను సమర్థిస్తూ రొమాంటిక్ స్ఫూర్తితో ముందుకు సాగాడు. స్త్రీలను అమ్మేవాళ్ళకు, కొనుక్కొనేవాళ్ళకు, వధువుల ఇష్టంలేకుండా పెళ్ళిళ్ళు చేసే పెద్దలకు జ్ఞానోదయం కల్గాలనే చలం తనకున్న సందేహాలతోనూ, తాను పోరాడిన భావాలతోను రచనలు సాగించాడు.

చలం భయంలేని వ్యక్తిత్వానికి ఒక చక్కటి ఉదాహరణ తాను చెప్పదలచుకొన్నది చాలా నిర్భయంగా చెప్పడం... అందుకే చలం అంటే చాలా మందికి అప్పటికీ, ఇప్పటికీ భయం. ఆయన హేతువాద దృక్పథంలేని ఆచారాలను ఎండకట్టాడు. కులబేధాలను కాలరాచాడు. వర్ణద్వేషాలు ఎప్పుడు ఏవిధంగా విజృంభిస్తాయో "బ్రాహ్మణీకం"లో గవళ్ళరామయ్య పాత్రద్వారా చూపించాడు. స్త్రీ పురుషులు తమ సహజప్రవృత్తుల్ని వివాహ వ్యవస్థలో అనుభవించడానికి అనుగణంగా వ్యవస్థలోని లోపాలను సవరించుకోవాలనే హెచ్చరిక చేయడానికే 'అరుణ' అనే నవలను వ్రాసాడు. అయితే మనం ముఖ్యంగా గమనించదగిన విషయం ఒకటుంది. చలం నవలలో నాయికలు, - అరుణ, సుందరమ్మ, రాజేశ్వరి, పద్మావతి - సామాజిక అవగాహన లేనివారు. బహుశ ఈ కారణం వలనే కాబోలు వ్యవస్థను భగ్నం చేయడానికి చేసిన ప్రయత్నంలో చలం బలంగాను, ప్రత్యమ్నాయ మార్గం చూపటంలో అత్యంత పేలవంగాను కన్పడతాడు. రొమాంటిక్ అంశాలే వ్యక్తిత్వాన్ని శాసిస్తున్నట్లు కన్పడతాయి.

చలం రచనలో టెక్నిక్ గురించి ప్రస్తావించవలసివచ్చినపుడు ఒక్క విషయం తప్పక చెప్పాలి. చైతన్య స్రవంతి (Stream of consciousness) అనే సాహిత్యధోరణిని చలం "అమీనా" అనే నవలలో 1942లోనే ఆవిష్కరించాడు. అందువల్ల ఈ ధోరణికి తెలుగుసాహిత్యంలో ఆద్యుడు చలం.

చలం నిర్భీతి వ్యక్తులను, వ్యవస్థను నిలదీయటంలోనే కాదు దేవుళ్ల మీద సైతం ధ్వజమెత్తడంలో కూడా కనిపిస్తుంది. "సీత అగ్ని ప్రవేశం" అనే నాటికలో సీత రామునితో పల్కిన పల్కులు ఈ సందర్భంలో ప్రస్తావించదగినవి : "శ్రీరామా, ప్రజాభిప్రాయమంటే అంతగౌరవమా నీకు? మీ తండ్రి నిన్ను అడవులికి పొమ్మంటే వొద్దని ప్రజలందరు ఏకగ్రీవంగా ప్రార్థిస్తే ప్రజల కోర్కెను మన్నించావా? అంతకన్నా పితృవాక్య పరిపాలనం అధికమన్నావు. ఇప్పుడు ప్రజలు నోరెత్తకముందే భార్యను పరిత్యజిస్తున్నావు... నీవు ధర్మాన్ని జరిపేయంత్రం. నేను పిల్లల్ని కనేయంత్రం. నీవు నన్ను త్యజించడం కాదు. నీవంటి హృదయంలేని యంత్రాన్ని, వంచకుణ్ణి, ప్రమాణాన్ని భగ్నం చేసే నీచుణ్ణి! నిన్ను నేనే భర్తగా త్యజిస్తున్నాను." అలానే నరసింహావతారం అనేనాటికలో నరసింహుడు హిరణ్యకశిపుని వధించిన తర్వాత ప్రహ్లాదుడితో...' "నీ తండ్రి మాట వింటేనేంపోయింది? నీమాటవినకుండా నీ కొడుకు నిన్నెదిరిస్తే ఏం చేస్తావు? తండ్రి నెదిరించడటం గొప్ప ధర్మంలా మాట్లాడుతున్నావు... ఎటువంటివాడికి, ఎటువంటి కొడుకువురా!" అంటూ నరసింహునితో ప్రహ్లాదుడికి చురకలు వేయిస్తాడు...

మరో దేశంలోనో, మరో కాలంలోనో, అయితే చలం వ్రాసింది దైవదూషణ (blasphemy) (అయ్యేదేమో!) అనుకొనే వారుకూడా మనలో లేకపోలేదు.

చలం రచనలలో తప్పక ప్రస్తావించదగిన వాటిలో ఒకటి 'యోగ్యతాపత్రం'. "వినితట్టుకోగల చావ ఉంటే ఈ పుస్తకం తెరవండి" అంటూ సవాలు చేస్తూ శ్రీ శ్రీ మహాప్రస్థానానికి ముందు మాటను ముగించాడు చలం. చలం దృష్టిలో మనది వృద్ధ ప్రపంచం, వ్యర్థ ప్రపంచం.. దీనికికావలసిందల్లా ఒక్కటే "షాక్ ట్రీట్‌మెంట్". అందుకే ఏ విషయాన్నైనా సులభంగా... సూటిగా చెప్పెయ్యమంటాడు. "కవిత్వంలోను, జీవితంలోను economy of words and thooughts లేకపోవడం దేశభక్తికన్నా నీచమైన పాపంగానే" ఎంచాడు చలం. "తనకీ ప్రపంచానికీ సామరస్యం కుదిరిందాకా కవిచేసే

అంతర్, బహిర్యుద్ధారావమే కవిత్వమంటూ" నిర్వచించిన చలం కవిత్వ లక్షణాన్ని కూడా నిర్ణయించాడు. చలం దృష్టిలో సమాజంలో రెండు వర్గాలు "దేవుడు, అధికారాలు, పాతర్లు, సౌఖ్యాలు, నీతులు, స్వర్గం, మర్యాదలు మూట కట్టుకొని కులికేవారు... బాధ, మరణం, దరిద్రం, అవిశ్వాసం, అశాంతి" ఇవన్నీ అర్థంగాక గట్టిగా సృష్టినే ప్రశ్నిస్తున్నవాళ్ళు. ఇందులో చలం ఎవరివైపో అందరికీ తెలుసు. "కుక్కపిల్లని, ముఖ్యంగా తల్లి చచ్చిన దిక్కులేని గజ్జికుక్కపిల్లని పెంచండి" అని చలం అంటే అందులో పాషాణహృదయులకు తప్ప మిగతావారికి అర్థమ్యేది ఒక్కటే... సామాజిక స్పృహతో కూడిన ఆర్ద్రత.

మోహ మైదానాలలో పరుగులు తీసి అలసిపోయిన చలం చివరికి అరుణాచలంలో విశ్రాంతి తీసుకోవటం నిజంగా తెలుగు సాహిత్యానికి బాధాకరమైన విషయం. మే 4, 1979న మరణించిన చలం గురించి "చలం తనకే తాను పూర్తిగా అంత చిక్కని తపన, తృష్ణ, వాంఛ, భావం, అభిప్రాయం వగైరాల మిశ్రమం" అని శ్రీ కె.వి. రమణారెడ్డి వ్యాఖ్యానించారు. బహుశ చలనం చంచలత్వం రెండూ చలం వ్యక్తిత్వ విలక్షణతలేమో! అందుకే చలాన్ని అర్థం చేసుకోవాలంటే ఇతరుల సులోచనాల ద్వారా కాకుండా ప్రతి ఒక్కరు తమ ఆలోచనలను నమ్ముకొని నిర్ణయాలకు రావటం సబబు అన్పిస్తుంది.

- శ్రీ.కె.వి విజయబాబు
రాజనీతి శాస్త్ర అధ్యాపకులు

---

## అంకెలు చేరితే మారే అర్థాలు

డి.ఎస్. ప్రతాప్
డి.ఇ.హెచ్.41

1. ఫస్ట్ వాటర్ (First Water)

అత్యున్నత నాణ్యం కలిగిన పగడాలు, ముత్యాలను ఫస్ట్‌వాటర్ క్వాలిటీకి చెందిన వంటారు.

2. సెకండ్ నేచర్ (Second Nature)

పుట్టుకతో వచ్చిన లక్షణం అనిపించేంతగా అలవాటు చేసుకొన్న లేదా తెచ్చిపెట్టుకున్న ప్రవర్తన.

3. థర్డ్ వరల్డ్ (Thirld World)

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రాంతాలలోని వర్ధమాన దేశాలను తృతీయ ప్రపంచ దేశాలు అంటారు.

4. ఫోర్త్ ఎస్టేట్ (Fourth Estate)

పత్రికలను, జర్నలిజం వృత్తిని, జర్నలిస్టులను ఫోర్త్ ఎస్టేట్ గా వ్యవహరిస్తారు.

5. ఫిఫ్త్ కాలమ్ (Fifth Column)

ఒక దేశంలో కాని సంస్థలోగాని, ఆదేశానికి సంస్థకు వ్యతిరేకంగా రహస్యంగా పనిచేసే శక్తులు.

6. సిక్స్త్ సెన్స్ (Sixth Sense)

పంచేంద్రియాలకు అదనంగా ఉండే సునిసితమైన గ్రహణ శక్తి .

7. సెవెంత్ హెవెన్(Seventh Heaven)

అవధుల్లేని ఆనందం, సంతృప్తి కలిగిన స్థితి.

8. ఎయిత్ వో ( 8- Vo) పుస్తకంలోని పేజీసైజుకు ఒక కొలమానం.

9. నైన్ ఐరన్(Nine Iron)

గోల్ఫ్ ఆటలో క్లబ్ చివరన వంపు తిరిగిన ఐరన్ హెడ్ ఉంటుంది. దీని వంపు మరి ఎక్కువగా ఉన్నందువల్ల దీన్ని నైన్ ఐరన్ అంటారు.

10. టెన్ కమాండ్‌మెంట్స్(Ten Commandments)

సినాయ్ పర్వతం మీద హెబ్రూ నాయకుడు మోజెస్ కు దేవుడు ఇచ్చిన పది ఆదేశాలు. వీటిని డెకలాగ్ అనికూడా అంటారు.

# తెలుగువారి ఇంటిపేర్లు

## (స్వీయ సిద్ధాంత వ్యాసాన్ని అనుసరించి)

భాషా విజ్ఞాన శాస్త్ర శాఖలలో నామవిజ్ఞానశాఖ (ONOMASTICS) ఒకటి. ఈ శాఖ పేర్లను గురించి తత్సంబంధమైన విజ్ఞానాన్ని గురించి చర్చిస్తుంది. ఇందులో ప్రధానంగా స్థలాలపేర్లు, ఊర్లపేర్లు, వీధులపేర్లు ఇంటిపేర్లు, గోత్రాల పేర్లు మొ॥ అంశాలు పరిశోధనా విషయాలు అవుతాయి.

పేర్లనుగురించి శాస్త్రీయ అధ్యయనం చేయడం అంత తేలికయిన విషయంకాదు. పేర్లపుట్టుక, ఉనికి, వ్యాప్తి, విస్తరణలు శోధించాలంటే శాస్త్రీయ దృక్పథంతో పాటు, భౌతికవాదదృష్టి, సాంస్కృతిక,చారిత్రక ఇతర సామాజిక, మానవశరీర శాస్త్రాల (Social and Physical Anthropology) నైపథ్యం తెలిసి ఉండాలి. ఈ దృక్పథంతో తెలుగువారి ఇంటిపేర్లపుట్టుపూర్వోత్తరాలు తెలుసుకొందాం.

కుటుంబనామానికి పర్యాయపదంగా ఇంటి పేరును వాడుతున్నాం. ఇంటిపేర్లు వేరువేరు పరిస్థితులమధ్య కుదురుకొనడం వలన వాటికి ఇదమిద్ధమైన నిర్వచనం ఇవ్వడం కష్టం. దీనిని యస్. ఆర్. రంగనాథన్ గారు "It is a word or word group normally inherited by a person as denoting the name of the family. It consists of proper noun(s). It is also denoted by the terms surname, and last name." అని నిర్వచించారు. పైనిర్వచనము ద్వారా వ్యక్తి పేరుకు ముందుండేది ఇంటి పేరని, ఇది వంశపారంపర్యంగా వచ్చినది లేదా వ్యక్తి నామంతో కూడుకున్నదని తెలుస్తున్నది. "సామాజిక, సాంస్కృతిక అంశాలలో మార్పులు రానంతకాలం ఒక కుటుంబం నుండీ మరొక కుటుంబాన్ని ఒక రక్త సంబంధంలోని వివిధ కుటుంబాలను గుర్తించడానికి వీలైనది ఇంటిపేరు"[1] అని మరో విధంగా దీనిని నిర్వచించవచ్చు.

ఇంటిపేర్ల అవసరం "గుర్తింపు'- అనే అంశంతో మొదలవుతుంది. ఒక వ్యక్తిని గుర్తించడానికి పేరెంత అవసరమో ఒకే పేరుగల ఇద్దరు వ్యక్తులను గుర్తించడానికి ఇంటిపేరు కూడా అంతే అవసరం. సమాజంలో ఇది సార్వదేశిక లక్షణంగా కనిపిస్తున్నది. ఇంటిపేర్ల అవసరాన్ని గురించి చెపుతూ "వ్యక్తి నుండి వ్యక్తిని, కుటుంబం నుండి కుటుంబాన్ని వేరుచేసి చూడడానికి అవసరమైనదే యింటిపేరు.'[2] - అని డా॥ చిలుకూరి నారాయణరావు గారు వివరించారు. గణవ్యవస్థలో వ్యక్తులకు తల్లిదండ్రులు పెట్టేపేరే సరిపోతూ ఉండేది. పరిణామక్రమంలో గణవిస్తరణ పరిష్కారం కోసం ఏదో ఒక పేరు వ్యక్తి పేరుకు ముందు చేర్చవలసివచ్చింది. ఈ దశలో ఇంటిపేర్లతో అవసపరం వచ్చి ఉంటుందని డా॥ డి.డి. కోశాంబిగారి అభిప్రాయం.[3]

ఇంటిపేర్ల పుట్టుకను గురించి, అవికుదురకున్న కాలాన్ని గురించి నిశ్చితమైన నిర్ణయాలను చేయలేము. క్రీస్తు పూర్వం 3000 సంవత్సరాల క్రితం నుంచే ఇంటిపేర్ల సంప్రదాయం ఉందనీ, వీటికి వేదప్రామాణికం కూడా కలదని డా॥చిలుకూరి వారు వివరించారు.[4] తెలుగువారి ఇంటిపేర్ల గుర్తింపు క్రీ.శ మొదటి శతాబ్దంనుంచే ప్రారంభమైంది. శాతవాహనుల కాలం నాటి నుంచే తెలుగువారి ఇంటిపేర్ల ఉనికిని గుర్తించవచ్చు. ఈ కాలంలో రాజులు తమ తల్లుల పేర్ల తో గుర్తింపు పొందిన సంప్రదాయం ఉన్నదన్నది స్పష్టం. ఉదా॥ గౌతమీ పుత్రశాతకర్ణి (క్రీ.శ.62-86). వాసిష్ఠీ పుత్ర పులోమావి (క్రీ.శ86-114) మొ॥వి.[5]

ఇంటిపేర్లు అనేక విధాలుగా గుర్తింపును పొందుతాయి. అవి గ్రామనామాలు (అద్దంకి, ఆదోని, కుందుర్తి, గుడివాడ, గుంటూరు, వ్యక్తినామాలు (నరహరి, జగన్నాథం, పుల్లసాని, కన్నసాని); వస్తునామాలు (లక్కాకుల, కత్తి, కటారు); వృత్తినామాలు (షరాబు, గడేకారి-గోడలు-కట్టేవారు-, బత్తుని-కంసాలి, వడ్రంగి, కమ్మరి-); జంతునామాలు (ఎద్దుల, పిల్లి, మేకల, గొర్రెల, కుక్కల, నక్కల, గుఱ్ఱం); సస్యనామాలు (గోంగూర, తోటకూర, పుల్లకూర,); వృక్షనామాలు (పోకల యీదుల ఈతచెట్టు-కానాల-కానుగచెట్టు-మఱ్ఱి); వ్యక్తి స్వరూప నామాలు (బోడి, బొడ్డు, బొజ్జ, ముక్కు, పొట్టి); వ్యక్తి స్వభావనామాలు (సాధు, శీలం, గంటు); కులనామాలు (గాండ్ల-గౌండ్ల- జంగాల, మేదరి, ఒడ్డె) మొదలైన వ్యవస్థలను తెలిపేవిధంగా ఉంటాయి. తెలుగువారి ఇంటిపేర్లలో ఈ అంశాలు పౌనఃపున్యం ఎక్కువ.

ఇంటి పేర్ల ద్వారా అనేక సామాజిక సాంస్కృతిక అంశాలను కూడా చెప్పవచ్చు. ప్రజల సంస్కృతికి, జీవన విధానానికి పేర్లు పట్టుకొమ్మలు. అర్థం, వ్యుత్పత్తి వివరణ, విశ్లేషణ, రీత్యా వివిధరకాల ఇంటిపేర్లు ప్రజల ఆచారవ్యవహారాలకు, అద్దం పడతాయి. అందుకే ఇంటిపేర్ల పరిశోధన ఒక ప్రాంత ప్రజల సాంస్కృతిక, సాంఘిక చరిత్రను వ్రాయడానికి దోహదపడుతుంది.

ఇంటిపేర్లలోని గ్రామనామాల ద్వారా వలస విధానాన్ని తెలుసుకోవచ్చు. జనసంచార జీవనం, వలస ప్రాంతాలపై దాని ప్రభావం, భిన్న భాషల, సంస్కృతుల సంసర్గం మొ॥ అంశాలు వీటి ద్వారా తెలుస్తాయి. వలస వ్యవస్థలో కులవృత్తుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కుమ్మరి,మంగలి, బ్రాహ్మణ, చాకలి, కంసాలి మొ॥ కులాలలోని ఇంటిపేర్లలో దాదాపు 80 శాతం గ్రామనామాలే ఉంటాయి.

ఇంటిపేర్లలోని వ్యక్తి నామాల ద్వారా వ్యక్తుల నామకరణ విధానం, ఆ నైపథ్యంలో వ్యక్తుల తాత్త్విక దృక్పథం, ఆయావ్యక్తుల వంశ చరిత్రలు తెలుసు కోవచ్చు. అలాగే వస్తు, జంతు, వృక్ష నామాల ద్వారా ఆయాకుటుంబాల జీవనం, పోషణం, ప్రకృతి ఆరాధన మొ॥ అంశాలు తెలుసుకోవచ్చు.

ఒక ప్రాంతంలో ఉండే ప్రజలనమ్మకాలు ఆ ప్రాంతంలో ఉండే ఇంటిపేర్లలో కూడా కనిపి స్తాయి. మొదట నమ్మకంతో ఒక ఆచారాన్ని పాటించడం, తర్వాత దాన్నే సంప్రదాయంగా మార్చుకోవడం, చివరకు అది ఇంటిపేరుగా స్థిరత్వాన్ని పొందడం కేవలం యాదృచ్ఛికంగా జరిగే అంశం కాదు. ఉదా॥ ఎర్రముద్ద, శకునాల, సగినాల, కందూరు (పేర్లకు చేసే ఒక భక్తి కార్యం - కందూరు చేయడం), పిడతల, అంబటి, ఊరిమిండి, (పచ్చడి), గంజి,చల్లా.

అలాగే ఒక ప్రాంతంలో ప్రజల ఆహారపుటలవాట్లు ఆ ప్రాంతంలో పండే పంటలపై ఆధారపడి ఉంటాయి. పంటల పేర్లు ఇంటిపేర్లుగా స్థిరత్వాన్ని పొందడం ద్వారా ఆ పంటకి, ఆ ఇంటికి, ఇంటివంటకి దగ్గర సంబంధం ఉంటుంది. ఉదా॥ వరిగంజి, కొర్రల, సజ్జా, జొన్నకూటి , నూకల మొ॥.

కొన్ని ఇంటిపేర్లు చాలా తమాషాగా, విచిత్రంగా ఉంటాయి. అవి వినేవాళ్ళకి నవ్వును తెప్పిస్తాయి. ఇటువంటి ఇంటిపేర్లు ప్రధానంగా వ్యక్తుల స్వరూప, స్వభావాలను తెలియజేసేవిగా ఉండటం గమనార్హం. ఇవి సాధారణంగా మారుపేరుల నుండి వచ్చి ఉంటాయి.

ఉదా॥ గంటు (ప్రతిదాన్ని వ్యతిరేకించడం), చందాల (చందాలను వసూలు చేసే ప్రవృత్తి), అవసరాల (సందర్భాను సారంగా ప్రవర్తించే వాళ్ళు), డప్పాల(అయిందానికి, కానిదానికి గొప్పలు చెప్పుకో వడం), నరాల (పట్టువదలని ప్రవృత్తి), అడిపె (ప్రతిదానికి వంతులు పెట్టేవాడు) ఉక్కిట్టం (దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిం చేవారు), నక్క (మోసపు ప్రవృత్తి).

కాలానుగుణంగా పై కుటుంబాలలో పెను మార్పులు వచ్చినా, వారి వంశమౌలిక ప్రవృత్తిని అర్థం చేసుకోవడానికి ఈ అంశాలు తార్కాణాలు అనడం నిస్సందేహం.

ఈ విధంగా ఇంటిపేర్ల ద్వారా మానవసమాజాన్ని, దాని మౌలిక సంస్కృతినీ వర్ణనాత్మకంగా నిక్షిప్తం చేయవచ్చు. ఈ విధమైన పరిశోధన జరుగని నాడు జాతి ఉజ్జ్వల సంస్కృతి చరిత్రలో కనుమరుగవుతుంది. భావి పరిశోధకులు ఈ భారం మోయవలసి ఉంది.

పాదసూచికలు :

1. పాకాల ఇంటిపేర్లు, గోత్రాలు - భాషా సామాజిక పరిశీలన; కే.సిద్ధారెడ్డి, 4వ పుట
2. ఇంటిపేరు; డా॥చిలుకూరి నారాయణరావు, "భారతి", ఏప్రియల్ 1945,373 వ పుట
3. ప్రాచీన భారత దేశ చరిత్ర- డి.డి. కోశాంబి పరిచయం; డా॥ కె. బాలగోపాల్, 16వ పుట.
4. ఇంటిపేరు; డా॥ చిలుకూరి నారాయణరావు, "భారతి", ఏప్రియల్ 1945, 373వ పుట.
5. ఆంధ్రదేశ చరిత్ర - సంస్కృతి ; పి. శ్రీరామశర్మ, 26,27,28 పుటలు.

డాక్టర్. వి.గోపాలరెడ్డి
ఆంధ్రశాఖ

# ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకో

(జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) ప్రాంతీయ కార్యాలయం - హైదరాబాదు వారు నాగార్జున విశ్వ విద్యాలయంలో 29-11-94 నుండి 2-12-94 వరకు "యూనివర్సిటీస్ టాక్ ఎయిడ్స్" (UNIVERSITIES TALK AIDS) అనే అంశంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వ్రాసినది ఈ వ్యాసం)

0. ఈ విశాల విశ్వంలో వింతలు - విశేషాలు ఎన్నో. ఇవి ఎన్నో రకాలు. వీటిలో మానవజాతిని పట్టి పీడిస్తున్న అనేక వ్యాధుల్ని కూడా పేర్కొనవచ్చు. ఒకప్పుడు మశూచి, కలరా, క్షయ, కుష్టు, ప్లేగు, కేన్సర్ వంటివి మందు ల్లేని తీవ్ర వ్యాధులుగా గుర్తింప బడ్డాయి. మశూచికి సరైన మందు వాక్సిన్ రూపంలో రావడానికి సుమారు 200 సంవత్సరాల పట్టిందంటే ఆశ్చర్యం పడక తప్పదు. వీటిలో ప్లేగు, కలరా వంటి కొన్ని అంటువ్యాధులు మానవ సమాజాన్ని భయకంపితం చేశాయి. అంతేకాక ఆ వ్యాధులు విచ్చలవిడిగ విస్తరించి నందు వల్ల అపార జన నష్టాన్ని కలిగించాయి. వైద్యరంగంలోని ఎందరో మహనీయుల విశేష కృషి ఫలితంగా పైని పేర్కొన్న వ్యాధులకు మందులు వచ్చాయి. ప్రపంచ మానవాళి సుఖ సంతోషాలతో వర్థిల్లుతోంది. ఇలాంటి దశలో విశ్వ మానవాళి మనుగడకు పెనుసవాలుగా రూపొందిందో ఆకారం. వైద్యరంగాన్నెవెక్కిరించే స్థాయిలో మానవ జాతిని సమూలంగా నశింప చేసే దశలో ముందుకు దూసుకు వస్తోంది. "ఎయిడ్స్" వ్యాధి. దీని పూర్వాపరాల్ని పరిశీలిద్దాం.

## 1. ఎయిడ్స్ అంటే ?

ఎయిడ్స్ (AIDS) అంటే ఎక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోమ్ (స్వాభావికంగా శరీరంలో ఉన్న వ్యాధినిరోధక శక్తిని క్షీణింపచేసేరోగలక్షణం) ఎయిడ్స్ అనేది ఒక రకమైన వైరస్ వల్ల వచ్చే వ్యాధి. మనకు హాని కలిగించే అనేక క్రిమి, కీటకాలను మనం చూడగలం. కాని మనకంటికి గోచరించని అనేక సూక్ష్మజీవులు నేల, నీరు, గాలి వంటి వాటిలో సర్వత్ర వ్యాపించే ఉన్నాయి. సూక్ష్మ దర్శినిలో మాత్రమే కంటికి కనిపించే బాక్టీరియా, వైరస్, ప్రాటోజోవా మొదలైన పెక్కు రకాల సూక్ష్మ జీవులున్నాయి. ఒక్కొక్క రకం సూక్ష్మ జీవి ఒక్కొక్క రకం వ్యాధిని కలిగిస్తుంటే వీటిలో హెచ్.ఐ.వి అనే రకం సూక్ష్మజీవి ఎయిడ్స్ వ్యాధికి కారణమౌతుంది. ఈ సూక్ష్మజీవుల్నే ఎయిడ్స్ వైరస్ అని కూడా అంటారు.

## 2. హెచ్.ఐ.వి. అంటే

హ్యూమన్ ఇమ్యూనో వైరస్. (మానవ రోగనిరోధక శక్తిని హరింపచేసేది) మనకు వచ్చే అనేక వ్యాధులకు మందుల్ని వాడుతుంటాము. కాని కొన్నింటికి మందులు వాడ కున్నప్పటికీ, కొన్ని చిన్న చిన్న అనారోగ్యాలు తరచుగా తగ్గుతుంటాయి. మన శరీరంలో రోగనిరోధకశక్తి ఈ తగ్గుదలకు కారణం. కాని హెచ్.ఐ.వి అలాకాదు. ఈ సూక్ష్మజీవి మానవశరీరంలోకి ప్రవేశించగానే ఆ వ్యక్తిలో ఉన్న "రోగనిరోధక శక్తిని" పూర్తిగా నశింప చేస్తుంది. దీని వల్ల అవ్యక్తి కోలుకోలేక తీవ్ర అస్వస్థతకు గురై మరణిస్తాడు. ఇదే ఎయిడ్స్ వ్యాధి. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు 45 సంవత్సరాలుపై బడిన వారిలో కనిపిస్తే ఏడాదిన్నర కాలంలో మృత్యువాతబడే అవకాశాలు ఎక్కువ. వీరిలో రోగనిరోధక శక్తి ఉన్నప్పటికి వైరస్ ప్రభావంలో అది పతనమౌతుంది. ఈ వ్యాధివల్ల బాలలే అధికశాతం మరణిస్తున్నారు.

## 3. హెచ్.ఐ.వి మన శరీరంలో పనిచేసే విధానం

మన శరీరంలో అనేక ద్రవాలున్నాయి. రక్తనాళాల్లో రక్తం, నోటిలో లాలాజలం వంటివి కొన్ని ద్రవాలు. ఈ ద్రవాలన్నింటిలోనూ 'టి.హెల్పర్' అనే కణాలున్నాయి. అంతేకాకుండ పురుషుని వీర్యం (SEMEN) లో, స్త్రీ జననాంగపుద్రవాల్లో (VAGINAL SECRETIONS) టి. హెల్పర్ కణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలే మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్.ఐ.వి) మన శరీరంలో ప్రవేశించగానే ఈ టి.హెల్పర్ కణాలనే ముందుగా దెబ్బతీస్తాయి. దీని వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి సమూలంగా క్షీణిస్తుంది. జీవకణాల్లోని జన్యు పదార్థాన్ని (GENETIC MATERIAL) శాశ్వతంగా నశింప చేయటంతో ఆ వ్యక్తి శక్తి హీనుడౌతాడు. మనిషిలో ద్రవాలు ఉన్నచోటల్లా హెచ్.ఐ.వి తన తీవ్ర ప్రతాపాన్ని చూపుతుంది. ఇందువల్ల ఒకరి శరీరంలో ఉన్న ద్రవాలు మరొకరి శరీరంలో ప్రవేశించడాన్ని అరికట్టాలి. ఈ విధంగా మాత్రమే ఈ హె.చ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధిని అదుపుచేయవచ్చు.

## 4. ఎయిడ్స్/హెచ్.ఐ.వి. సంక్రమించే విధానం

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుని గుర్తించడం చాలా కష్టం. ఎయిడ్స్ రోగులు తమ వ్యాధిని వెల్లడిచేయరు. వ్యాధి ప్రారంభదశలో రోగిసైతం దానిని గుర్తించడం కష్టం. ఎయిడ్స్ వైరస్ శరీరంలో ప్రవేశించి చాలాకాలం నిద్రాణ స్థితిలో ఉంటుంది. కాని ఈ కాలంలో వైరస్ కొన్నికోట్ల భాగాలుగా రూపాంతరాలు చెంది శరీరంలోని అన్నిద్రవాలను ఆక్రమిస్తుంది. ఆ పిదప ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు బహిర్గతమవుతాయి. ఇది మనిషి జీవితాల్లోకి నిశ్శబ్దంగా ప్రవేశించి అనూహ్యమైన తీవ్ర పరిణామాన్ని కలిగించే వ్యాధి. ఇదొక సుఖవ్యాధి. కాబట్టే దాన్ని సెక్సువల్లీట్రాన్స్మిటెడ్ డిసీజ్ (STD) అని గుర్తించారు. ఈ వ్యాధి అనేక విధాలుగా సంక్రమించవచ్చు.

1. అపరిచితులైన వ్యక్తులతో/వేశ్యలతో సంపర్కాలవల్ల 2. రక్తంమార్పిడి వల్ల, 3. ఇంజక్షన్లు చేసేటప్పుడు ఉపయోగించే సూదులు, సిరంజ్‌లవల్ల, 4. మాదకద్రవ్యాలకు బానిసలైన వ్యక్తుల వల్ల, 5. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తురాలైన తల్లినుండి బిడ్డకు, 6. పచ్చబొట్టు, చెవులకు రంధ్రాలు చేయించేటప్పుడు, 7. వృత్తిపరంగా దూరప్రయాణాలు చేస్తూ ఎక్కువకాలం ఇంటికి దూరంగా ఉండవలసివచ్చే నిగ్రహాన్ని పాటించలేని లారీలు, ట్రక్కులు డ్రయివర్ల వల్ల.

## 5. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు

ఎయిడ్స్ అనేది వ్యాధి పేరు. హెచ్.ఐ.వి. వైరస్ ఈ వ్యాధి కారకం. ఈ వైరస్ ప్రవేశించిన వెంటనే రోగలక్షణాలు బయల్పడవు. దీనికి కొన్ని సందర్భాలలో 3-5 సంవత్సరాల కాలం పట్టవచ్చు. వ్యాధి ముదిరి తీవ్ర దశకు చేరుకున్న రోగిలో సాధారణంగా ఈ లక్షణాలు కన్పించవచ్చు.

1. దగ్గుతో నెల లేదా అంతకంటే ఎక్కువకాలం బాధపడడం. (క్షయ అయినా) .2. బొబ్బలతో చర్మవ్యాధులు రావడం. 3. నోటిలో గొంతులో తెల్లని పొక్కులు కనిపించడం. 4. శరీరం బరువు ఊహించని విధంగా తగ్గడం.

5.అతిసారవ్యాధితో నెలకు పైగా ఇబ్బంది పడడం. 6. శరీరంలోని రసగ్రంధులు వాయడం. 7. నరాలు బలహీనపడడం. 8. మెదడువాపు వ్యాధి రావడం. 9. జ్ఞాపకశక్తి మందగించడం. 10. ఆలోచనా శక్తి మందగించడం. 11. నెలకు పైగా జ్వరంతో బాధపడడం. 12. న్యుమోనియా (ఊపిరితిత్తులవ్యాధి) తో బాధపడడం.

### 6. మందులేదు

ఈ వ్యాధికి ప్రపంచంలో ఇంతవరకు అందరికీ అందుబాటులో ఉండే నిర్దిష్టమైన మందు కనిపెట్టబడలేదు. రోగిలో ఈ వ్యాధి పెక్కు మార్పుల్ని పొందుతుండడంలో చేపట్టే నివారణ చర్యలన్నీ విఫలమవుతున్నాయి. కొందరు దీనికి మందును కనిపెట్టినట్టు ప్రకటించినా అవి ఇంతవరకు విపణి వీధిలో అందరికీ అందుబాటులో లేవు. మందులు ఉన్నాయని భావిద్దామనుకున్నా అవి యింకా ప్రయోగదశలోనే ఉన్నాయి.AZT, DD, వంటి మందులున్నాయని సరిపెట్టుకునేందు కైనా వాటి ధరలు అందుబాటులో లేవు. ఎజిడోథైమిడిన్ అనే క్యాప్సుల్ ఒక్కొక్కటి సుమారు రు. 3500/ అంలేకాక ఇవి వాడినందువల్ల రోగిలో ఇంతకు ముందులేని ఇతర వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ మందులు రోగి జీవన కాలాన్ని పెంచగలవేకాని మృత్యువాత నుండి తప్పించలేవు. కాబట్టి ఈ మందులు ఆశించిన ఫలితాన్నివ్వడంలేదు. ఈ వ్యాధికి సరైన మందును 'వాక్సిన్' రూపంలో రూపొందించేందుకు ప్రపంచ స్థాయిలో అనేక వైద్య బృందాలు అహర్నిశలు కృషి చేస్తున్నాయి. ఈ కృషి ఏ నాటికి ఫలించగలదో కాలమే నిర్ణయించాలి.

### 7. నివారణోపాయాలు

ఈ వ్యాధికి మందులేకున్నప్పటికీ నివారణ సాధ్యమే. దీని విస్తరణను అదుపుచేయడం ద్వారా ఎయిడ్స్ ప్రభావాన్ని నియంత్రించవచ్చు.

1. ముందుగా ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెరగాలి.

2. అపరిచితులు/వేశ్యలతోలైంగికసంబంధాలు పెట్టుకోరాదు. విచ్చలవిడి శృంగారం పతనానికి శ్రీకారమని గుర్తించి, సత్ప్రవర్తనతో మెలగాలి.

3. రక్తం మార్పిడులు అవసరమైనప్పుడు, ప్రయోగశాలల్లో పరీక్షించి, హెచ్.ఐ.వి. లేదని నిర్ధారించిన రక్తాన్ని మాత్రమే వినియోగించాలి.

4. సూదులు, సిరంజ్‌లు వీలైనంతవరకు ఒకసారి మాత్రమే వాడాలి. లేదా మరుగుతున్న నీటిలో సుమారు అరగంట ఉంచి వాడవచ్చు. డాక్టర్లు. కంపౌండర్లు, నర్సులు ఈ విషయంలో తగు శ్రద్ధవహించేలా మనం చూడాలి.

5. ఎయిడ్స్ వైరస్ సోకిన మహిళలు గర్భధారణ విషయంలో జాగ్రత్త వహించాలి. లేకపోతే తల్లినుండి బిడ్డకు రోగ క్రిములు వ్యాపించవచ్చు.

6. కుటుంబ నియంత్రణ సాధనంగా ప్రచారంలో ఉన్న 'రబ్బరుతొడుగులు' సరైన విధంగా వాడడం వల్ల.

7. ఏ రకమైన సుఖవ్యాధులున్నా తక్షణమే చికిత్స చేయించుకోవడంవల్ల.

8. పచ్చబొట్లకు స్వస్తి పలకడం వల్ల మొదలైన జాగ్రత్తలు వహించినట్లయితే ఎయిడ్స్ వ్యాధిని చాలా వరకు తగ్గించ వచ్చు.

### 8. ఎయిడ్స్ సోకని పద్ధతులు

అవగాహన పెంచుకొని చైతన్యవంతులు కావాల్సిన తరుణంలో ఈ వ్యాధిపై తీవ్ర ఆందోళనకు గురి కాండం సమంజసంకాదు. ఈ వ్యాధి ఈ క్రిందికారణాల వల్ల ప్రసరించదు.

1. కరచాలనాల వల్ల, 2. ఆలింగనాల వల్ల, 3. దగ్గు, తుమ్ముల వల్ల, 4. మరుగుదొడ్ల వల్ల, 5. పాత్రలను కలిసి వాడడం వల్ల, 6. పానీయాలను, భోజనాలను కలిసి సేవించడం వల్ల, 7. ఎయిడ్స్ రోగికి వైద్య సేవలు అందించడం వల్ల, 8. ఈతకొలనుల వల్ల, 9. దోమ లేదా ఇతర కీటకాల కాటువల్ల, వ్యాధిగ్రస్తులు ఇంకొకరు వాడడం వల్ల,

10. కలిసి జీవించడం వల్ల ఈ వ్యాధిరాదు, వ్యాప్తిచెందదు.

### 9. ఎయిడ్స్ వ్యాధి ఉగ్రరూపం

ఈ వ్యాధి తన కబంధహస్తాలతో ప్రపంచ మానవాళిని కబళించిబోతున్నది. 1991 జూన్ నెలలో ప్రపంచారోగ్యసంస్థ (WHO) యిచ్చిన రోగుల పట్టిక ప్రకారం ఈ వ్యాధి తీవ్రరూపం అవగతమవుతున్నది. ప్రపంచసాయిలో వయోజనులు 8 నుండి 10 మిలియన్లు, ఇందులో ఆఫ్రికావారు 6 మిలియన్లు, ఉత్తర,దక్షిణ అమెరికాలవారు ఒక్కో మిలియన్ మంది బాలబాలికలు ఒక మిలియన్ మంది ఈ వ్యాధికి గురవుతున్నారు. ఎయిడ్స్ వ్యాధి మిక్కిలి వేగంగా ప్రాకుతున్న దేశాల జాబితాలో భారతదేశం, థాయిలాండ్, దక్షిణ, తూర్పు దేశాలున్నాయి. ఈ శతాబ్దం చివరినాటికి ప్రపంచ ఎయిడ్స్ రోగులు 30-40 మిలియన్లు కావచ్చునని ఒక అంచనా. మన దేశంలో సుమారు 6వేలమంది ఎయిడ్స్ రోగులున్నారు. 1991 డిశంబరు నెలలో మనరాష్ట్రంలోని సుమారు 35 వేలమంది రక్తాన్ని పరీక్షించగా 145 మంది AIDS/HIV వైరస్ ఉందని తేలింది. జంటనగరాలల్లో 87 మంది, విశాఖపట్టణంలో 58 మంది ఎయిడ్స్ రోగులున్నారు. అంతేకాదు మన రాష్ట్రంలోని ఇతర పట్టణంలో సైతం ఎయిడ్స్ రోగులున్నారనేది వాస్తవికాంశం. అప్పట్లో ఈ రోగుల చిరునామాలు నమోదు చేసికోనందువల్ల ఇప్పుడు ఈ రోగుల్ని నేడు గుర్తించడం సాధ్యపడదు. వైద్య, ఆరోగ్య శాఖవారు రక్త పరీక్ష చేస్తున్నరోగుల పూర్తి చిరునామాలను సేకరించి ఉంటే బాగుండేది. అలా జరగలేదు. ఇటీవలే ఈ పనిని చేపట్టారు.

### 10. రక్తపరీక్షా కేంద్రాలు

పైన పేర్కొన్న లక్షణాలతో బాధపడుతున్న వ్యక్తులందరూ రక్తపరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. అనుమానితులందరికీ తిరుపతి, హైదరాబాద్, విశాఖపట్టణంలోని వైద్యకేంద్రాల్లో ఎయిడ్స్ పరీక్షలకై విభాగాలున్నాయి. రాయవెల్లూరు, పూనా వంటి ఇతర ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణా కేంద్రాలున్నాయి.

### 11. చిన్నచూపు తగదు

ఎయిడ్స్ రోగుల్ని సమాజం హేళన చేయరాదు. వారిపట్ల చిన్నచూపుతగదు. సమాజంలో అందరితో కలిసి బ్రతికే అవకాశం ఇవ్వాలి. సమాజానికి దూరం చేయబడ్డ రోగుల్లో తమ రోగాన్ని వీలైనంత ఎక్కువమందికి సంక్రమింపజేయాలనే ప్రతీకారవాంఛ ప్రబలవచ్చు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న రోగుల వివరాల్ని ప్రాంతీయ అధికారుల దృష్టికి వెంటనే తేవాలి.

### 12. ఎయిడ్స్ - ఇండియా

బొంబాయినగరంలోని ఒక ప్రముఖ చలనచిత్ర నటుడు 1985వ సంవత్సరంలో ఎయిడ్స్ వ్యాధివల్ల మరణించాడు. మనదేశంలో నమోదైన మొదటి సంఘటన ఇదే. వైద్యసేవల కై విదేశాల్లో పొందిన రక్తం మార్పిడివల్ల ఎయిడ్స్ సోకింది. 1986లో హైదరాబాదులో మరో మరణం సంభవించింది. ఇలా దేశమంతటా ఈ రోగంతో మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. 1989 ఆగస్టులో కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎయిడ్స్ నిరోధక బిల్లు అనేక కారణాలవల్ల ఉపసంహరించుకోవలసివచ్చింది. చట్టపరమైన నిర్ణయాలవల్ల ఫలితం లేదని, ప్రజలందరూ బాధ్యతాయుత మైన జీవనవిధానాన్ని పాటించినందువల్ల మాత్రమే ఈ వ్యాధిని అదుపుచేయడం సాధ్యమని గుర్తించారు. ప్రజల్లో అవ గాహన పెంచడమే పరమావధిగా భావించి ప్రచారానికై వివిధ సంస్థలవారికి అనేక అవకాశాలు కేంద్రప్రభుత్వం ఇచ్చింది.

### 13. ఎయిడ్స్ రోగుల్లో ముఖ్యులు

ప్రపంచ ప్రఖ్యాత గాయకుడు ఫ్రాంక్‌ఫ్రెడ్డీ మెర్క్యురీ 1991వ సంవత్సరం నవంబరులో ఈ వ్యాధివల్ల చనిపోయాడు. అతనికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్టు చనిపోయేనాటికి 5సం॥ ముందే తెలిసి, దాన్ని తనశ్రోతలకు ధైర్యంగా

ప్రకటించాడు. విచ్చలవిడిగా లైంగిక చర్యల్లో పాల్గొన్నందువల్ల ప్రపంచ ప్రఖ్యాత బాస్కెట్ బాల్ క్రీడాకారుడు ఎర్విన్ మాజిక్ జాన్సన్ అదేకాలంలో మరణించాడు.

## 14. వానరం నుండి నరుని వద్దకు

వానర జాతి నుండి నరజాతి పరిణామం చెందినదని ఎక్కువమంది నమ్ముతున్న సిద్ధాంతం. అలాగే ఈ వ్యాధికూడా వానరం నుండే నరునకు సంక్రమించినదని ఎక్కువమంది భావిస్తున్నారు. 1981లో ఆఫ్రికా కోతిలో ఎయిడ్స్ వైరస్ ఉందని గుర్తించారు. అదే మనిషికి సోకిందని భావిస్తున్నారు. కోతి నుండి మనిషికి ఎయిడ్స్ ఎట్లా వచ్చిందో పూర్తి వివరాలు తెలియడం లేదు. అయితే ఆఫ్రికా కోతుల్ను అడవుల్లోని ఆదివాసుల పిల్లల్ని కరవడం వల్ల సోకి ఉండవచ్చునని ఎయిడ్స్ వ్యాధిపై పరిశోధలను చేస్తున్న ఫ్రెంచి ప్రొఫెసర్ మోటంగ్ నెయిర్ అభిప్రాయ పడుతున్నారు. చింపాంజీల వల్ల కూడా మానవజాతికి ఈ వ్యాధి సంభవించిందనేది మరో ఊహ. స్వలింగ సంపర్కాలవల్ల ఈ వ్యాధి పుట్టిందనేది మరో ఊహ. ఎయిడ్స్ వ్యాధి వెలుగులోకి వస్తున్న దశలో ఈ అభిప్రాయాన్ని ఎక్కువమంది సమర్ధించారు. అయితే కొంతకాలానికి ఈ అభిప్రాయం మారింది. ఎన్ని ఊహలు చేసినప్పటికి ఎయిడ్స్ వ్యాధికి మూల కారణాన్ని ఇంతవరకూ గుర్తించలేదు. మనిషి శరీరంలో ఎయిడ్స్ వైరస్ ఉందని 1983లో మొదటిసారి పారిస్‌లో బయట పడింది.

## 15. ముగింపు

పూట గడవడం కష్టమై, శాపగ్రస్తులుగ బ్రతుకు వెళ్లదీస్తున్న వేశ్యలకు, కొందరి వల్ల సంక్రమించిన ఈ సుఖవ్యాధి అనేక మందికి విస్తరిస్తున్నది. మందులేని ఈ రోగం పట్ల అందరూ అవగాహన పెంచుకొని, చైతన్యవంతులై, ఆరోగ్యప్రదమైన జీవన సూత్రాన్ని పాటించాలి. అనవరమైన భయాందోళనలకు తావివ్వరాదు. ప్రతి సంవత్సరం డిశంబర్ నెల ఒకటవ తేదీన 'ప్రపంచ ఎయిడ్స్' దినంగా అంతర్జాతీయ ఆరోగ్యసంస్థ ప్రకటించింది. 13-40 సంవత్సరాల నడుమ వయసులోని వ్యక్తులు మరింత జాగ్రత్త వహించాలి. మత్తు మందులకు బానిసలు కారాదు. ఎయిడ్స్ వ్యాధిని అదుపుచేసేందుకు వీలైనన్ని ప్రచార చర్యల్ని చేపట్టాలి. దీనికి ప్రభుత్వాలే కాక అనేక స్వచ్ఛందసంస్థలు ముందుకురావాలి. అందరం కలసికట్టుగ కృషిచేసి 'ఎయిడ్స్ మహమ్మారిని' అదుపు చేద్దాం.

డాక్టర్.చల్లా.శ్రీరామచంద్రమూర్తి
తెలుగు లెక్చరర్ ఎం.ఎ.పిహెచ్.డి.
ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్.

### "జంట ప్రశ్నలు –ఒంటి జవాబు"

1.పాట పాడయ్యింది ఎందుకు? ఇంట్లో దోపిడి జరిగిందెందుకు?
2. చెట్టెక్కేవారికి కావల్సింది ఏది? కంచికి పేరు తెచ్చింది ఏది?
3. పంట పండితే చేసేదేమిటి? అబద్ధాలకు చుట్టాలు ఏవి?
4. బామ్మ గంధం తీసే దెందుకు? బావ కలం అడిగిందెందుకు?
5. నీటిలో దిగే వారికి ఏం తెలియాలి? ఎడారిలోనైనా బ్రతికే చెట్టుఏది?

**1.తాళం లేక 2.పట్టు 3.కోతలు 4.రాసేందుకు 5.ఈత**

ఎ.జయరాజు
ఎన్.ఇ.టి :1

నడుస్తున్న చరిత్ర

# ఆరని మంటలు

*విజయవాడ (మార్చి2):*

**అం**దాల గోదావరి పాయల మధ్య ఒదిగి పచ్చని పైరులతో, కొబ్బరి తోటలతో అలరారే కోనసీమ నేడు భగ్గుమని మండిపోతుంది. ప్రశాంతంగా జీవనం గడుపుతున్న కోనసీమ ప్రజలపై ప్రకృతి విలయ తాండవంగా బ్లోఅవుట్ రూపంలో విరుచుకు పడింది. అమలాపురం సమీపంలోని బోడసకుర్రు గ్రామ శివారు దేవర్లంకలో డ్రిల్లింగ్ జరుపుతున్న పాశర్లపూడి-19 ఒ.ఎన్.జి.సి బావి నుంచి జనవరి 8న ప్రజలు ఆదమరచి నిద్రిస్తున్న వేళ ప్రళయభీకరంగా మంటలు ఎగిసి పడ్డాయి. చదరపు అంగుళానికి రెండువేల రెండు వందల టన్నుల పీడన శక్తితో నింగికెగుస్తున్న మిథేన్ వాయువు మండటం ప్రారంభించి ప్రజలను భీతావహుల్ని చేసింది. కోస్తాజిల్లాల కొంగు బంగారమైన కృష్ణా, గోదావరి బేసిన్‌లో చమురు, సహజ వాయువుల అన్వేషణ ప్రారంభమైన తరువాత దీనితోకలిపి మూడు పెద్ద ప్రమాదాలు జరిగాయి. 1979లో పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సమీపంలోని లింగంబోయిన చర్ల లో మొదటి ప్రమాదం జరుగగా, 1993 మార్చి 20వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజోలు సమీపంలోని కొమరాడ వద్ద రెండవ ప్రమాదం జరిగింది. తిరిగి మళ్ళీ జనవరి 8న పాశర్లపూడి స్ట్రక్చర్ - 19 వ నంబర్ బావిలో పెద్ద ఉపద్రవం ఏర్పడింది. ఇంతవరకూ జరిగిన బ్లోఅవుట్‌లలో ఇదే పెద్ద బ్లోఅవుట్‌గా పరిగణిస్తున్నారు. బ్లోఅవుట్ జరిగి నేటికి 53 రోజులు పూర్తి కావస్తున్నా దాన్ని అదుపు చేయడంలో ఒ.ఎన్.జి.సి. అధికారులు సఫలం కాలేకపోయారు. మహోధృతంగా మండుతూ, బోయింగ్ విమానం విమానాశ్రమం నుంచి బయలు దేరేటప్పుడు వచ్చే శబ్దం వెలువరిస్తూ మహోధృతంగా మండుతున్న బ్లోఅవుట్‌ను అదుపు చేయడంలో స్వదేశీ పరిజ్ఞానం, ఎంతో ముందు న్నదనుకొన్న విదేశీ పరిజ్ఞానం కూడా ఎందుకు పనికి రాకుండా పోయాయి. పదమూడు శక్తి మంతమైన మోనిటరీ పంపులతో నిమిషానికి 25 వేల గాలన్ల నీరును మంటలపైకి విరజిమ్మినా, అమెరికా నుంచి ఎంతో ఆశతో తెప్పించిన ఎథివ్యాగన్ పరికరం ద్వారా బాంబులు పెట్టి పేల్చినా చివరకు ఆర్మీ బాంబులను ఉపయోగించినా బ్లోఅవుట్ తలఒగ్గడం లేదు సరికదా మరింత మహోధృతంగా ఎగిసి పడుతుంది. దీంతో హైడ్రోకార్బన్లు వెలికి తీయడంలో పేరు గాంచిన భారతదేశ ప్రతిష్ట దిగజారింది. ఒ.ఎన్.జి.సి. ఛైర్మన్ యాంగ్లిన్, కృష్ణాగోదావరి బేసిన్ జి.ఎమ్ రంగరాజన్, ఫైర్‌ఫైటింగ్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, అనేక వందల మంది సిబ్బంది, అమెరికా నుంచి వచ్చిన ప్రత్యేక నిపుణులు తమ ప్రయత్నాలన్నీ విఫలమవటంతో నిస్సహాయులై చూస్తున్నారు.

## ప్రమాదం ఎలా జరిగింది ?

బోడసకుర్రు గ్రామం సమీపంలోని దేవర్లంకలో గల పాశర్లపూడి - 19 వ నంబరు భావిలో గ్యాస్ కోసం డ్రిల్లింగ్‌ను 1994 అక్టోబరు 19న ప్రారంభించారు. మూడువేల మీటర్లు డ్రిల్లింగ్ చేయాలన్నది లక్ష్యం. 1995 జనవరి 8నాటికి 2777 మీటర్ల లోతు వరకూ డ్రిల్లింగ్ చేసారు. ఇంకా 333 మీటర్లు త్రవ్వితే లక్ష్యం పూర్తవుతుంది.

సాయంత్రం అయింది. ఇంతలోనే ఏం జరిగిందో తెలియదు ఏదో పేలినట్లు పెద్ద శబ్దంతో పాటు గ్యాస్ తో కూడిన మంటలు జెట్‌స్పీడుతో పైకెగిసాయి. అప్పటికప్పుడు ఏర్పడిన భయంకర వాతావరణంతో కోనసీమ గిజగిజలాడింది. గ్యాస్‌లీక్ ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టిన అధికారులు డ్రిల్లింగ్ సైట్ సమీపంలోని గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దీంతో ప్రజలు తమ స్వంత ఇళ్ళను వదిలి ప్రాణాలరిచేతిలో పెట్టుకొని సహాయ శిబిరాలలో తలదాచుకొంటున్నారు. వారిని కలిసిన వారికి వారి స్థితిని చూస్తే హృదయం చెమ్మగిల్లిపోతుంది..

## బ్లో అవుట్ జరగటానికి కారణమేమిటి ?

పాశర్లపూడి - 19వ నెంబరు బావిలో గ్యాస్ లీక్ అవటానికి కారణాలు ఇప్పటికీ నిర్దిష్టంగా తెలియవు. ఒ.ఎన్.జి.సి. అధికారులు వాస్తవ సమాచారాన్ని దాస్తున్నారు. భూమిలో రాతి పొరలు అడ్డురావటం వల్లనే 2777 మీటర్ల తరువాత డ్రిల్లింగ్ ఆపివేసామని అధికారులు చెపుతున్నారు. అయితే భారత భూగర్భ సర్వే శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం ఈ బేసిన్‌లో అసలు రాళ్ళ పొరలు లేనేలేవు. డ్రిల్లింగ్ కు పంపిచిన కేసింగ్ పైపులు నాణ్యమైనవి కాకపోవటం వలనే ఈ ప్రమాదం జరిగిందని ఒక వాదన. అయితే దీనిని ఒ.ఎన్.జి.సి. వారు అంగీకరించకుండా తమ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారు. డ్రిల్లింగ్ జరిపేటప్పుడు భూమి లోని పీడనాన్ని సరిగ్గా అంచనా వేయకపోవటమే ప్రమాదానికి కారణమని మరొక వాదన. ఏది ఏమైనప్పటికి సిబ్బంది చేసిన తప్పిదాల వలనే ఈ బ్లోఅవుట్ జరిగిందన్నది సుస్పష్టం.

## మన పరిజ్ఞానం - విదేశీ సాంకేతిక నిపుణులు అవసరమా?

భూమి నుంచి చమురు,సహజవాయువు వెలికి తీయగలం కాని బ్లోఅవుట్ వంటి ప్రమాదాలను అరికట్టగల సాంకేతిక పరిజ్ఞానం మనకు లేదు. ఇలాంటి ప్రమాదాలను అరికట్టగల నిపుణుడు మనదేశంలో ఒక్కడే ఉన్నాడు. ఆయన కూడా 1994 సెప్టెంబర్‌లో రిటైర్ అయ్యాడు. ఈయన బోడసకుర్రు వచ్చినప్పటికి బ్లోఅవుట్‌ను అరికట్టగల పరికరాలు లేకపోవటం వలన ఏమి చేయలేకపోయాడు. దీంతో అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన నిపుణులు నీల్‌అడమ్స్, అతని సహాయకులను రోజుకు 2 లక్షల రూపాయలకు పైగా ఇచ్చి ఒ.ఎన్.జి.సి. రప్పించింది. అయితే వారు ఒ.ఎన్.జి.సి. సిబ్బందితో విభేధించి ఫిబ్రవరి 25న కాంట్రాక్టును రద్దు చేసుకొని వెళ్ళిపోయారు. వెంటనే ఒఎన్‌జిసి. అమెరికాకే చెందిన మరొక ఫైర్‌ఫైటింగ్ సంస్థ నిపుణులు రేమాండ్ హెన్నీ, గ్లెన్ హెండ్రిక్స్‌తో ఒప్పందం కుదుర్చుకొంది. ప్రస్తుతం వారు బ్లోఅవుట్‌ను అదుపు చేయడంలో నిమగ్నమై ఉన్నారు.

## ఎలా అదుపు చేస్తారు ?

బ్లోఅవుట్ ను అదుపు చేయడానికి ఇంతవరకు చేసిన కార్యకలాపాలేవీ సత్ఫలితాలివ్వలేదు. రోజుకు సుమారు పదిలక్షల క్యూబిక్ మీటర్ల చొప్పున వెలువడుతున్న వాయువు పరిమాణాన్ని తగ్గించి, ఒత్తిడిని అదుపు చేయడం వల్లనే సాధ్యమని నిపుణుల అభిప్రాయం. దీనికోసం అల్లవరం సమీపంలోని గంద్రోతు మెరకలో రిలీఫ్ బావి డ్రిల్లింగ్‌ను ఫిబ్రవరి 2న ప్రారంభించారు. అది ఇంతవరకూ పూర్తికాలేదు. ఒక వేళ ఇది కూడా విఫలమైతే వెల్ కిల్లింగ్ ఒకటే మార్గం. అంటే బావిని శాశ్వతంగా మూసివేస్తారు. ఇదే జరిగితే బావిని త్రవ్వటానికి అయిన

10కోట్ల రూపాయలు ఇంతవరకు అయిన పనులకు వెచ్చించిన 2కోట్లు మొత్తం 12 కోట్లు తగలబెట్టినట్లే. (వృధా అయినట్లే).

ఒ.ఎన్.జి.సి. చరిత్రలో ఇంత వరకూ 30 బ్లోఅవుట్‌లు జరిగాయి అందులో మిక్కిలి పెద్దది ఈ బ్లోఅవుట్. దీని వలన ఇప్పటి వరకూ ఒ.ఎన్.జి.సి.కి అనేక కోట్ల వ్యయం అయింది అన్నిటికన్నా ముఖ్యంగా కోనసీమ ప్రజలు గిజగిజలాడుతున్నారు. కష్టపడి సాగు చేసిన కొబ్బరి తోటలు మంట గలిసాయి, చెమటోడ్చి పండించుకున్న పంట చేలను కళ్ళతో చూసే భాగ్యం లేదు. గ్యాస్, ఆయిల్ లీకేజిలతో పర్యావరణ కాలుష్యం, జల,వాయువు,ధ్వని, కాలుష్యాలు, కళ్ళమంటలు ఊపిరితిత్తుల వ్యాధులు, తలపోట్లు, గొంతు వ్యాధులు ప్రబలాయి. ప్రజలకు బ్లోఅవుట్ శబ్దం వలన చెవుడు రావచ్చని వైద్యులు హెచ్చరించారు. బ్లోఅవుట్ ప్రాంతంలో ప్రజల ఆస్తులకు, ప్రజారోగ్యానికి జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. దీంతో ఒ.ఎన్.జి.సి.కి ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతున్నది. సాధ్యమైనంత త్వరలో బ్లోఅవుట్‌ను అదుపు చేసి రాజమండ్రిలో ఒ.ఎన్.జి.సి. ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి బ్లోఅవుట్ సమీపంలో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, మరమ్మత్తులకు అవసరమైన నిధులను సమకూర్చవలసిన భాధ్యత ఒ.ఎన్.జి.సి. కి ఉంది.

డి. శ్రీనివాస్
జర్నలిస్ట్, ఆంధ్రభూమి
డిపి-54



# సుబ్బారావు పెండ్లి

సుబ్బారావుకు పెండ్లిపిచ్చి పట్టుకుంది. పాపం సుబ్బారావు అమ్మాయికోసం ఆ ఊరులో వెతకని ఇల్లులేదు, చూడని సినిమాహాలు లేదు, బీటుకొట్టని బస్‌స్టాప్ లేదు. చాలామంది అమ్మాయిలు తారసపడ్డారు. కాని, ఎవరూ అంతగా నచ్చలేదు. రోజూ కలలోకి వచ్చే మమతాకులకర్ణి లాంటిదాన్నో, మాధురిలాంటి దాన్నో, శ్రీదేవి లాంటిదాన్నో భార్యగా పొందకపోతే తన బ్రతుక్కి అర్థం లేదు అని అనుకున్నాడు. అలాంటి అమ్మాయి దొరకకపోతే అజన్మాంతం బ్రహ్మచారిగా ఉంటాననుకున్నాడు. అందుకే రోజూ ప్రొద్దునే 4గంIIకి అలారం పెట్టి మరీ లేచి సూర్యుడు తూర్పున పొడవకముందు బయలుదేరి సాయంత్రం సూర్యుడు అస్తమిస్తేగాని ఇంటికి వచ్చేవాడు కాదు. అయినా అతనికి ఒక్క అందమైన అమ్మాయీ దొరకలేదు. పాపం రోజుకొక చెప్పులజత మార్చేవాడు. అట్లా అరిగిపోయిన చెప్పులను "సెకండ్ హ్యాండ్"లో అమ్మేవాడు.

ఒకరోజు ప్రొద్దునే 3 గంIIలకు లేచి తొందర తొందరగా బ్రష్ చేసుకొని మంచిగా తయారయ్యి ఎక్కడికో హడావిడిగా బయలు దేరాడు. అంతలో వాళ్ళమ్మ గుమ్మం దగ్గర ఎదురయ్యి "మళ్ళీ మొదలయిందా నీ పెళ్ళి వేట? 5 సంవత్సరాల నుంచీ వెతుకుతున్నావు. ఒక్క అమ్మాయి అయినా నీకు నచ్చిందీ? ఇంకా ఎంత కాలం వెతుకుతావురా? ఇప్పటికే మీసం, తల అక్కడక్కడ తెల్లబడు తున్నాయి. నీ తలంతా తెల్లబడే వరకు నీకు అమ్మాయి నచ్చదా! ఇప్పటికే నా చావు దగ్గర పడుతుంది. ఎవరినో ఒకరిని చేసుకోరా. ఎవరినో ఎందుకు. మీ మామయ్య కూతురు ఉందిగా ఆ అమ్మాయికి ఏం తక్కువరా? ఎం. ఎ. చదివింది. మంచి ఉద్యోగం కూడా ఉంది. అంతకు మించి అందంగా కూడా ఉంటుంది. నా మాటవిని ఆ అమ్మాయిని చేసుకోరా మీఈడూ జోడూ బాగుంటాయి'

అని కొడుకుకి సర్దిచెప్పాలని ప్రయత్నించింది. అందుకు సుబ్బారావు క్రొత్త చెప్పులు వేసుకుంటూ "అమ్మా! ఈ రోజు నా ఐదు సంవత్సరాల సుదీర్ఘమైన పెళ్ళి కూతురు వేటకు ఫుల్‌స్టాప్ పెడతాను. ఈ రోజే తాడోపేడో తేలుస్తాను. ఈ రోజు నాజాతకంలో మంచిరోజని చింతపిక్కల నిరంజనదాస్‌గారు రాత్రి కలలో కనిపించి చెప్పారు. ప్రొద్దున్నే 5 1/2 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు, బాగా మండుటెండలో పీకలదాకా నీళ్ళలో జపం చేస్తే మంచి అందమయిన అమ్మాయి ప్రత్యక్షమవుతుందంటా! ఆ అమ్మాయి రంభ, ఊర్వశి, మేనకల ముద్దుల చెల్లెలంటా!" అంటూ కృష్ణానది వైపు పరిగెత్తాడు.

పాపం రోజంతా మండుటెండలో పీకల దాకా నీళ్ళలో జపం చేసిన సుబ్బారావుకు ఏ అమ్మాయీ ప్రతక్ష్యం కాలేదు. చింపిరి తలతో, చేతిలో చెప్పులు పట్టుకొని ఇంటికి బయలుదేరాడు. అప్పటికే వాళ్ళమ్మ మంచి భోజనం తయారు చేసి టేబుల్ మీద పెట్టింది. టేబుల్ మీద ఉన్న భోజనాన్ని చూడగానే వారంరోజులు ఏమీ తినని ఆంబోతు పచ్చిగడ్డి చూస్తే ఎలా తింటుందో అలా తినేసాడు. ఆవురావురుమని తింటున్నవాడి తలను వాళ్ళమ్మ ప్రేమతో సవరిస్తుంటే కుడితి త్రాగుతున్న ఎద్దును పాలేరు తల నిమురుతున్నట్లుంది. పాపం

అలసిపోయిన శరీరంతో మంచం మీదకు చేరాడు. బడలిక తీరడం కోసం మంచం మీద అలా మేను వాల్చాడు. అంతలోనే నిద్రలోనికి జారుకున్నాడు.

✡ ✡ ✡

ఎప్పటిలాగే ప్రొద్దుటే క్రొత్త చెప్పుల జతవేసి మంచిగా తయారయ్యి బయలు దేరాడు. సాయంత్రం దాకా వెతికాడు కాని, ఎవరూ నచ్చలేదు. ఇంటికి తిరిగి వస్తుంటే ఒక అందమయిన అమ్మాయి కనిపించింది. ఇంకేముంది? 'ఆమే నాకలల రాణి, నా ఊహా సుందరి, నా ప్రేమరాణి' అంటూ ఆమె వెనుక బయలు దేరాడు. అలా కొంత దూరం నడిచాక హఠాత్తుగా జరగకూడని పని జరిగింది. ఒక లారీ వెనుకనుండి వచ్చి గుద్దింది. కొన ప్రాణంతో ఉన్న సుబ్బారావుని హాస్పిటల్‌లో చేరిస్తే హస్పిటల్లో ఉన్న ప్రాణంకూడా టపీమంది. ఇంకేముంది? వాళ్ళమ్మ స్పృహలేకుండా పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చిన తరువాత సుబ్బారావు శవాన్ని సమాధి చేశారు. పాపం వాళ్లమ్మ తలుపులన్నీ మూసుకొని ఒక చిన్న దీపంముందు కొడుకి ఫోటో పెట్టుకొని ఏడుస్తుంది.

ఆరోజు ఆదివారం అమావాస్య.... సుబ్బారావు సమాధి దగ్గర రెండు, మూడు నక్కలు కూస్తున్నాయి. బహుశా సుబ్బారావుని పిలుస్తున్నాయి అనుకుంటా! సమాధి వద్ద చిన్న అలికిడి అయింది. సుబ్బారావు సమాధినుండి చిన్నగా పైకి లేచాడు. ఒకసారి తనవంక చూసుకున్నాడు. మామూలు మనిషిలాగే ఉన్నాడు. పాపం తీరని కోర్కెలు మనస్సులో ఉన్నాయిగా మళ్ళీ పెళ్ళికూతురు వేట మొదలు పెట్టాడు. అలా కొంతదూరమెళ్ళాక ఒక అందమయిన అమ్మాయి కనిపించింది. ఇంకేముంది అమెదగ్గరకు వెళ్ళి మనస్సులో మాట చెప్పాడు. ఆమె కూడా తనంటే ఇష్టమని, బాగానచ్చానని, మనిద్దరం పెండ్లి చేసు కుందాం అని అంది. అనడమే తడవు జేబులో నుంచి పసుపుతాడు తీసికట్టబోయాడు. కట్టబోయే ముందు తాను నిజమైన మనిషికాదు చచ్చి దయ్యాన్నయిన వాడిని అని చెబుతామనుకున్నాడు. కాని, అలా చెబితే ఆ అమ్మాయి పెండ్లికి ఒప్పుకోదేమో అని పెండ్లయిన తరువాత చెబితే తనను విడిచి ఎక్కడికీ వెళ్లదని తలంచి తాళి కట్టాడు. పెండ్లి అయిన తరువాత ప్రక్కనే ఉన్న స్మశానంలో విందు ఏర్పాడు చేసి సుబ్బారావు తనకు తెలిసిన కొంతమంది దయ్యాలను పిలిచి విందు ఇచ్చాడు. వాళ్ళతోపాటు ఆ పెండ్లి కూతురి ప్రక్కనుండి కూడా కొంతమంది వచ్చారు. డిన్నర్ అయిన తరువాత సుబ్బారావు అసలు విషయం చెప్పాడు. తాను మనిషికాదని దయ్యాన్నని, తనతో ఉన్న వారు కూడా దయ్యాలని చెప్పాడు. అదివిన్న పెండ్లికూతురు పెద్దగా విరగబడి నవ్వింది. సుబ్బారావుకి ఏమీ అర్థం కాలేదు. "ఎందుకు నవ్వుతున్నావు?" అని అడిగాడు. అందుకు ఆమె "నేనూ నీలాగే జీవితంలో ఒక అందమయిన అబ్బాయిని చిరంజీవిలా డాన్స్ చేసేవాణ్ణి, కృష్ణలాంటి అందగాణ్ణి చేసుకుందా మనుకున్నా. కాని, అలాంటివాడు దొరకకముందే మరణించాను. తీరని కోర్కెతో దయ్యాన్నయ్యాను. చివరికి నీవు ఎదురయ్యావు. అన్నట్లు వీళ్ళంతా కూడా దయ్యాలే! మాది ఈ స్మశానానికి ప్రక్కనే ఉన్న ప్రక్క ఊరు స్మశానం" అని చెప్పింది.

అంతే సుబ్బారావు దిగ్గునలేచాడు. తన వంక ఒకసారి చూసుకొని గట్టిగా గిల్లుకున్నాడు. "హమ్మయ్య ఇదంతా కలన్నమాట!" అని గట్టిగా నిట్టూర్చి తొందరగా వాళ్ళమ్మ దగ్గరకు పోయి "అమ్మా! నాకు తొందరగా పెళ్ళి చెయ్యి. మామయ్యకు కబురు పంపు" అని తొందరపెట్టాడు. కొడుకు ఇన్నాళ్ళకు తన దారికి వచ్చినందుకు సంతోషించి ఆ హఠాత్పరిణామానికి కారణం ఏమయివుంటుందని ఆలోచించి ఆలస్యం చేస్తే ఏ నిమిషాన్నయిన మనసు మారవచ్చు అని అన్న

సమర్ : (ఆశ్చర్యంగా) ఎల్లుండి హిట్లర్ రీచింగ్ .. (ముగ్గురు ఒకరి వంక ఒకరు చూసుకుని లేచి డాన్స్‌చేస్తూ పాడుతుంటారు) ఎల్లుండి హిట్లర్ రీచింగ్ .. ఎల్లుండి హిట్లర్ రీచింగ్ ..

తనయ్ : ప్లీజ్ స్టాప్ దిస్ నాన్సెన్స్. (అందరూ ఆగిపోతారు)

దీపక్ : ఏమిటి .. హిట్లరొస్తున్నాడా ఎల్లుండి .. నీకు మతేమైనా పోయిందా ..

సమర్ : ఒరే ఇంతకీ హిట్లరెవరో తెలుసా?

దీపక్ : అక్బర్ దర్బారులో పాటలు పాడేవాడు అతనేగదరా!

శరత్ : నీ హిస్టరీ పాండిత్యంచాలా అద్భుతంగా ఉందిరా! అరిస్టాటిల్ దగ్గర బట్లర్ అని మన హిస్టరీ మాస్టర్ చెప్పింది గుర్తు లేదంటరా?

సమర్ : నిజంరా .. యూఆర్ హండ్రెడ్ పర్సెంట్ కరెక్ట్.

శరత్ : అవున్రోయ్ అతను వెల్లుల్లి చట్నీ ఎంత అమోఘంగా చేసేవాడంటే, చేసిన పచ్చడంతా తిన్నాక కూడా ప్లేటో వేళ్ళు నాకుతూ ఉంటే అమోఘమైన ఆలోచన లొచ్చేయట....

సమర్ : నీ మొహం, నీ దంతా తప్పు....అరిస్టాటిల్ పోయిన తర్వాత హిట్లర్ ప్లేటోకి వండి పెట్టేవాడు. అతను కోడికూర ఎంతబాగా వండేవాడంటే ఆ సూప్ జుర్రుకుంటూ రాసేవాడంట...... రాస్తూ జుర్రుకునేవాడంట

తనయ్ : ఒరేయ్ నాయనా మీరంతా హిస్టరీ ప్రొఫెసర్లని ఒప్పుకున్నా...... అయితే నా హిట్లర్ వేరే ఎవరోకాదు.. మానాన్న ..

సమర్ : ఈ నాన్నలొకళ్ళు .. మనప్రాణాలకి .. స్వేచ్ఛగాఉండనివ్వరు గదా!

దీపక్ : వాళ్ళముందు మాట్లాడకూడదు, నవ్వకూడదు, ఏడవకూడదు .. బుద్ధుడులాగా కూర్చోవాలి.

శరత్ : నాన్న పీడ వదిలించుకునే వాడే అదృష్టవంతుడురా! నేనైతే ఏడేడు తరాలవరకూ ఎవడూ తండ్రికాకూడదని సలహా ఇస్తా ..

దీపక్ : మేమైతే నాన్న అనే పదార్థాన్ని ఇక్కడ దాకా తీసుకురాము. ఇంటిదగ్గరే చూసొస్తాం. అయినా అరే తనయ్! నువ్వేమీ పాలుతాగే పిల్లాడివేం కాదుగదా .. మాటిమాటికి వచ్చి ఎట్లా ఉన్నావో చూసి పోవటానికి..

సమర్ : ఒరే .. ఎల్లుండి కదా మీనాన్న వచ్చేది.

తనయ్ : అవును.

సమర్ : ఇప్పుడే వెళ్ళి ఒక టెలిగ్రాం కొట్టు, నువ్వే రేపు అక్కడకు వస్తున్నట్టు..

దీపక్ : ఒరే నిజంగా ఏం ఐడియారా!

(తనయ్ సమర్‌ని కౌగిలించుకుని కేరింతలు కొడుతూ 'రీచింగ్ సండేనైట్' పాటపాడుతూ డాన్స్‌చేస్తారు .. తెరపడుతుంది.)

## రెండవ దృశ్యం

పంకజ్‌రాయ్ గారి డ్రాయింగ్‌రూమ్      రాత్రి 8గంలల సమయం

(గదిలో స్త్రీల అర్ధనగ్న కేలండర్లు వ్రేలాడుతుంటాయి. పంకజ్‌రాయ్ ముగ్గురు మిత్రులతో పేకాట ఆడుతుంటారు.నౌకరు మంగు గ్రుడ్లు, కారపు పదార్థాలు తెచ్చి పెడుతుంటాడు. వివేక్ పేక పంచుతూ మధ్యలో గ్రుడ్డు తింటూ .....)

వివేక్ : ఆహా, పంకజ్‌రాయ్! ఈ గ్రుడ్డు చాలా అద్భుతమైన ఆహారమోయ్ .. ఎందుకంటే ..

పంకజ్ : ఎందుకంటే తిన్నకొద్దీ ఇంకా తినాలనిపిస్తుంది కదూ!

వివేక్ : అవునోయ్ .. అసలు భగవద్గీతలో శ్రీకృష్ణుడేమన్నాడో తెలుసా! "అర్జునా! నువ్వు మోక్షం పొందాలనుకుంటే

గ్రుడ్లు తిను .. బాగా తిను. ఎందుకు ..?(అందరూ ప్రశ్నార్థకంగా చూస్తారు) ఎందుకంటే గ్రుడ్లుతింటే శరీరం లావెక్కుతుంది. శరీరం కారణంగా మెదడు, మెదడు కారణంగా బుద్ధి మొద్దుబారుతుంది. ఆమొద్దుబారిన బుద్ధితో మనిషి సర్వస్వం మరుస్తూ మోక్షాన్ని పొందుతాడు"అని.

రసద్ : మోక్షాన్ని గురించి మహాబాగానే చెప్పావుగాని పేకపంచవయ్యా ...

చంపక్ : (వివేక్ పేకపంచుతుంటే ఒక్కటొక్కటే తీసుకుంటూ) నిజం చెప్పావోయ్ మనవివేక్ - అసలు ఈ లోకంలో గ్రుడ్లు కారణంగానే మనుషులు భగవంతుణ్ణి గుర్తు తెచ్చుకుంటున్నారు .. లేకుంటే ఏనాడో ఆయన పేరు తుడిచి పెట్టుకుపోయేదంటేనమ్మ్మ ..

పంకజ్ : అరే మంగు! (మంగు ప్రవేశం) ఒక విస్కీసీసా పట్టుకురా లోపల్నుంచి .... త్వరగా .. (విస్కీబాటిల్ తెచ్చి టీపాయ్‌మీద పెడతాడు. పంకజ్. గ్లాసుల్లోనింపి అందరికీ అందిస్తాడు)

రసద్ : ఏంపేక వేశావోయ్ వివేక్! ఏడ్చినట్టుంది ఆట.

చంపక్ : (విస్కీ తాగుతూ) ఏం ముక్కకొట్టావోయ్?

వివేక్ : ఆటిన్ రాజు ... ఏంకావాలా ఏమిటి ..

రసద్ : (తాగుతూ) విస్కీలో ఏం స్వర్గం ఉందోగాని మిత్రమా .. మా ఖురాన్‌లో ప్రతిమహమ్మదీయుడు తాగాలని వ్రాసి ఉంది తెలుసా .. ఎందుకంటే తాగిన మత్తులోనే అల్లా మనిషి ఆత్మకి స్వర్గాన్ని ప్రసాదిస్తాడు. (పేక ముక్కకొట్టి విస్కీ గుటక వేస్తాడు.)

పంకజ్ : (ముక్కఎత్తుకుంటూ) మా ఋగ్వేదం ప్రకారం సోమరసం తాగకుండా భగవంతుని పూజ, యజ్ఞం చెయ్యనేకూడదు.. (తాగుతాడు)

చంపక్ : (తాగిన మైకంలో) భారతదేశం అభివృద్ధి చెందుతుందనడానికిదే నిదర్శనం. ఇక్కడ మహమ్మదీయులు గ్రుడ్లు తిని శ్రీకృష్ణుణ్ణి పూజిస్తారు ... హిందువులు విస్కీతాగి ఖురాన్ని అంగీకరిస్తారు.
(కాలింగ్ బెల్ మోగుతుంది)

పంకజ్ : (విసుగ్గా) ఎవరయ్యా ఈ టైంలో? (తూలుతూ తలుపు తెరుస్తాడు)

పోస్ట్‌మేన్ : టెలిగ్రాం సర్! (సంతకం చేయించుకుని టెలిగ్రాం చేతికిస్తాడు)

పంకజ్ : (చదువుతాడు) 'రీచింగ్ సండేనైట్ మెయిల్... తనయ్' (ఆశ్చర్యంగా మళ్ళీ చదువుతాడు) చచ్చాం పో.. ఈరోజు మందు ప్రోగ్రాం బంద్... పేకాట కాన్సిల్..

చంపక్ : (కోపంగా) ఈ రోజు నువ్వు గెల్చావుగాబట్టి ఆట అర్థంతరంగా ఆపేసావన్నమాట

పంకజ్ : అంతకోపమెందుకయ్యా? ప్రమాదం ముంచుకొచ్చింది. ఇంకాసేపట్లో మాహిట్లర్ రాబోతున్నాడిక్కడకి...

వివేక్ : (ఆశ్చర్యంగా) హిట్లరా? భలేవాడివయ్యా అదెప్పుడో చచ్చిపోతేను... హిట్లరంటే ఆ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గుర్రంకదా... జగంలో దానికి సాటిలేనేలేదు. మహారాణా ప్రతాప్ హిట్లర్ మీద కూర్చుని వెళుతుంటే మొఘలాయి సైన్యం గడగడలాడిపోయేది... గుర్రమంటే అది...

చంపక్ : మిత్రమా వివేక్! రాణాప్రతాప్ గుర్రం హిట్లర్ కాదు, చేతక్. దాని ఆత్మనెందుకు క్షోభపెడతావుగాని ఊరుకో... నీకు వ్యవసాయం అంతగా తెలియదనుకుంటాను. హిట్లరంటే అమెరికాలో పండే ఒక రకం గోధుమలు... దానితో చేసిన రొట్టె తింటే నాసామిరంగ...

పంకజ్ : ఆపండయ్యా బాబు మీమీ హిట్లర్ల సొద... నా హిట్లర్ వేరు... నాకొడుకు..

చంపక్ : అయితే తొమ్మిదిగంటల మెయిల్‌కి మీ అబ్బాయి వస్తున్నాడన్నమాట... ఈ పిల్లలతో మహాచావొచ్చిపడిందయ్యా... వాళ్ళముందు తాగటానికి వీల్లేదు.. ఆడుకోవటానికి వీల్లేదు... తుమ్మితే అదిగోనాన్న తుమ్మాడుగా అంటారు అనుకరిస్తూ..

వివేక్ : అందుకేనయ్యా మేం పిల్లల్ని ఇంటికి రానివ్వకుండా హాస్టల్‌కి వెళ్ళి కలిసి వస్తుంటాం. పంకజ్‌రాయ్! నువ్వు కూడా అలా చెయ్యకూడదంటోయ్..

పంకజ్ : నేనసలు ఈ రాత్రి 11 గం॥ల ట్రైన్‌కి బయలుదేరి వెళ్ళాలనుకున్నానయ్యా.. కాని వాడు నాకొడుకు కదా! నాకా అవకాశం ఇవ్వకుండా వాడే వచ్చేస్తున్నాడు. సరే వాడురావడానికి పావుగంటే ఉంది. ఇల్లు ఇలాగే ఉంటే ఇంకేమైనా ఉందా... కొంచెం హెల్ప్ చెయ్యండోయ్ ఇవన్నీ శుభ్రంగా సర్దుదాం..

వివేక్ : ఆటలో పడి మర్చేపోయానోయ్ పంకజ్... బ్లూఫిల్మ్ క్యాసెట్ టేబుల్ మీదే పెట్టి వచ్చేశా... మా అబ్బాయి చూస్తే... నే వెళతానోయ్...(వెళతాడు)

చంపక్ : నేనీ మధ్య ఏంతోచక వాత్స్యాయన కామసూత్రాలు చదువుతున్నానోయ్... లెట్రిన్‌లో వదిలేసా పుస్తకం... పిల్లలు వెళ్ళిచూస్తే బాగుండదు... వస్తా (వెళతాడు)

రసద్ : నా కోసం కూడా ప్రత్యేకమైన ఫోన్ కాల్ రావాలోయ్.. ఎవరైనా రిసీవ్ చేసుకుంటే బాగుండదు... చాలాసమస్యలొచ్చిపడతాయ్. వెళతానోయ్... (వెళతాడు)

పంకజ్ :: (కంగారుగా గోడలకున్న నగ్నచిత్రాలు వెనక్కు తిప్పుతాడు.. ఇప్పుడవి దేవుళ్ళ క్యాలండర్లు. నౌకరును గట్టిగా పిలుస్తాడు) మంగూ... మంగూ - ఎక్కడ చచ్చావు? త్వరగా వచ్చిఏడువు... (మంగు ప్రవేశం) త్వరగా ఇల్లంతా సర్దు .... ఊ త్వరగా... ఈ సీసాలు, పేకలు ఎక్కడైనా కన్పించకుండా దాచిపెట్టు.

మంగు : చీపురు తెచ్చి ఊడ్చి పారేస్తానండీ... (లోని నుండి చీపురు తెచ్చి త్వరత్వరగా ఊడ్చి గది సర్దుతాడు)

పంకజ్ : త్వరగా ఇల్లంతా అగరవత్తుల ధూపం వెయ్యి... విస్కీవాసనరాకూడదు సుమా.. నాకు నాలుగు యాలకులివ్వు.. నోట్లో వేసుకుంటా వాసనరాకుండా... (మంగుఇచ్చిన యాలకులు తింటాడు. వంటిమీద బట్టలు సరిచేసుకుని అలమారలో పడున్న 'రామాయణం' తీసి దుమ్ముదులిపి ఈజీచైర్‌లో పడుకుని చదువుతుంటాడు. - కాలింగ్ బెల్ మ్రోగుతుంది. మంగు తలుపుతెరుస్తాడు.... తెల్లటి కుర్తా... పైజామాతో సూట్‌కేస్ ఒక చేత్తో... పుస్తకం మరో చేత్తో పట్టుకుని తనయ్ ప్రవేశం. రాగానే తండ్రి పాదాలకు నమస్కారం చేస్తాడు. కొడుకును ఆశీర్వదించి ' సీతారామ్' అంటూ రామాయణం మూస్తాడు పంకజ్)

పంకజ్ : రా బాబూ.... ఇప్పుడే నీ టెలిగ్రాం అందింది. ఎలా ఉన్నావు?

తనయ్ : (వినయం నటిస్తూ) మీ ఆశీర్వాదబలంతో బాగానే ఉన్నాను నాన్నగారూ...

పంకజ్ : ఎన్నిరోజులైంది నిన్ను చూసి... ఇక ఉండలేక నేనే వద్దామని బయలుదేరాను... ఇంతలో...

తనయ్ : చలికాలం మీకెందుకంత శ్రమ అని నేనే వచ్చేశానండి. ట్రైన్‌లో ఫస్ట్‌క్లాస్‌లో రిజర్వేషన్ దొరకడమే కష్టంగా ఉంది. ఇక సెకండ్ క్లాసంటారా ఆ రద్దీలో... నిలబడడానికి కూడా చోటుండదు... అందుకే....

పంకజ్ : నిన్ను చూడటానికి ట్రైన్‌కాకపోతే ప్లైయన్‌లోనే వచ్చుండేవాడిని బాబూ! అయితే డబ్బు ఇంకొంచెం ఖర్చవుతుంది అంతేగా....

తనయ్ : అమ్మో... ప్లైయినే ఇంకేమైనా ఉందా... ఈమధ్య ఎయిర్ క్రాష్‌లు ఎన్ని జరుగుతున్నాయో తెలుసా నాన్నగారు?

పంకజ్ : అయితే అవ్వనియ్యి బాబూ... కొడుకుని చూడటానికి వెళ్ళి పంకజ్‌రాయ్ స్వర్గస్తుడయ్యాడని నలుగురూ చెప్పుకుంటారు.... అంతకంటే ఏంకావాలి.

తనయ్ : (చెవులు మూసుకుని) లేదు నాన్నగారూ అలాంటి అపశకునం మాటలు ఇంకెప్పుడూ మాట్లాడకండి.

పంకజ్ : సరేకాని... ఈ సారి నేనే తప్పక నీదగ్గరకు వస్తా.... అవును నీ చదువు ఎలా సాగుతుంది బాబూ?

తనయ్ : (తటపటాయిస్తూ) చదువు... ఆ... ఆ... బాగానే సాగుతుంది నాన్నగారూ.... పరీక్షలు దగ్గర కొస్తున్నాయిగా ... బాగానే సాగుతుందండి. అసలు చదువులో పడి రాత్రీ... పగలు తేడా కూడా తెలియటంలేదనుకోండి.... నిద్రపోతే కలలో కూడా పుస్తకాలేకన్పిస్తున్నాయి.... చదువు బాగానే సాగుతుందండి.

పంకజ్ : బాగాచదవాలి బాబూ... నాకేం పరీక్షలు లేవు... అయినా ఈ రామాయణం ఉందిగా. బిజినెస్‌లో ఖాళీదొరికితే చాలు ఇదే చదువుతుంటాను. (అనుమానంగా) నీ చేతిలో పుస్తకం ఏమిటి బాబూ?

తనయ్ : నాన్నగారూ! ఇది పాఠ్యపుస్తకం కాదండి...

పంకజ్ : పాఠ్యపుస్తకం కాకపోతే మరేమిటి? (పుస్తకం తీసుకుని చూసి, ఆనందంగా) ఏమిటి భగవద్గీతన్నమాట... బాగుంది బాబూ... నాకొడుకువనిపించావ్... ఏ కాండ చదువుతున్నావు బాబూ ఇప్పుడు?

తనయ్ : ఇప్పుడే లంకాకాండ పూర్తిచేసా నాన్నగారూ !

పంకజ్ : గీతలో లంకాకాండ పూర్తిచేశావన్నమాట... నాకైతే రామాయణంలో ఇంకా ద్రౌపదీకాండే పూర్తికాలేదు...

తనయ్ : నేను కొంచెంస్పీడ్‌గా చదువుతానుగా నాన్నగారూ.

పంకజ్ : సరేగాని వెళ్ళి స్నానం చెయ్యి భోజనం చేద్దువుగాని... ఎప్పుడు తిన్నావో ఏమో.... మంగూ... బాబు స్నానానికి నీళ్ళుతోడు.

తనయ్ : లేదు నాన్నగారు! నేను భోజనం ట్రైన్‌లోనే చేసేశా... మంగు ఇంట్లోఉన్నాడోలేడో... ఎవరు వండిపెడతారు అని తినేవచ్చానండి..

పంకజ్ : అదేమిటి బాబూ! మంగు లేకపోతే నేనే చేసిపెడతా స్వయంగా.... సరేలే విశ్రాంతి తీసుకో నాకు జపమాల తిప్పి భగవంతుణ్ణి ధ్యానించి పడుకునే అలవాటు..

తనయ్ : నాకూ అదే అలవాటుంది నాన్నగారూ... దేవుని పూజించందే నాకసలు నిద్రేరాదు...

పంకజ్ : బాగుంది బాబూ! పూజచేసుకుని నిద్రపో... బాగా అలిసిపోయి ఉంటావ్. పూజ ఎక్కడ చేసుకుంటావు?

తనయ్ : ఇక్కడే, మీతోపాటే.

పంకజ్ : నాతోనా, బాగుంది రా నాయనా కూర్చో...

(ఇద్దరూ మాలలు చేతిలోకి తీసుకుంటారు. కళ్ళుమూసుకుని పద్మాసనం వేసికూర్చుంటారు. మంత్రం జపిస్తుంటారు. కొంచెంసేపయిన తర్వాత తనయ్ పంకజ్‌రాయ్ వైపు కళ్ళుతెరిచి చూస్తాడు కొన్ని క్షణాల తర్వాత పంకజ్ కళ్ళుతెరిచి కొడుకు వైపు చూసి కళ్ళుమూసుకుంటాడు. మరికొన్ని క్షణాలకు ఇద్దరూ ఒకేసారి కళ్ళుతెరిచి ఒకరి కళ్ళలో ఒకరు చూసి తటపటాయిస్తూ సిగ్గుతో గట్టిగా మంత్రోచ్చారణ చేస్తూ కళ్ళుమూసుకుంటారు.... తెరపడుతుంది.)

హిందీ మూలం : డాక్టర్ రాఘవప్రసాద్

తెలుగు సేత : డాక్టర్ వి. వల్లభరావు.

**అంకెల గారడి**

9 X9+7=88
98X9+6=888
987X9+5=8888
9876X9+4=88888
98765X9+3=888888
987654X9+2=8888888
9876543X9+1=88888888
98765432X9+0=888888888

పి.వి. రామకృష్ణ

ఎన్.సి.28

# జాషువా కవిత్వ తత్త్వ విచారం : గబ్బిలం

జాషువా కవిత్వం ఆపాతమధురమే కాదు. ఆలోచనామృతం కూడా. అక్షరాస్యులు మాధుర్యం తోనే తృప్తిపడినా సారమతిన్ కవీంద్రులు లోనారసిమేలు అని ప్రశంసిస్తారు. జాషువా పేరు చెప్పగానే భావుకులకు తొట్టతొలిగా స్ఫురించేవి పిరదౌసి, గబ్బిలం కృతులు. గబ్బిలం కావ్యాన్ని తలపగానే ముందుగాజ్ఞప్తికి వచ్చే పద్యం :

" ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి ; యినుప గజ్జెలతల్లి జీవనము సేయు
కసరి బుసకొట్టు నాతని గాలిసోక ; నాల్గు పడగల హైందవ నాగరాజు"

వ్యంగ్య విలసితమైన పద్యరాజమిది. ఈ పద్యాన్ని ఎంతైనా వ్యాఖ్యానించవచ్చు. చాతుర్వర్ణ్య పద్ధతిని సుకుమారంగా ఎత్తి పొడిచే ఈ పద్యం అల్పాక్షరముల అనల్పార్థ రచనకు ఒక మచ్చుతునక. ఏ భావాన్నైనా మితంగా చెప్పటం (Brevity) జాషువా స్వభావం. వాచాలత ఆయనకు గిట్టదు.

"గబ్బిలం తెలుగు నేలపై ఒక సంచలనం కలిగించిన మాట నిజం. నాయకుడేమో దళితుడు. అస్పృశ్యుడు. సందేశ హారిణి అందరూ అసహ్యించుకునే "గబ్బిలం". అరుంధతీ సుతుడు శివుడుకి పంపించింది బాష్ప సందేశం. "జాషువా గబ్బిలం అగ్గిమీద గుగ్గిలం" అని అనివార్యంగా మెచ్చుకున్న శ్రీశ్రీ, జాషువాను ఉపకవులలో చేర్చి సంతృప్తి పడటం మాత్రం వింతలలో వింత. కారణములు ఊహకు అందనివేమీ కావు.

గబ్బిలం కావ్యంలో ప్రతిబింబించే జాషువా కవితా తత్త్వాన్ని రేఖామాత్రంగా తెలుసుకుందాం.

"భూనభముల క్రొంజీకటు ; లేనుగునకు మదము వోలి యెసకమెసగె సం
ధ్యా నాట్యకేళి మాని మ ; హానటుడు శివారవముల నారంభించెన్"– చీకటిని మదంగా ఉత్ప్రేక్షించటం జాషువా కే చెల్లు. శివారవములలోని అప్రయత్న సిద్ధమైన శ్లేష (శివా=నక్క)ను ఆహాయని మెచ్చకుండా ఉండటం శ్లేషప్రియులకు ప్రయత్నసాధ్యం.

ముక్కు మొగమున్న చీకటి ముద్ద అనీ, దయ్యపు బిల్ల అనీ, నిద్దంపు లేతకస్తురి ముద్ద అనీ గబ్బిలం అచ్చపు నీలమూర్తిని మన కళ్ల'ముందు నిలబెడతాడు కవి. అంతే కాదు గబ్బిలాల రాణి, సహోదరీ, ఖగ సన్యాసినీ, పిట్టా, పక్షిణీ, గబ్బిలపు చానా పరోపకారిణీ, ఖగవధూటి, సాత్త్వికాహారిణి, పుల్గు దొరసాని,పుల్గు పుణ్యాంగనా, పక్షి సుందరి, అమ్మా ఖగసతి, ఋషిఖగాంగనా, పతగీ, మేని శకుంతమా అని ఇత్యాది సంబుద్ధులతో తన వ్యుత్పత్తి బలాన్ని ప్రకటిస్తాడు జాషువా "వాని కవోష్ణ బాష్పములు వ్యాఖ్యానించె చక్రాంగనల్" అని కవితా సంప్రదాయాన్ని సందర్భోచితంగా ఉపయోగించుకుంటాడు. చక్రవాక దంపతులకు రాత్రివేళ వియోగ దుఃఖాన్ని కాళిదాసాది కవులు వర్ణించారు. అవి రాత్రంతా ఏడుస్తూనే ఉంటవి. పగలు కలుసుకుంటాయి. అరుంధతీయుడు ఉదయమాది రక్తమోడ్చి కష్టం చేస్తాడు. రాత్రిపూట కన్నీళ్లతో గడుపుతాడు. అతని వేడి కన్నీళ్లు చక్రవాక యువతులకు తెలుసు. అవి కూడా రాత్రిపూట పతివిరహవ్యథతో కన్నీళ్లు కారుస్తూ ఉంటవి కదా మరి.

"వార్థక్యమున్ దాపై పెంజడ తెల్లనైనది నిశీద స్త్రీకి నాఖేటక
వ్యాపారంబు ముగించి నీ పొరుగు గూబల్ గూండ్లకుం బోయెడిన్" –రాత్రి అనే స్త్రీ పెద్దజడ అంటే పెను చీకటి తెల్లబడిందట! అంటే తెల్లవారింది అని సారాంశం. గుడ్ల గూబలు రేయి పక్షులను వేటాడ్డం సౌప్తిక పర్వంలో చూడవచ్చు. వినుకొండ కవి స్వయంగా చూచి తెలుసుకున్న విషయమిది.

గబ్బిలం వెండికొండకు వెళ్లే దారిలోని వివిధ ప్రదేశాలను వర్ణించటంలో కవి ప్రదర్శించిన ప్రతిభాసంపత్తిని ఆస్వాదించి అనుభవించటానికి ఎంతో సాహితీ సంస్కారం అవసరం. పద్యాన్ని ఎత్తుకోవటంలో ముగించటంలో ఆయన చూపే ఒడుపు ఎంతో మంది కవులకు తెలీదు. జిగిబిగి సడలిపోనీకుండా పద్యాన్ని నడుపుతాడు. ఎక్కడ తెలుగు దీపిస్తుందో, సంస్కృతం శోభిస్తుందో, అన్యదేశ్యం అందగిస్తుందో ఆయనకు బాగా తెలుసు. ఆయన పద్యాలలో జల్లినుడులు, పొల్లుమాటలు, అందదుకు ప్రాసలు, గతిలేని యతులు మచ్చుకైనా కనిపించవంటే అత్యుక్తికాదు.

జాషువా కవి ప్రతి పద్యమూ ఒక చెరుకు ముక్క. ఆద్యంతమూ రసోల్బణమే. అందుకే పద్యం వ్రాస్తే జాషువాయే వ్రాయాలి అని పద్యవిద్యావేత్తలు ప్రశంసిస్తారు. అంతే కాదు ఇది జాషువా పద్యం అని కనిపెట్టేస్తారు. జాషువా పద్యానికి ఒక ప్రత్యేక ముద్ర ఉంటుంది.

కరుణాన్ని వర్ణించటంలోనే కాదు బొబ్బిలి వెలమ వీరుల పౌరుషాన్ని పల్నాటి యోధుల శౌర్యాన్ని వర్ణించటంలో కూడా జాషువా దిట్ట.

"ఖరుపై పోయె దెలుంగురక్త మతిలోక స్వచ్ఛ శౌర్యంబు సో
దరి వ్యర్థంబగు కోడిపందెపు దగాదాలందు బల్నాటిలో
నరుదారన్ మివిలెన్ వినోదముగ గార్యంపూడి తిర్నాళ్లు త
త్కరవాలంబులు త్రుప్పుపట్టి యిపుడున్ గల్పించు నారాటమున్"- ఈ పద్యాన్ని విన్నప్పుడు భీరుడుకూడా క్షణము సేపు ఆరాటానికి లోనుకాకుండా ఉండలేడు.

"హంపీ క్షేత్రము చూచి పోవలయునమ్మా! తెల్గు రాజ్యంపు నై
లింప శ్రీలకొకానొకప్పుడది కేళీరంగమేతద్రనూ
శంపావల్లరులారిపోయిన ప్రదేశంబందు నీ బంధుగుల్
కొంపల్గట్టి నివాసముండెదరు నీకుం గూర్తురానందమున్"- వల్లరుల వంటి శంపలు అని ఉపమిత సమాసం. సంపదను మెరుపుతీగలతో పోల్చటం కొత్త కాకపోవచ్చు కాని ఆరిపోయినవనడం క్రొత్త దనమే. నీ బంధుగుల్ కొంపల్ గట్టి నివాసముండెదరు అని చెప్పటంతో హంపి క్షేత్ర శిధిలవర్ణన శిఖరానికెక్కినట్లే కదా!

విజయనగర వీధులలో ఆనాడు కుప్పల్‌వోసి అంగళ్లలో నవరత్నాలు అమ్మేవారు అనే చారిత్రక సత్యాన్ని "పరదా పద్ధతి మాన్పిరో సిరికి" అని చమత్కరించటం ఆనాటి పరదాపద్ధతిని ఊహించటమే. "ఉగ్ర నరసింహుని భీమదృగంచలంబులన్, బొగలుడిపోవలేదు" అని వర్ణించి కవి హంపీలోని ఉగ్రనరసింహమూర్తిని చదువరుల ఎదుట నిలబెడతాడు.

'దాని యున్నతి తారకాధ్వమ్ము మిగులు, సులలితములైన కవుల యూహలకు దఱుగు"- ఎవరెస్టు శిఖరం కంటే తన ఊహలు ఉన్నతములైనవని కవి ధ్వనింపచేస్తాడు. తన బలం తనకు తెలియని మారుతికాదు కవి.

"చిట్టి మరుదంకురంబుల; బుట్టిన కెరటాల మొత్తములు తీరములన్
గొట్టుకొని మరలిపోవును; గట్టులెగయఁజాచు చిలిపి కవనముల వలెన్"- చిల్క సముద్ర వర్ణనమిది. సమకాలికులైన కుకవుల ఉబలాటం, అనర్హతలకు కవి మెత్తగా పెట్టిన వాత ఈ కందం. ద్విత్వటకార ప్రాసంలో కెరటాలు గట్టుకు కొట్టుకొని వెనక్కి పోతున్న సవ్వడి వినిపిస్తున్నది కదా!

చారిత్రక విషయాలను చప్పగా చెప్పటం ఆయనకు మనస్కరించదు. కవితామయంగా చెప్పటం జాషువాకు నల్లేరు పై బండి నడక.

"కంచర్ల శ్రీకృష్ణ గంధర్వుడేలిన నగరంబు దున్నించి నారువోసి
వినుకొండ విభుని రాయన భాస్కరుని కోట; బురుజులూపున నేలకొఱగదన్ని
పల్నాటి దొరల శుంభత్ ప్రతాప జ్వాల ; సాటి కెక్కని నాగులేట గలిపి
వినుతికెక్కిన కొండవీటి సామ్రాజ్యంబు; నుక్కు కత్తుల బావి కొప్పగించి
యుడుకు నెత్తుట జేతులు గడిగి కొన్న; కాలపురుషుని పెనుదుండగములు దలచి
మనసు నలిగిన గుంటూరు మండలంబు; నరసిపోవమ్మ జన్మధన్యత వహింప."- "ముఖే ముఖే సరస్వతీ" అన్న మాట నిజమే కాని వెయ్యేండ్ల తెలుగు సాహిత్యంలో సరస్వతి జాషువాను అనుగ్రహించినట్లు మరెవ్వరినీ అనుగ్రహింపలేదేమో అని అనిపిస్తుంది.

"చతుర కవిత్వ తత్త్వ పటు సంపద యొక్కరి సొత్తు గాదు, భా
రతి దయ సౌధ వార్థి కవిరాజుల మానసముల్ ఘటంబు లా
యతము గొలంది లబ్ధమగు నయ్యమృతంబు" అన్నమాట ఎంత నిజం!

కాళిదాసు మేఘసందేశ కావ్యానికి ఎన్నో అనుకృతులు ఉదయించాయి. కాని అవేవీ తలయెత్తుకొని నిలబడలేదు. కాని తెలుగులో మేఘకావ్యానికి రేఖా మాత్రం అనుకరణంతో ఉద్భవించిన "గబ్బిలం" మబ్బుచాటున దాగుకోలేదు సరికదా దట్టీ కట్టి బరిలో నిలబడింది. తన కబ్బం మేఘసందేశానికి తీసిపోయేది కాదని కవి ఆత్మ విశ్వాసం.

"కాళిదాసుని మేఘుంబు గౌరవంబు ; తెచ్చుకొన్నదె నీదు సందేశగాథ"- అని తృప్తి పడిన కవి వెనువెంటనే "ఘనులు చేకొను భూభృదగ్రణులపూజ; అసమచతురత్వమున్న బానిసకు రాదు" – అని దళిత కవి శ్రీ జాషువా దిగులు పడిపోతాడు. కారణం తెలియని వారెవ్వరు? కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందికదా!

సహృదయులు "నాకవితా వధూటి వదనంబు" అనే పద్యంతో మాత్రమే జాషువా కవిత్వం తెలిసిపోయినట్లు సంబరపడిపోగూడదు. జాషువా కవిత్వాన్ని పారాయణం చేయాలి. వానలో తడియని వానికి , జాషువా పద్యం సమయోచితంగా తడవనివానికి నిజమైన అనందం అనుభవానికి వస్తుందా? "లోకుల రసనలె , ఆకులుగా నుండునట్టివె పో కవితల్". ఈ అదృష్టం జాషువా కవితకే దక్కింది. " నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు , తళుకు బెలుకు రాళ్లు తట్టెడేల?" -జాషువా పద్యాలు నిక్కమైన మంచి నీలాలు.

పూర్వం భోజరాజు ముఖంచూస్తే అక్షరాస్యుడు కాని వాడికి కూడా కవిత్వం అమాంతంగా పుట్టుకొచ్చేదట. "శతశ్లోకేన పండితః"- జాషువా పద్యాలు నూరు ఒప్పజెప్పుకుంటే ఎవరైనా కవులై పోతారు. ప్రయత్నచేసి చూడండి మరి.

జాషువాకు బిరుదులతో, సన్మానాలతో స్తోత్ర పాఠాలతో పనిలేదు. తెలుగు నేలపై రసికత బ్రతికున్నంత వరకూ జాషువా కవిత నిత్య ప్రత్య గ్రంగా నిల్చి ఉంటుంది. జాషువా నిలువెల్లా కవి. నిలువెత్తుకవి.

శనగన నరసింహస్వామి
విశ్రాంత ఆంధ్రశాఖాధ్యక్షులు

# "గురజాడ కథానికల్లో స్త్రీ అభివృద్ధి"

ప్రభువుల పరాక్రమకీర్తి, రాణుల సోయగాల స్తుతి ధ్యేయంగా అంతఃపురం కుడ్యాలు దాటని సాహిత్యం గురజాడ రాకతో ప్రజాహితమైంది. దేశమంటే మనుషులనే భావన సాహిత్యంలో కొత్త నినాదంగా ఏర్పడింది. మనుషులు ఎలా ఉంటే దేశం బాగుపడుతుందో తెలిసింది. అంతవరకు సాహిత్యంలో పద్యం, గేయం, నాటకం అనేరూపాలే చలామణిలో ఉండగా, కథానిక అనే కొత్త ప్రక్రియ ఏర్పడింది. అది ప్రజల, ఆర్థిక, సాంఘిక, రాజకీయ అంశాల సందర్శన కావచ్చనే అభిప్రాయం కలుగజేసింది. ఆధునిక సాహితీయుగకర్త గురజాడ రచించిన కథానికలు కొద్దేఅయినా, జీవితచిత్రణను, మానవ జీవిత గమనాన్ని నిర్దేశించే మౌలిక సూత్రాలను చిత్రించటంలో అవి నిండుదనాన్ని తెచ్చుకున్నాయి.

ప్రకృతికి మూలం స్త్రీ. మానవ నాగరికత అభివృద్ధి క్రొంగొత్త పరవళ్ళు తొక్కుతున్నా స్త్రీ పీడన యధావిధంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ నిబంధనల నుండి స్త్రీ విముక్తి ఎలా జరుగుతుంది - అనే సూచికలుగా గురజాడ కథానికలున్నాయి. స్త్రీ జీవితానికి కట్టుబాట్లు ఎంతవరకు ఉండాలి అవి ఎలా నిర్దేశింపబడాలి - అని గుడ్డిదైన సంఘం గీచిన లక్ష్మణరేఖలను, స్త్రీ ఎలా దాటాలి అనేది ఈ కథలలోని వస్తువు.

"దిద్దుబాటు" కథలో అర్థదారులు తొక్కుతున్న భర్తలో మార్పుకోసం చీటీరాసి వెళ్ళిపోయిన భార్యనుగురించి, పంతులైన భర్త నౌకరు రావుడిని పిలిచి భార్య సంగతి అడిగితే నౌకరు సమాధానం.

"కోప్పడితే సెప్పసాల్నుగాని బాబు, అరదాయి సెప్పకుండా పుట్టినోరింటికి ఎల్తానంటే [illegible]లేయించి కూకో బెట్టాలిగాని మొగోళ్ళగా రాతలూ, కోతలూ మప్పితే ఉశ్శోరం పుట్టదా, బాబూ?'

"ఓరి మూర్ఖుడా! భగవంతుడి సృష్టిలోకల్లా ఉత్కృష్టమైన వస్తువు విద్యనేర్చిన స్త్రీరత్నమే. శివుడు పార్వతికి సగందేహం పంచి యిచ్చాడుకదా. ఇంగ్లీషు వాడు భార్యను "బెటర్ హాఫ్" అంటాడు. అనగా పెళ్ళాం మొగుడికన్నా దొడ్డది. అన్నమాట. నీ కూతుర్ని బడికి పంపిస్తున్నావుకదా? విద్యయొక్క విలువనీకే బోధపడుతుంది?

ఏ జాతి అయినా అభివృద్ధి చెందాలంటే, ముందు తమ బానిసత్వం విడనాడేందుకు తమ శ్రమను, కాలాన్ని, ఆలోచనల్ని, వ్యక్తిత్వాన్ని ఇతరులు ఎలాదోచుకుంటున్నది గ్రహించగలగాలి. అందుకు వారికి స్వంత ఆలోచనలు కావాలి. ఆ ఆలోచనలు వికాసవంతమై, ఉన్నత స్థాయిలో ఉండాలి. ఇవి విద్యద్వారానే సాధ్యమవుతాయి. స్త్రీ తమ వర్గ శత్రువుని, వారి కుత్సితాలను గ్రహించటానికి విద్య అవసరమని నొక్కిచెప్పాడు గురజాడ.

స్త్రీ ఒక సౌందర్య వస్తువు. ఆమె మగవాడికి శరీర సుఖాన్ని అందించే వినియోగ సాధనం. అంతేకాకుండా భర్తనే దైవంగా భావించి, నాలుగు గోడల మధ్యనే ఉండి, భర్త తప్ప మరో మగాడిని కన్నెత్తికూడా చూడకూడదని, అనాదిగా పెద్దలు సమాజంపై రుద్దిన ఆచారం. స్త్రీ గడపదాటితే కోరికలు పురివిప్పి హద్దు అదుపులేని దవుతుందని బలవంతపు బందీని చేసారు. ఆచారశృంఖలాలు తగిలించినా మానసిక వ్యభిచారాన్ని నిరోధించేదెవరు? స్త్రీ సమాజంలోకి వస్తే, ప్రపంచాన్ని చూస్తే, వికాసిని అయితే ఆమె మనసు ఎలా ఉంటుందో మెటిల్డా కథలో, మెటిల్డా భర్తద్వారా చెప్పించాడు.

'"మీ మాటల వల్ల, చేష్టలవల్ల నాభార్య యెగ్యురాలని తెలుసుకున్నాను. ఆలోచించుకోగా, ఆనాటినుంచి కళ్ళెం వొదిలేశాను. నా పెళ్ళాం బహు బుద్ధిమంతురాలు. ఇచ్చిన స్వేచ్ఛనైనా పుచ్చుకోలేదు. ఎక్కడికి కావలిస్తే అక్కడికి వెళ్ళమన్నాను. ఎవరిని కావలిస్తే వారిని చూడమన్నాను. ఎక్కడికీ వెళ్ళకోరలేదు. ఎవర్ని చూడకోరలేదు. నాకు నీతో లోకం మరి ఎవరితో ఏంపనంది. అలాగే సంచరించింది." అంటాడు.

" స్త్రీ అంటే అబల. శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా బలహీనురాలని కొందరి అభిప్రాయం. ఆమె మాటకు విలువనివ్వని వారు కో కొల్లలు. అందుకే ఆమె వంటింటికే పరిమితం. గడపదాటి బయటకు రాకూడదు. అనే శాసనం - కొంతమంది మానవులు ఏర్పరచిందే కాని దేవుడు కాదు అంటాడు. అసలు శివుడే అర్థనారీశ్వరుడై స్త్రీ స్థానమేమిటో స్పష్టంగా రుజువు చేశాడంటాడు గురజాడ సంస్కర్త హృదయం' కథలో.

"మహాశివుడు అర్థనారీశ్వరుడై స్త్రీ పురుష సమాన హక్కులను లోకానికి చాటుతున్నాడు. స్త్రీ పురుషులూ సమానమే అందుకు అర్థనారీశ్వరుడే సాక్షి.

స్త్రీ సృష్టిలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఆమె ఆకాశంలో సగం. ఏ కుటంబంలో అయినా స్త్రీ లేకపోతే ఆ కుటుంబం ముందుకు నడవదు. కుటుంబమే కాదు దేశంకూడా మానవుడికి అవసరమైన ప్రతి వస్తువు స్త్రీ సహాయంతోనే సమకూర్చబడుతుంది. అలాంటి స్త్రీని అబల అనటం సబబుకాదు. స్త్రీలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని సహిస్తూ ఊరుకోక తిరగబడాలి - అంటాడు. "సౌదామిని" అనే అసంపూర్తి రచనలో.

'స్త్రీ లేచి తిరగబడాలి. మనుషుల్లో మేలైనది. ఆమె అబల అని మీరంటారు. అర్థంలేనిమాట. మనదేశంలోని రైతుకుటుంబం స్త్రీ, పొలంలో కునుకుపాట్లు పడే పురుషుడి కంటే బలమైంది. గట్టిది ఓపిక గలదీను. నాట్లువేసేది ఎవరు? పత్తి ఏరేది ఎవరు? చింత పండులోని పిక్కలు తీసేదెవరు? అన్ని పనులకు పనిమనిషి ఎవరు? వడ్లు దంచేది ఎవరు? యిత్యాది.

ఇక ఉన్నత కులాల స్త్రీల గురించి - ఆమె నీళ్ళుతోడుతుంది. వంటావార్పు చేస్తుంది. "

స్త్రీ బలహీనురాలైనదనుకుంటే ఆమెను శక్తిమంతురాలిగా చేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందంటాడు. అంతేకాదు సాయుధురాలై ఉండాలంటాడు.

"నాగరికత గల స్త్రీ - దైవ సృష్టిలో ఉత్కృష్ట మైనదయినా ఆమె శారీరకంగా బలహీనురాలని ఒప్పుకుంటాను. కానీ పాశవిక శక్తిని ఎందుకూ పనికిరానివిగా చేసే పరికరాన్ని ఆమె చేతుల్లో పెడదాం. ఖడ్గ విద్య స్త్రీ మాత్రమే నేర్చుకోవాలి. బయటకు వెళ్ళే సమయంలో ప్రతి స్త్రీకి ఆయుధం ఉండాలి.'

స్త్రీ అస్తిత్వానికి, అభివృద్ధికి, స్వతంత్ర జీవనానికి, స్వంత మనుగడకు కావసిన ఉన్నత సలహాలు, సూచనలు, ఎన్నో గురజాడ కథల్లో ఉన్నాయి. అవన్నీ స్త్రీ వాదానికి బలాన్ని చేకూర్చేవే.

పి. ఎం. సుందరరావు
లైబ్రరీ అసిస్టెంట్

ఇంటికి బయలు దేరి అన్నకు ఈ హఠాత్పరిమాణం గురించి చెప్పి పెండ్లికి అన్ని ఏర్పాట్లు చేయించింది. సుబ్బారావు పెండ్లిఘనంగా జరిగింది. మామ కూతురి వంక చూసి మనస్సు లోనే తన దీనగాథకు బాధ పడేవాడు.

✡ ✡ ✡

కాలం తొందరగా గడిచిపోయింది. సుబ్బారావుకి పెండ్లయి 30 సంవత్సరాలు అయింది. 25 సంవత్సరాల కొడుకు కూడా ఉన్నాడు. పాపం చనిపోయేముందు తన కొడుకు పెండ్లి చూద్దామని ఆశతో కొడుకు దగ్గర పెండ్లి ప్రస్తావన తెచ్చాడు అంతే అగ్గిమీద గుగ్గిలమై "తన భార్యను తానే వెతుక్కుంటా"నంటూ పోతున్న కొడుక్కి ఏం చెప్పాలో తెలియక, కొడుకు పోయేవంక చూస్తూ, గతం కళ్ల ముందు మెదలి ఏడవలేక నవ్వుకున్నాడు సుబ్బారావు!

యం. విజయ సునంద్

యన్‌జెడ్ : 59

# నింగినుండి నేలకు

విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో యూని వర్సిటి ఫస్టువచ్చి గోల్డ్‌మెడల్ అందుకొన్న చిట్టి బాబులో ఆక్షణంనుంచి చిత్రమైన మార్పులు వచ్చాయి. ఇంటిలో అందరూ గోల్డుమెడల్ చూసి మురిసిపోతుంటే ఓమారు జుట్టుసరిచేసుకొని, నల్లని మీసాలు అద్దంలో మరొక్క సారి చూచుకొని, ఇవాల్టినుంచి "చిట్టిబాబు దిగ్రేట్" అంటూ తనలో తనే నవ్వుకున్నాడు "దిగోల్డ్‌మెడలిస్ట్" చిట్టిబాబు !! ఇద్దరన్నయ్యలు, ముగ్గురు చెల్లెల్లు, బామ్మ, అమ్మ, నాన్న వుండే ఆ చిన్న పెంకుటింట్లో పుట్టి పెరిగాడు చిట్టిబాబు. వీధి గుమ్మంలో చదువుకుంటుంటే ఇంటి కెవరో వచ్చేవారు. 'చిట్టీ! లోపలకెళ్ళి చదువుకో' - నాన్న గొంతు వినిపించటం ఆలస్యం, చిట్టిబాబు పుస్తకాల సంచి గబగబా చంక నెత్తుకొని వంటింటి గుమ్మంలోకి పరిగెత్తేవాడు. "ఒరేయ్ చిట్టీ ఓ అర్థణా కరివేపాకు తీసుకురా" - వంటింట్లోంచి అమ్మ కేక పెట్టేది. లాగు దులుపుకొని సందుచివర కూరలమ్మి దగ్గర కరివేపాకు తెచ్చి వంటింటి గుమ్మంలో విసిరేవాడు. "నారబ్బరు ఏదిరా అన్నయ్యా" బుజ్జి ఏడుపు ముఖంతో చిట్టి పక్కన కూర్చునేది. ఎక్కడో వెదికి ఓ చిన్న రబ్బరు తెచ్చి చెల్లికి ఇచ్చేవాడు. ఇంకేముంది! గడియారం గంటలు కొట్టడం చిట్టిబాబు స్కూలికి పరిగెత్తటం - "ఒక్క పదినిమిషాలు ఆగరా అన్నం పెడతాను" - వంటింట్లోంచి తల్లికేక వినపడే లోపలే చిట్టిబాబు వీధిలోకి వచ్చేసేవాడు. ఇంచుమించు చిట్టిబాబు స్కూలుకు రోజూ ఇలానే వెళ్ళేవాడు

ఇలాగే కాలేజి చదువు పూర్తిఅయ్యింది. డిగ్రీ అయ్యింది కదా ఇకమనం పైచదువులు చెప్పించలేము అని తండ్రి నిశ్చయించినా చిట్టిబాబు అన్నలు మాత్రం ఎలాగైనా చిట్టిబాబును పెద్ద చదువులు చదివించాలని, చదువు ఖర్చు మేమే భరిస్తాము అని పట్టుబట్టారు. చిట్టిబాబు యూనివర్శిటీలో చేరాడు. హాస్టల్ ఖర్చులకు నెలనెలా అన్నలిద్దరూ డబ్బు పంపుతున్నారు. చిట్టిబాబు ఎంతోశ్రద్ధగా చదువుతున్నాడు. సెలవలకి చిట్టిబాబు ఇంటికి వచ్చాడు. తల్లి అన్నం వడ్డిస్తూ ప్రక్కనే కూర్చుంది.

"ఒరే చిట్టీ అన్నలిద్దరూ మంచి మనస్సుతో నిన్ను పెద్ద చదువు చదివిస్తున్నారు.. నీ చదువు అయ్యాక వాళ్లను ఏవిధంగా చూస్తావో ఏమో! .... డబ్బు సంపాదించగలం కాని ప్రేమలు, ఆప్యాయతలూ మాత్రం సంపాదించలేం తెలుసా"! అన్నది. "అమ్మా నేను గొప్ప పదవి సంపాదించుకొని నిజంగా చాలా గొప్పవాడి నైపోతే నావాళ్ళంతా గొప్పవాళ్ళు కారా! - ఏమిటమ్మా నీ భయం? అన్నయ్యలు నాకు చేస్తున్న మేలు మరచిపోతాననా"! అని నవ్వాడు, అమ్మ పవిట కొంగుతో చేయితుడుచుకుంటూ.

✡ ✡ ✡

కాలం ఆగకుండా పరిగెడుతుంది. అదృష్టం చిట్టిబాబును తరుముకొచ్చింది అదృష్టంతో పాటు ఎక్కడో దాగిఉన్న అహం ఒక్కసారిగా బయటకు తన్నుకు వచ్చేసింది. ఆరోజు ఐ.ఎ.ఎస్ ట్రైనింగ్‌కు బయలు దేరుతున్న చిట్టిబాబుకి దిష్టితీసింది తల్లి. "ఏమిటిదంతా నాన్‌సేన్స్" - అని విసుక్కున్నాడు. తల్లి చెపుతున్న మాటలు వినటానికి చిరాకుగా ఉంది వినకుండానే 'సరే సరే' అంటున్నాడు చిట్టిబాబు . చిట్టిబాబు పూర్తిగా మారిపోయాడు. పోలియోవచ్చి అవిటి కాలున్న చిన్నన్నయ్యను గురించి ఎప్పుడూ తలచుకోడు. ఒక వేళ ఇంట్లో వాళ్ళెవరైనా గుర్తుకువస్తే వెంటనే మనస్సు మారల్చుకొని టి.వి చూస్తూ కూర్చుంటాడు. "అదృష్టం వెంట పడితే ఆగకుండా తరుముకొస్తుందంటారు కదా!" ఓ శుభముహూర్తాన చిట్టిబాబు ఓఐశ్వర్యవంతునికి అల్లుడైపోయాడు. "లీల"ను చేపట్టిన మరుక్షణం నుంచీ చిట్టిబాబు లోకం ఇంకా పూర్తిగా కొత్తదారి తొక్కింది. డబ్బుంటే చాలు మరేమి లేకపోయినా పరవాలేదు. డబ్బేలోకం డబ్బే జీవనం, డబ్బేతనూ! చిట్టిబాబు నింగివైపు చూస్తున్నాడు. కాళ్లకిందవున్న నేలను మరచిపోయాడు.

✡ ✡ ✡

చెల్లాయిలు పంపే పుట్టినరోజు గ్రీటింగ్ కార్డులు, అన్నయ్యలు వ్రాసే ఉత్తరాలు చూడటానికి కూడా విసుగు చిట్టిబాబుకి. "ఇదిగో లీలా వాటికి ఏదో సమాధానం వ్రాసెయ్యి క్రింద సంతకం చేస్తాను"- చిట్టిబాబు లీల ఎర్రటి పెదాలవంక చూస్తూ అన్నాడు." మీ పెద్దన్నయ్య పంపిన గ్రీటింగ్ కార్డు ఒక్కసారి చూడండి' 'అంటూ లీల చిట్టిబాబు చేతికందించింది. కాని భార్య సౌందర్యాస్వాదనలో మునిగిపోయిన చిట్టిబాబు ఇవేమీ పట్టించుకునే స్థితిలో లేడు. "ఈ రాత్రికి నేను ఊరు వెళ్తున్నాను. నేను ఆ రూటు మీదుగా వెళ్ళి ఓ రెండుగంటలు మా యింటిలో.....అదే మా ఊళ్ళో ఆగుతాను.......ఎన్నేళ్ళయిందో ఆ ఊరెళ్ళి"-- చిట్టిబాబు లీలవంక చూస్తూ అన్నాడు. "మరింకేం, నేనూ వస్తాను" అంది లీల. "నువ్వు ఒక్క పదినిమిషాలు కూడా అక్కడ ఉండలేవు. నేనే ఆ ఇంట్లో ఓ గంట ఉండలేను -- ఆచిన్న ఇల్లు, ఆ బావి, ఆ ఇంటిముందర కాలువ --అమ్మో - ఇంపాజిబుల్--నువ్వేం వస్తావు" అన్నాడు చిట్టిబాబు.

✡ ✡ ✡

కారు గుమ్మంలో ఆగగానే ఇంట్లో అందరూ బయటకు వచ్చారు. చిట్టిబాబు ఫుల్‌సూట్‌లో దర్జాగా, ఠీవీగా చూశాడు. లోపలకొచ్చాడు.......ఇల్లంతా కలయ చూశాడు. ఎవరితో ఏం మాట్లాడాలో తెలియటం లేదు. "అబ్బ! ఈ చిన్నకొంపలో ఎలా జీవిస్తున్నారో?" అన్నయ్యా, వదిన అలాగే ఉన్నారు. ఏ మార్పూలేదు. చిట్టిబాబు అటు చూస్తున్నాడు. "ఈ ఇంట్లోనేనా తాను బి. ఏ వరకు చదువుకొని ఫస్టుక్లాసు తెచ్చుకుంది?" గోడలకేసి చూశాడు. తాతగారు. బామ్మగారు వున్న పెద్ద ఫోటో, మరోవైపు సీతా రామ లక్ష్మణ హను మంతుల ఫోటో, ఓ ప్రక్కన అన్నయ్య పెళ్ళి ఫోటో, - చిట్టిబాబుకి నవ్వొచ్చింది. "అమ్మాయిని కూడా తీసుకొనిరాలేకపోయావా" -

తండ్రిగొంతు గంభీరంగా వినిపించింది, చిట్టిబాబుకి. "ఊ.....టైములేదు కదా, నేను కూడా ఓ పదినిమిషాల్లో వెళ్ళిపోతా"- చిట్టిబాబు ఎటో చూస్తున్నాడు. "భోజనం చేసి వెళ్ళు, అయినా ఒక్కనాలుగు రోజులు వుండేట్టు రావచ్చుగా" తల్లి వంటింటి గుమ్మంలో నుంచుని అంది. చిన్నన్నయ్య ఫక్కున నవ్వాడు. "నేను వెడతానమ్మా....గెస్ట్‌హౌస్‌లో నా స్నేహితులు వెయిట్ చేస్తూ ఉంటారు". "పెద్దాడి కూతురు పెళ్ళి పై నెలలో నువ్వు, మీ ఆవిడ రావాలి మరి....అందర్నీ నీవు చూచినట్లుంటుంది" - నాన్న అన్నాడు. "ఆ చూద్దాంలే వీలుండాలిగా.....అయినా ఆ సమయంలో డబ్బుముఖ్యం. మీరు వూరికే బంధువులని ఇరుగుపొరుగులని డబ్బు అనవసరంగా తగలెయ్యకండి. మరి నేను వెళతాను" అంటూ లేచాడు చిట్టిబాబు. "ఒరే చిట్టీ! ఇది నీకు ఇష్టం, తీసుకెళ్ళు పెళ్ళికొస్తావుగా, మళ్ళీ పెట్టిస్తాను" అంటూ వంటింట్లోంచి తెచ్చిన నిమ్మకాయ పచ్చడి సీసా అందించింది. "ఈ మాటొస్తానుగా అప్పుడు తీసుకొంటాను.....బ్యాగ్‌లో ఇది పెడితే.....ఆ...... వద్దులే" అంటూ, చిట్టిబాబు ఆ చిన్నిసీసాను బల్లమీద పెట్టేసి కారులో వెళ్ళిపోయాడు. కారు వెళ్ళిపోతుంటే నీళ్ళు నిండిన కళ్ళు ఒత్తుకుంది తల్లి రహస్యంగా. "మనవాడు చాలా ఎదిగిపోయాడే" గుమ్మంలో కూర్చున్న చిన్నన్నయ్య అంటుంటే, "ఆ......చాలా చాలా" గదిలో అటూ ఇటూ తిరుగుతూ గొంతు కలిపాడు తండ్రి.

✿ ✿ ✿

చిట్టిబాబు బంగళా లైటింగుతో ధగధగా మెరిసిపోతుంది. ఖరీదైన కార్లు బార్లు తీరి ఉన్నాయి. అందమైన బట్టలతో, ఆభరణాలతో అక్కడున్న వాళ్ళంతా వెలిగిపోతున్నారు. ఆ హడావిడికి కారణం ఆ రోజు చిట్టిబాబు వంశోద్ధారకుడి పుట్టినరోజు పండుగ!" ఎన్నిసార్లనుంచో అనుకుంటున్నాను ఆ గోల్డ్‌మెడల్ చూడాలని" మిసెస్ మీనన్ పైట పిన్ను సరిచేసుకుంటూ అంది. లీల గబగబా లోపలికెళ్ళింది. "ఆల్ హిజ్ ప్రైడ్ ఈజ్ దిస్" లీల ఓ అందమైన చిన్న ప్లాస్టిక్ పెట్టె తెచ్చి అందులో ధగధగా మెరిసిపోతున్న బంగారుపతకాన్ని తీసి చూపిస్తూ అంది. అందరి కళ్ళూ ఆ బంగారు పతకం పైనే! లీలా, చిట్టిబాబు అతిధులతో కబుర్లు చెపుతూ వున్నారు. గోల్డ్‌మెడల్ పెట్టెలో పెట్టి ఆ పెట్టె హ్యాండ్ బ్యాగ్‌లో వేసుకుంది లీల. నిద్రపోతున్న పసివాడిని పైన గదిలో పడుకోబెట్టి బ్యాగ్ ప్రక్కన పెట్టి తలుపుదగ్గరగా వేసి వస్తూ అక్కడ ఉన్న నౌకరుతో "బాబుని చూచుకో" అని చెప్పి ఫోల్‌లోకి వచ్చేసింది. పార్టీ అద్భుతంగా సాగింది. అందరూ వెళ్ళేసరికి రాత్రి పన్నెండయ్యింది. అలసిపోయిన చిట్టిబాబు మంచం పై వాలి పోయాడు. పసివాడు గాఢనిద్రలో వున్నాడు. ఒక్కసారి చిట్టిబాబుకు మెలుకువవచ్చి అటూ ఇటూ ఒత్తిగిల్లాడు. "ఒక్క పొరపాటు చేశాను నేను. ఎన్నోవేలు ఖర్చుచేశాను. ఎందరో వచ్చారు కాని......కాని"- ఒక్క నిమిషం గొంతు తడారినట్టు అనిపించింది. "లీలా! లీలా!" అంటూ కదిలించాడు. ......."అబ్బ"....అని మళ్ళానిద్రపోయింది లీల. చిట్టిబాబుకి నిద్రపట్టలేదు. యాష్ట్రే అంతా సిగరెట్ బూడిదతో నిండిపోయింది. అలాగే తెల్లవారింది.

✿ ✿ ✿

తొమ్మిది దాటాక నిద్రలేచారు లీల, చిట్టిబాబు. ఆ పని ఈ పని అయిపోయింది. ఈరోజు హోటల్లో భోంచేద్దాం అనుకొని అంతా సర్దుకుని ఇంట్లోనుంచి హోటల్‌కి బైలుదేరారు. హోటల్లో కూర్చున్నాక చిట్టిబాబు మెనూకార్డు చూస్తున్నాడు. పెదాలలిప్‌స్టిక్ చేసుకోవటానికి బ్యాగ్ తెరచింది లీల. ఠక్కున గుర్తొచ్చింది. రాత్రి బ్యాగ్‌లోనే గోల్డ్‌మెడల్ పెట్టిన విషయం. లీల బ్యాగ్ అంతా కలయచూసింది. బ్యాగ్‌లో ఎక్కడా కనిపించలేదు. 'ఏదీ?.....ఏదీ!! తన భర్త జీవిత

మార్గాన్నేమార్చేసిన ఆ గోల్డ్‌మెడల్ తన భర్త అహానికి ఆయువు పట్టయిన ఆ గోల్డ్‌మెడల్ ఏది?' లీల ముఖమంతా చెమటతో తడిచింది. చాలా బాధ పడుతూ వుంది. చిట్టిబాబు "దిగోల్డ్ మెడలిస్ట్"కి" అర్థమయ్యింది. దేన్ని చూచి తాను ఇంతకాలం గర్వపడి పోయాడో, తను చాలా తెలివైనవాడని, తక్కిన వారిని ఎంత తేలిగ్గా తీసిపారేశాడో, దేన్ని అమితంగా ప్రేమించి అందర్నీ దూరం చేసుకున్నాడో - అదే! ఆ 'గోల్డ్‌మెడల్' ఏది! ఏది! ఇంట్లో అన్ని మూలలా అంతా వెతికారు. చిట్టిబాబు గుండె పట్టు లెక్కడో కదిలాయి. కన్నీళ్ళంటే అసహ్యించుకొనే చిట్టిబాబు దిండులో తలదాచుకొని కుమిలి, కుమిలి ఏడ్చాడు. ఆ ఇంట్లో అశాంతి నిండిపోయింది. భార్యా, భర్తల మనసులెందుకో చిన్నపోయాయి. ఆనాడు స్నాతకోత్సవంలో మ్రోగిన కరతాళధ్వనులు చెవుల్లో మారుమ్రోగాయి. చిట్టిబాబు అలా బాధ పడుతూనే ఉన్నాడు. చిట్టిబాబుకి తన బాల్యం, తన ఇల్లు అన్నీ కళ్ళముందు కదలాడుతుంటే చిట్టిబాబు మనస్సు ప్రశ్నించింది. "ఇంతవరకు తాను పోగొట్టు కున్నవి ఎన్ని? వాటి విలువ ఎంత? తనను ప్రేమించి, చదివించిన అన్నలను ఇంతకాలం మరచిపోయాడా? ఇంతకాలం ఎన్నిటికో దూరం అయిపోయి హోదా ముసుగులో, ఐశ్వర్యపు టహంతో జీవించిన తాను ఏ విధంగా వారికన్నా గొప్పవాడు?" చిట్టిబాబు మనసు ఆవేదనతో మరిగిపోయింది. "మనిషి ఆనందాన్ని పంచుకునేందుకు ఎందరుండాలో, మనిషి ఆవేదనను పంచుకోవటానికి కూడా అందరుండాలి" అని అమ్మ చెప్తుండే మాటలు గుర్తుకు వచ్చాయి. చాలా బాధపడ్డాడు. నింగినుండి నేలకు పడిపోయాడు. తనగోల్డ్‌మెడల్ పోయింది. తనప్రాణానికి ప్రాణంగా దాచుకున్నది పోయింది. ఇలా కొన్ని రోజులు గడచిపోయాయి. ఒకరోజు ఆఫీసునుండి ముందరే వచ్చాడు. "నాగోల్డ్‌మెడల్ పోయింది ఏ గర్వంతో మీ అందరి ఆప్యాయతలను కాలదన్నానో ఇప్పుడు తల్చుకుని సిగ్గుపడుతున్నాను - నన్ను క్షమించరూ?" - అని ఒకనాడు తనను ప్రేమించిన వారికి, దీవించిన వారికి, ఆదుకున్న వారికి, ఎందరికో ఉత్తరాలు వ్రాశాడు చిట్టిబాబు. రోజూ పోస్టుమాన్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు - ఎవరికి పట్టింది వెంటనే సమాధానం వ్రాయటానికి? చాలా రోజులకు ఒకే ఒక ఉత్తరం వచ్చింది - ఆనందంతో ఉక్కిరి బిక్కిరై కళ్ళకద్దుకున్నాడు. అది అమ్మ ఉత్తరం - ఆ ఉత్తరం క్రింద నాన్న రాసిన రెండు వాక్యాలు "మానవ విలువలు పోగొట్టుకోవటం తేలిక. నిలబెట్టుకోవటం కష్టం" - నిజమే, పోగొట్టుకున్న ఆప్యాయతలు ఎలా పొందగలడు. ఏ విద్యతో సాధించగలడు. తనకెవరూ లేరా? చిట్టిబాబు ఏటో చూస్తున్నాడు. ఒళ్ళో ఉన్న అమ్మ ఉత్తరంపై ఆగని కన్నీళ్ళు బొట్లు బొట్లుగా జారిపడ్డాయి.

✡ ✡ ✡

బి. ప్రకాశ్
ఆర్. యం. వై. 30

---

డేస్కాలర్ : ఏరా! కృష్ణుడు గొప్పవాడా? అర్జునుడు గొప్పవాడా?

హాస్టలర్ : ఖచ్చితంగా కృష్ణుడేరా! వార్డెన్‌కి కనిపించకుండా సెకండ్‌షోకి పోవచ్చు!

- అనూప్‌కుమార్ రెడ్డి

# ఆవేదన

ట్రింగ్.... ట్రింగ్ అంటూ ఆగకుండా అదేపనిగా ఫోన్ మ్రోగుతోంది. అప్పుడే తన పెళ్ళికార్డులను ఎవరెవరికి ఇవ్వాలో పేర్లు వ్రాయబోతున్న పెళ్ళికొడుకు ఆనంద్ విసుగ్గా ఫోన్ రిసీవర్ అందుకున్నాడు.

"హలో..... ఎవరూ మాట్లాడేది. కొంచెం ఆనంద్‌ను పిలుస్తారా" అంటోంది అవతలిగొంతు

"నేనే ఆనంద్‌ను. ఇంతకీ మీరెవరు" అన్నాడు కొంచెం ఇబ్బందిగా, అనవసరంగా అతని టైమ్ వేస్ట్ చేస్తున్నందుకు. అసలే కాబోయే పెళ్ళికొడుకు కదా! అతని కుండవలసిన పనులు అతనికున్నాయిమరి.

"నీక్కాబోయే అత్తగారినయ్యా మహాలక్ష్మి"ని

"అరే.... మీరా ..... ఏమిటిలా ఫోన్ చేశారు" అన్నాడు కొంచెం తడబడుతూ

"మరి ..... మరి.... అమ్మాయి అదే నీక్కాబోయే అమ్మాయి.... సుమిత్ర"

"ఏంటండీ .... సుమిత్ర .... ఏమయ్యింది"?"

"పెళ్ళిచీరల కోసం వెళ్తొంటే.... సుమిత్ర వాళ్ళు ఎక్కిన రిక్షాను బస్ గుద్దుకుంది... సుమిత్ర బాగానే వుంది, కానీ..... మాట్లడలేక పోతోంది. బహుశ ఇక మాట్లాడలేదేమో... నిన్ను చూడాలంటోంది, ఒక్కసారి రాగలవా" ఏడుపు వినిపిస్తోంది అవతలి వైపునుండి.

అంతే అవాక్కయ్యాడు ఆనంద్. అంతలోనే ఈ యాక్సిడెంట్ పెళ్ళికి ముందేజరిగినందుకు ఆనందిస్తూ, - ఓ మామూలు మగాడి 'చావు తెలివి' ఉపయోగించి గొంతు కొంచెం మారుస్తూ .....

"చూడండి నేను ఆనంద్‌ను కాను, అసలు ఆనంద్‌కి ఈ పెళ్లి ఇష్టంలేదంట..... వాడు నిన్ననే వూరొదిలి పెట్టి వెళ్ళిపోయాడు... ఈ సంగతి మీకు ఎలా చెప్పాలో తెలియక నేనే ఆనంద్‌ని అన్నాను.... క్షమించండి.... నేను వాడి ఫ్రెండ్‌ని" అన్నాడు తెచ్చి పెట్టుకున్న సానుభూతితో ఒక వేళ తనే ఆనంద్ అని తెలిస్తే అమూగమ్మాయిని ఎక్కడ అంటగడతారోనని.

అంతలో ...... అవతలి నుండి "శభాష్.... మిస్టర్ ఆనంద్.... ఆ... ఆ ... మిమ్మల్నెలా గుర్తుపట్టానని అడగకండి, మీ మాటల్లో తడబాటే తెలుపుతుంది మీరు ఆనందని. ఇక నేనెవరంటారా.. మీకు కాబోయే అనుకుని ఇక కాబోనిదాన్ని సుమిత్రను, ఎలా మాట్లాడుతున్నాననుకుంటున్నారా. అసలు నాకు యాక్సిడెంట్ అవ్వలేదు.... ఏదో తమాషాగా ఫ్రెండ్స్‌తో పందెం కట్టి మీకు ఫోన్ చేశాను. పందెంలో ఓడినా... జీవితంలో మాత్రం గెలిచాను. ఓమామూలు మగాడి మనస్తత్వం మీలోనూ ఉందని నాకిప్పుడు అర్థ మయ్యింది. Anyhow thanks మీ మనసులోని మాట తెలియబరచినందుకు. ఇక కాబోని దాన్ని అని. ఎందుకన్నానంటారా.... అన్ని విషయాల్లో భార్యకు అండగా ఉంటాననే ప్రమాణాల పెళ్ళికి సిద్ధపడి కూడా తప్పించుకో చూసిన మీరు..... భార్యను ఏం రక్షించుకోగలరు? భర్తకుండాల్సిన ధైర్యం, త్యాగం మీలో లేవు కనుక మీలాంటి సారీ - నీలాంటి వాడికి నాకు భర్తయ్యే యోగ్యత లేదు. అందుకే నా గురించి నేను ఆలోచించుకోగల ఓ వ్యక్తిగా చెప్తున్నాను...Good bye..., Goodbye forever" అంటూ ఫోన్ పెట్టేసింది సుమిత్ర నేటి నవనాగరిక పురుషాహంకార సమాజానికి సమాధానంగా!

జె. ఝాన్సీరాణి

ఎస్ బి-31



ఏం చెయ్యమంటారు మరి?
సూరత్ ప్లేగు పుణ్యమా అని నా వాహనం
కనిపించడం లేదు.
-పరమేష్-




గరం గరం
క్యాంటీన్
ఇప్పటికిప్పుడు వేడి వేడిగా
ఏముందోయ్!
సల సల కాగుతున్ననూనె
ఉంది. తెమ్మంటారా?
-పరమేష్-




అవి సమాధి రాళ్లు కావు సార్!
పునాది రాళ్లు!
-పరమేష్-




ఇంతకు ముందు సారా కోస
మైనా పనికి వెళ్ళే వాడొదినా!
ఇప్పుడు అదీ లేదు!
-పరమేష్-

# హిట్లర్

| | | | |
|---|---|---|---|
| పాత్రలు : | తనయ్, శరత్, దీపక్, సమర్ | - | హాస్టల్ విద్యార్థులు |
| | పంకజ్‌రాయ్ | - | తనయ్ తండ్రి |
| | వివేక్, రసద్, చంపక్ | - | పంకజ్ మిత్రులు |
| | మంగు | - | పంకజ్ నౌకరు |
| | గోపి | - | హాస్టల్ బోయ్ |
| | | - | పోస్ట్‌మేన్ |

## మొదటి దృశ్యం

(హాస్టల్‌లో తనయ్ గది. గోడలకు సినీతారల అర్ధనగ్నచిత్రాలు వ్రేలాడుతుంటాయి. బల్లపైన డిటెక్టివ్ నవలలు, అల్మారులో సగం ఖాళీఅయిన విస్కీసీసాలు; అస్తవ్యస్తంగా ఉన్న పక్క, బట్టలు, చెప్పులు; పాఠ్యపుస్తకాలు క్రింద ఒకమూల పడుంటాయి. టేప్‌రికార్డర్‌లో వెస్టన్ మ్యూజిక్ వస్తుంటే దానికనుగుణంగా తనయ్ డాన్స్ చేస్తుంటాడు. ఇంతలో ఎవరో తలుపుకొడతారు.)

తనయ్ : (తలుపుతెరుస్తూ) ఎవరు డిస్టర్బ్ చేసేది?

పోస్ట్‌మేన్ : (టెలిగ్రాం తీసి) మీకు టెలిగ్రాం వచ్చిందండీ.

తనయ్ : (ఆశ్చర్యంగా) టెలిగ్రామా! ఎక్కడినుంచి?

(పోస్ట్‌మేన్ మౌనంగా సంతకం చేయించుకుని, టెలిగ్రాం చేతికందించి వెళ్ళిపోతాడు)

వినయ్ : ఎక్కడినుంచి అయ్యుంటుందబ్బా! 'రీచింగ్ మండే మోర్నింగ్ ... పంకజ్‌రాయ్' ... చచ్చావురా తనయ్ .. అనుకున్నంతా అయ్యింది.

(ఏంచెయ్యాలో అర్థంకాక ఆలోచిస్తూ పచార్లు చేస్తాడు. తర్వాత హాస్టల్‌బోయ్‌ని పిలుస్తాడు) అరేయ్ .. గోపి .. త్వరగా వచ్చేడవరా.

(గ్యాలరీనుండి ఫ్రెండ్ మాట ... "ఏమిట్రా పడ్డావా డాన్స్‌చేస్తూ ... లేపాలా?")

తనయ్ : ఆ గోపీగాణ్ణి త్వరగా పంపరా దీపక్ .. ప్లీజ్ సీరియస్‌లీ ...

(రూమ్ సర్దేపని త్వరత్వరగా చేస్తుంటాడు .. సినీతారల కేలండర్లు వెనక్కి తిప్పుతాడు. ఇప్పుడవే సరస్వతీదేవి, శివుడు, వినాయకుడి క్యాలండర్లు. చీపురు, బుట్టతో హాస్టల్‌బోయ్ ప్రవేశం)

గోపి : పిలిచారా సార్?

తనయ్ : అవునవును త్వరత్వరగా రూమంతా శుభ్రంచెయ్యాలి.

గోపి : (వంకచెపుతూ) ఇప్పుడే వార్డెనుగారు పిలిచారండి ..

తనయ్ : (జేబులోనుండి ఒకరూపాయి తీసి వాడికిస్తూ) ముందు నా రూమ్ కొంచెం త్వరగా శుభ్రం చేసి వెళ్ళు

(బోయ్ ఊడ్చుతుంటే తనయ్ పుస్తకాలు, పక్క సర్దుతాడు. డిటెక్టివ్‌లు చెత్తబుట్టలో పారేస్తాడు.విస్కీసీసాలు కూడా బుట్టలో పెడుతూ ..)

తనయ్ : ఇదిగో వీటిలో కొంచెం మందుంది .. తాగు .. ఈ డిటెక్టివ్‌లు చిత్తుకాగితాల వాడికి వేసుకో పో ..

గోపి : బాబూ మీరేం అనుకోనంటే ఒక మాట. మీరు హాస్టల్‌లో చేరినప్పట్నించి మీరు రూమ్ ఊడ్పించలేదుగదా! మరి ఈ రోజెందుకండి ఈ ఊడ్వటాలు ఇవన్నీ?

తనయ్ : (కోపంగా) అంటే ఉన్నన్నాళ్ళూ ఈ చెత్తగుట్టలో పడుండమంటావంట్రా నన్ను .. ఎల్లుండి హిట్లరొస్తున్నాడురా ఇక్కడికి ..

గోపి : హిట్లరా ! (ఆశ్చర్యంగా చూస్తాడు)

తనయ్ : అదంతా నీకెందుకులే .. (తనయ్ పాఠ్యపుస్తకాలు పైకి తీసి దులిపి బల్లపైపెడుతూ) అరెరె ... ఎలుకలు కొట్టేస్తున్నాయే .. అవున్లే ఈ రోజుల్లో టెక్ట్స్‌బుక్స్ ఎలుకలు తప్ప ఎవరు చదువుతున్నారు .. (అక్కడక్కడపడి ఉన్నబట్టలు తీసి బోయ్‌ముందు పడేస్తూ)వీటిని ధోబీకి వేసి మచ్చల్లేకుండా ఉతికించి, ఇస్త్రీ చేయించి పట్టుకురా .. (షూస్ తీసి బోయ్ ముందుపెడుతూ) వీటిని బాగా మెరిసేటట్లు పాలిష్ చేయించి పట్రా ...

గోపి : రూమ్ క్లీనింగ్ పూర్తయిందండి .. బట్టలు బూట్లు, పట్టుకెలుతున్నా ..
(గోపి తలూపుతూ వెళ్ళిపోతాడు.తనయ్ పక్క సర్దుతుంటాడు. దబదబా ఆగకుండా తలుపు బాదుతున్న శబ్దం)

తనయ్ : వెధవలు .. అందరూ ఇప్పుడే తగలడాలా?(తలుపు తెరుస్తాడు శరత్, సమర్, దీపక్ తలుపు నెట్టుకుని లోనికి వస్తారు వాళ్ళ పూర్వ సంభాషణ కొనసాగిస్తూ)

సమర్ : ఆ తర్వాత తను నావైపు కన్నెత్తైనా చూడలేదు (ఆ మాటకి అందరూ పగలబడి నవ్వుతారు ..తనయ్ మాత్రం మౌనంగా ఉండిపోతాడు. వచ్చిన ముగ్గురు సర్దిన గది చూసి ఆశ్చర్యపోతారు) ఒరేయ్ ఇది తనయ్ గాడి రూమేనా ....

శరత్ : నాక్కూడా అదే అనుమానంగా ఉంది.

దీపక్ : ఒరేయ్ తనయ్! ఇదినీగదేనా? నువ్వు నువ్వేనా?

సమర్ : గది షేపే మార్చేసావేమిట్రా!

శరత్ : ఒరేయ్ మందుబాటిల్సన్నీ ఏవిరా?
(సర్దిన కుర్చీలను మధ్యకు లాక్కుని అందరూ కూర్చుంటారు. ఒకరు టేబుల్‌పై కూర్చుంటాడు. సమర్ సిగరెట్ వెలిగిస్తాడు.)

దీపక్ : గోడమీద నగ్మా, రోజా, సౌందర్యల కేలండర్లేవిరా?

తనయ్ : అరెరెరె .. ఏమిటి మీరుచేస్తున్నది.

శరత్ : ఏంచెయ్యటమేమిట్రా .. కూర్చుంటున్నాం .....

దీపక్ : ఏరా నాయనా! ఎవరికైనా లైనులో పెట్టేప్రయత్నమా ఏంటి? అలాంటిదేమైనా ఉంటే ముందు మాకు పార్టీఇచ్చుకో ..

సమర్ : అయితే వీడు ప్రేమలో పడ్డట్టున్నాడురా! అట్లా అయితే ఇప్పుడు ఒక పెగ్గు కొట్టాల్సిందే .. వారం నుండి గొంతెండి చస్తున్నాం..

తనయ్ : ప్రేమాలేదు దోమాలేదు ఊరుకోండిరా .. నేనిక్కడ చస్తుంటే మీ వేళాకోళం..మీరు..

శరత్ : అసలు సంగతేమిటో చెప్పరా బాబు చంపక ..

తనయ్ : ఎల్లుండి హిట్లరొస్తున్నాడురా ఇక్కడికి ..

# త్రివేణీ సంగమం

1994-95 విద్యా సంవత్సరం ఆంధ్రా లొయోలా కళాశాల సాంస్కృతిక చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం. ఈ విద్యా సంవత్సరంలో కళాశాల అధిపతులు శ్రీ డి. శౌరయ్య ఎస్.జె. గారి ఆశీస్సులతో, కులపతులు శ్రీ సి.జె.జాన్ ఎస్.జె గారి అభినందనలతో, ఇంటర్మీడియట్ వైస్ -ప్రిన్సిపాల్, శ్రీ జి.ఎ.పి. కిశోర్ ఎస్.జె. గారి నేతృత్వంలో విలక్షణమైన, విశిష్టమైన నాటక త్రయాన్ని కళాశాల విద్యార్థులు ప్రదర్శించారు.

జేసు సభ స్థాపకులైన పునీత ఇగ్నేషియస్ లొయోలా వారి జీవితం ఆధారంగా రూపొందించిన 'పరివర్తనం' జేసుసభ తొలి సభ్యులలో ఒకరైన పునీత ఫ్రాన్సిస్ జేవియర్ వారి జీవితం ఆధారంగా రచించిన 'అన్వేషణం', జేసు సభాసభ్యుల దృక్పథాన్ని , త్యాగాన్ని ప్రతిధ్వనింపజేసే పెరాగ్వేలోని మహాసంస్కృతికి నిలువుటద్దంగా నిలిచిన 'చెదరినకల' కళాశాల సాంస్కృతిక వాతావరణంలో ఎంతో అభిలషణీయమైన మార్పుల్ని తెచ్చాయి.

ఈ నాటకత్రయం ప్రదర్శనకు జేసు సభా సభ్యులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సమష్టిగా కృషిచేసి లొయోలా త్రివేణీ సంగమాన్ని సృష్టించారు. ఈ మూడు నాటకాలకు కళాశాల అధ్యాపకులే రచన, దర్శకత్వ, సంగీత భాధ్యతలను చేపట్టడం, విద్యార్థులే వివిధ పాత్రలను సమర్థంగా ప్రదర్శించటం, సమర్పణ బాధ్యతలను శ్రీ జి.ఎ.పి. కిశోర్ ఎస్.జె.గారు స్వయంగా నిర్వహించటం ప్రత్యేకంగా ప్రస్తావించదగిన విశేషాలు.

## అపూర్వ ప్రదర్శనం- "పరివర్తనం"

జులై 31వ తేది జేసుసభా వ్యవస్థాపకులైన పునీత ఇగ్నేషియస్ లొయోలా వారి పవిత్ర వర్ధంతి కావటంతో జేసుసభ సభ్యుల కది ఒక పర్వదినం. ఈ సందర్భంగా 'పరివర్తనం' నాటకాన్ని కళాశాల విద్యార్థులు ముందుగా 28-7-94న విద్యార్థులకోసం, ఆ తర్వాత అతిధుల కోసం 31-7-94న ప్రదర్శించారు.

ఇగ్నేషియస్ వారి ప్రాథమిక జీవితాన్ని తర్వాత వారు తమ జీవితాన్ని భగవత్సేవకు అంకితం చేసిన తీరును కళాశాల విశ్రాంత ఆంధ్రశాఖాధ్యక్షులు, సుప్రసిద్ధ కవులూ అయిన శ్రీ శనగన నరసింహస్వామిగారు, నాటక రచయితగా అత్యంత ప్రసిద్ధి పొందిన శ్రీ జయశ్రీ మల్లిక్ గారు చక్కగా నాటకీకరించారు. భారతీయ భాషల్లో ప్రప్రధమంగా తెలుగులో ఇగ్నేషియస్ వారి జీవితం నాటకీకరించబడడం ప్రశంసనీయం . ఈ నాటకంలోని సంభాషణలు, దృశ్య విభజనం అద్భుతంగా ఉన్నాయి.

నాటకాన్ని ఏడు దృశ్యాలుగా విభజించారు. మొదటి దృశ్యంలో బాల్యంలో ఇగ్నేషియస్ జీవిత ధ్యేయాన్నీ, రెండవ దృశ్యంలో విలాస జీవితాన్నీ, మూడవ దృశ్యంలో వంశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలనే ఇగ్నేషియస్ దృఢదీక్షను, నాల్గవ దృశ్యంలో ఫ్రెంచి సైన్యం పాంపలోనా దుర్గాన్ని ముట్టడించిన అంశాలను ప్రదర్శించారు.

ఐదవ దృశ్యం నాటక ప్రదర్శనకు ఆయువుపట్టు. సాంకేతిక నైపుణ్యం ఈ దృశ్యంలో పతాక స్థాయిలో ప్రదర్శించబడింది. ఛాయా ప్రదర్శన (Shadow play) ద్వారా యుద్ధ దృశ్యాన్ని అత్యంత సహజంగా ప్రదర్శించి నిజంగా యుద్ధం జరుగుతున్నదా అనే భ్రమను ప్రేక్షకులకు కలిగింపజేశారు. యుద్ధంలో క్షత గాత్రుడైన ఇగ్నేషియస్‌కు

బాధాకరమైన శస్త్ర చికిత్సను ఆరవ దృశ్యంలో ప్రదర్శించారు. గాయపడిన తన కాలు బాగుపడడానికి ఎంతటి బాధనైనా తట్టుకొంటానని ఇగ్నేషియస్ పలకడం ద్వారా ఆయన దృఢదీక్షను ప్రతిబింబింపజేశారు.

ఏడవ దృశ్యం పతాక సన్నివేశం. యుద్ధ వీరుడుగా శౌర్య ధైర్యాలను ప్రదర్శించాలను కొన్న ఇగ్నేషియస్ అంతర్మథనంతో దైవరాజ్య వీరుడుగా మారిపోవాలని నిశ్చయించుకొంటాడు. ఈ దృశ్యంలో ఒక వైపు దుష్టాత్మ మరోవైపు శిష్టాత్మ ఇగ్నేషియస్‌ను అంతర్మథనానికి గురిచేసిన తీరును విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ కళావిరించి, మన కళాశాల పూర్వ విద్యార్థి అయిన శ్రీ సిల్వెస్టర్ అసాధారణమైన రీతిలో ప్రదర్శించి ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని గావించారు.

నటుల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే కాకుండా, ఒకటిన్నర నెలలు అభ్యాసం చేయించి విజయవంతంగా ఈ నాటికను సమర్పించిన ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపల్ శ్రీ జి.ఎ.పి. కిశోర్ ఎస్.జె. గారు అందరి అభినందనల్ని అందుకొన్నారు.

సురేష్ (TMY 29) ఇగ్నేషియస్‌గా సాటిలేని రీతిలో నటించాడు. ఇగ్నేషియస్ తండ్రి 'బెల్ట్రాన్'గా మస్తాన్‌వలి, ఇగ్నేషియస్ పెంపుడు తండ్రి వెలాజ్క్వెజ్‌గా శ్రీరామ్, ఇగ్నేషియస్ మిత్రులుగా బ్రహ్మాజీ, దుర్గాగౌడ్, సత్యనారాయణ మూర్తి నటించారు. ఇగ్నేషియస్ పెంపుడు తల్లి వెలాస్కోగా జ్ఞానేశ్వర్ అత్యంత సహజంగా నటించాడు. ముఖ్యంగా ఇగ్నేషియస్ తనకు దూరమౌతున్న సమయంలో కరుణ రసాన్ని సమర్థంగా పోషించి ప్రేక్షకుల హృదయాల్ని ద్రవింపజేశాడు. అంతోని, చినరత్తయ్యలు సైన్యాధికారులుగా, సురేష్ (బి.ఏ ఫైనల్) ఫ్రెంచిరాయబారిగా, హరీష్ ఫ్రెంచి సైన్యాధ్యక్షుడుగా, హేమాంబరధర్ రాజవైద్యునిగా, విజయకుమార్ ఇగ్నేషియస్ వదిన మగ్దలీనాగా, ఇగ్నేషియస్ అన్న మార్టిన్‌గా జనార్ధనరావులు తమ తమ పాత్రల్ని సహజరీతిలో, సమర్థంగా పోషించారు.

మన కళాశాల ఎలక్ట్రానిక్స్ శాఖాధ్యాపకులు శ్రీ పి. శ్రీనివాసరావు, ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు శ్రీ సిల్వెస్టర్ గార్లు దర్శకత్వ బాధ్యతలు సంయుక్తంగా నిర్వహించారు. రంగస్థలం మీద ఏర్పాట్లు సందర్భోచితంగా ఉండి ప్రేక్షకుల మన్ననల్ని పొందాయి. సంగీత సహకారాన్ని శ్రీ డి. ప్రవీణ్ (ఆంగ్లోపన్యాసకులు) వీనుల విందుగా అందించారు. శ్రీ బి. శ్యాంసుందర్ (వాణిజ్య శాస్త్రాధ్యాపకులు) పాడిన 'మొదలాయెగుడిలోన' పాట ప్రేక్షకుల శ్రుతిపుటాల్లో ప్రతిధ్వనించింది.

ఇంకా ఈ నాటకానికి సహకరించిన డాక్టర్ వి. వల్లభరావు (హిందీ అధ్యాపకులు) డాక్టర్ జి.సాంబశివరావు(ఆంధ్రోపన్యాసకులు) డాక్టర్ వి.గోపాల్ రెడ్డి ( ఆంధ్రోపన్యాసకులు) గార్ల కృషి పేర్కొన దగింది.

నాటకాన్ని తిలికించిన ఎంతో మంది కళాహృదయులు పులకించిపోయారు. మనకళాశాల పూర్వకులపతులు, పూర్వవిద్యార్థి సంఘ దర్శకులు అయిన శ్రీ ఫ్రాన్సిస్ ఎస్.జె. గారు "లొయోలా ప్రాంగణంలో ఇది అపూర్వ ప్రదర్శనం. ఇది సాటిలేనిది. ప్రదర్శనం ఆద్యంతం కళాత్మకంగా, ఉత్కంఠభరితంగా, సాంకేతిక ప్రతిభతో సమర్థంగా సాగింది. అందుకు అందరినీ అభినందిస్తున్నాను" అని పలికిన పలుకులు ప్రత్యక్షరసత్యాలు.

## అద్భుత రూపకం - "అన్వేషణం"

డిశంబర్ 3, 1994 న జేవియర్ హాస్టల్ 26వ వార్షికోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆసందర్భంగా హాస్టలు విద్యార్థులు 'అన్వేషణం' నాటికను ప్రదర్శించారు.

"ఆసియా ఆశాజ్యోతి", ఫ్రాన్సిస్ జేవియర్ వారి పేరున వెలసిన జేవియర్ హాస్టలు వార్షికోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వారి జీవిత విశేషాల ప్రతిబింబంగా మలచిన "అన్వేషణం" నాటిక ప్రదర్శన ఎంతో సందర్భోచితంగా ఉండి విశిష్టతను చేకూర్చింది.

